ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, ఆగస్ట్ 27, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–2, నంబరు–8,

జయనామ సంవత్సరం, భాద్రపదం–5.

**WEDNESDAY, THE 27th DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 2, NO.8,**

**5TH BHADRAPADAM, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**బుధవారం, ఆగస్ట్ 27, 2014.**

# అధికార నివేదిక

---

విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం – తెలంగాణ శాసనపరిషత్ ఛైర్మన్‌ను అభినందించుటగురించి.

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

(3) నియమం.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – ఎర్రచందనం అక్రమ రవాణాపై చర్చ.

(4) 2014-15 బడ్జెట్‌పై సాధారణ చర్చ – ఆర్థికశాఖామంత్రి ప్రత్యుత్తరం.


---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**WEDNESDAY, THE 27TH DAY OF AUGUST, 2014**

---

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

---

## సభా కార్యక్రమం – తెలంగాణ శాసనపరిషత్ ఛైర్మన్‌ను అభినందించుటగురించి.

మిస్టర్ ఛైర్మన్ : తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కె.స్వామిగౌడ్‌గారు ఇంతకుముందే నా ఛాంబర్‌లో నన్ను కలిశారు. అందరితో కూడా వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనపరిషత్ సభ్యులుగా ఉండే శ్రీ కె.స్వామిగౌడ్‌గారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు ఛైర్మన్‌గా ఉన్నారు. మన సభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను వారు కూడా వీక్షిస్తున్నారట! మన సభ చాలా బాగా జరుగుతోందని వారు నాతో చెప్పారు. నేడు మన సభ ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్షంగా చూడడానికి వచ్చారు. వారు ప్రస్తుతం వి.ఐ.పి. గ్యాలరీలో ఉన్నారు. మన సభ తరపున వారికి స్వాగతం మరియు మర్యాదను కూడా అందజేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, శ్రీ కె.స్వామిగౌడ్‌గారు తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు ఛైర్మన్‌గా ఎన్నికైనందుకు మరొక్కసారి అభినందనలు తెలియజేస్తూ, వారికి స్వాగతం తెలుపుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇదొక మంచి వాతావరణం. ఇచ్చి పుచ్చుకోవడమనేది ఈ రకంగా ఉంటుంది. వారు మన వద్దకు రావడమే కాక, మన సభ బాగా జరుగుతోందని, అదే విధంగా వారి సభ కూడా బాగా జరుపుకుంటామని మనకు కితాబునిచ్చారు. వారికి మళ్లీ పాతరోజులు గుర్తుకు వచ్చాయని కూడా నాతో చెప్పారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, సోదరభావంతో తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాలూ కలసి ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, శ్రీ స్వామిగౌడ్ గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఏమండీ అచ్చన్నాయుడు గారూ, సోదరభావంతో తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాలూ కలిసి ఇదే విధంగా ముందుకు వెళ్లాలని శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు అంటున్నారు, ఏమంటారు మీరు?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, నేను మొదటి నుంచి దానితో ఏకీభవిస్తున్నాను. నా అభిప్రాయం కూడా మొదటినుంచీ అదే. తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాల మధ్య ఎప్పుడూ ఎటువంటి విభేదాలు ఉండకూడదు. మనం భౌతికంగా విడిపోయినా సరే రెండు రాష్ట్రాలూ కలిసి ఉంటే మనం అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, శ్రీ కె.స్వామిగౌడ్‌గారు ప్రత్యేకంగా ఈ సభకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఎందుకంటే, రెండు రాష్ట్రాలుగా విడిపోయినా మనం తెలుగువారం. మనది ఒకే కుటుంబం. వారు రావడమే ఒక శుభసూచకం. అంతేగాక, రాష్ట్రాలు వేరయినా రెండు రాష్ట్రాల అభివృద్ధిని కోరుకుంటామని, మనమంతా కలిసి పనిచేస్తామని వారి రాక తెలియజేస్తుంది. అందువల్ల మనస్ఫూర్తిగా వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. గోపాలక్రిష్ణారెడ్డి: అధ్యక్షా, ఇది చాలా మంచి పరిణామం. తెలుగు భాషను మాట్లాడే రెండు రాష్ట్రాలూ ఒకటిగా ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. వారు ఈ సభకు రావడం ఎంతో ముదావహం. శ్రీ కె.చంద్రశేఖర రావు గారు అటువంటి ఆలోచనతోనే ముందుకు పోవాలని మేము కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్ ఛైర్మన్ శ్రీ కె.స్వామిగౌడ్‌గారికి ఈ సందర్భంగా నేను స్వాగతం తెలియజేస్తున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు ఛైర్మన్ శ్రీ కె.స్వామిగౌడ్ గారికి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖల తరఫున స్వాగతం తెలియజేస్తున్నాను. వారి నేపథ్యం ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతూ వచ్చారు. నేను ఒక ఉద్యోగస్తుడిగా మొదటి నుంచి అంబేద్కరిజమ్‌లో పుట్టి పెరిగి, ఉద్యమాలలో పాల్గొంటూ రావడం జరిగింది. ఐకమత్యానికి సంబంధించినంతవరకూ గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లు మనం భౌతికంగా విడిపోయాం కానీ మనమంతా కలిసి ఉండవలసిన చారిత్రాత్మక అవసరం అయితే ఉంది. మన హృదయాలు, మనసులు కూడా కలిసి ఉన్నాయి. అందువల్ల, మనమంతా కలిసి ఉండవలసిన అవసరముంది.

డా. పి. నారాయణ: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు ఛైర్మన్ శ్రీ కె.స్వామిగౌడ్‌గారికి ఈ సందర్భంగా స్వాగతం తెలుపుతున్నాను. రెండు రాష్ట్రాలుగా విడిపోయినా ఇద్దరం తెలుగువాళ్లమే కాబట్టి కలిసి ముందుకు వెళుతూ అన్ని విషయాల్లో రెండు రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడదాం.

శ్రీ ఎన్. చినరాజప్ప: అధ్యక్షా, శ్రీ కె.స్వామిగౌడ్‌గారు ఈ సభకు రావడం చాలా సంతోషం. “రెండు రాష్ట్రాలు కలసి ముందుకు వెళ్లాలి, ప్రజలంతా ఏకంగా ఉండాలి, రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని” గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు కూడా నిన్ననే చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖరరావు గారు కూడా కలిసి వచ్చి తెలుగు భాషను మాట్లాడే ఈ రెండు రాష్ట్రాలూ కూడా అభివృద్ధి చెందడానికి వారి పూర్తి సహకారం అందించాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, నేను ఇది రాజకీయంగా మాట్లాడడం లేదు. గత వారం రోజులుగా శాసనసభలో గమనిస్తున్నప్పుడు కొత్తగా వచ్చిన మాలాంటి సభ్యులకు చాలా బాధాకరంగా అనిపిస్తోంది. ఎందుకంటే, ఈరోజు ప్రత్యేకంగా మన ఆంధ్ర రాష్ట్రం చాలా సంక్లిష్టమైన పరిస్థితిలో ఉంది. అనుకోని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన ఏ విధంగా జరిగిందనేది మనందరికీ తెలుసు.

ఉ.10.10

విడిపోయిన ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చాలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఉత్త పల్లెంగా ఉన్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిపై చాలా ఒత్తిడి ఉంది. అనేక సమస్యలున్నాయి. శ్రీ స్వామిగౌడ్ గారు ఇక్కడకు వచ్చేశారు. వారిని నేను కోరేది ఒకటే, తెలుగు ప్రజలందరూ కలిసి ఉండాలి, ఆంధ్ర రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలి.

మిస్టర్ చైర్మన్ : రెండు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలి.

రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి సార్, కానీ అంధ్ర రాష్ట్రానికి రాజధాని లేని దృష్ట్యా ప్రత్యేకంగా అభివృద్ధి చెందవలసిన పరిస్థితి ఉంది. మౌలిక సదుపాయాలు, విద్యాలయాలు, వైద్య కళాశాలలు, వైద్య సౌకర్యాలు లేవు. అలాగే రెవెన్యూలోటు కూడా చాలా పెద్దమొత్తంలో ఉంది కాబట్టి దీనికి సహకరించవలసిందిగా కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు:

## తుంగభద్ర హెచ్.ఎల్.సికి వరద కాలువ

ప్రశ్న నెం.7485(71)
డా ఎం. గేయానంద్, ఎం.ఎల్.సి,

గౌరవనీయలైన సాగునీటి శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తుంగభద్ర హెచ్ఎల్సికి సమాంతరంగా, వరద కాలువను నిర్మించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన నీటిపారుదల, ఆయకట్టు శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) లేదండీ.
ఆ) ప్రశ్నకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. కానీ, తుంగభద్ర జలాశయం నుండి దాదాపు 40 టిఎంసిల వరద నీటిని వీలైనంత తొందరగా తీసుకురావడానికి నాటి ప్రభుత్వం హై లెవెల్ సమాంతర కాలువ ద్వారా మార్గమధ్యలో కర్నాటకకు 10 టిఎంసిలను ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌లో బుక్కరాయపట్నం వరకు 30 టిఎంసిలను తీసుకురావడానికి 1985లో చర్యను చేపట్టింది. ఈ ప్రతిపాధనను కూడా సవివరంగా కర్నాటక ప్రభుత్వంతో చర్చించడమయింది. అంతిమంగా కర్నాటక ప్రభుత్వం ఈ ప్రతిపాధనకు అంగీకరించలేదు. అప్పటి నుండి అనేక ప్రయత్నాలు చేయడమయింది. కాని సఫలం కాలేదు.

తిరిగి, 1999–2003 మధ్య కాలంలో సమాంతర కాలువ ద్వారా హెచ్ఎల్సి కనీసం కొద్దిగా అయినా నీళ్లు తీసుకురావాలని, నాటి ప్రభుత్వం మరొక ప్రయత్నం చేసింది. దానికి కూడా కర్నాటక ప్రభుత్వం సమ్మతించలేదు.

తరువాత, గత పది సంవత్సరాలలో కర్నాటక ప్రాంతంలోని హెచ్ఎల్సి, ఎల్ఎల్సిలకు కనీసం ఆధునికీకరణను చేపట్టడానికి ప్రతిపాదనలను చేయడమయింది. కాని కార్యరూపం దాల్చలేదు.

కనీసం ఇప్పుడైనా, ఈ వరద ప్రవాహ హై లెవెల్ సమాంతర కాలువ కార్యరూపం దాల్చడానికి కర్నాటకతో గల ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడానికి ఈ ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుంది . అప్పుడే గురుత్వాకర్షణ ద్వారా అనంతపురము జిల్లాకు నీళ్లు వస్తాయి.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు): అధ్యక్షా, దీంట్లో ఒక సంతృప్తి, ఒక అసంతృప్తి ఉన్నది. ఎందుకంటే "Government will continue its efforts to utilise every opportunity with Karnataka for materialising this Flood Flow High Level parallel canal" అన్నారు దానికి ధన్యవాదాలు. కానీ అదే సందర్భంలో మంత్రిగారు సమాధానంలో కాదు, లేదు, అవదు అని చెబుతూ వచ్చారు. అనంతపురం వంటి అసలు నీటి వనరులు లేని జిల్లాకు అష్యూర్డ్ వాటర్ కొంత ఉన్నప్పటికీ వాటిని ఇవ్వడానికి కూడా ప్రభుత్వాలు ఇన్ని సంవత్సరాలుగా చర్యలు తీసుకోలేదంటే ఏం చెప్పాలో అర్థం కాని పరిస్థితి. నిజానికి మారిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ జవాబు చెప్పినట్లుగా అనిపించడం లేదు. ఎందుకంటే మొన్న కర్ణాటకలోని బళ్లారిలో అక్కడున్న వారు ఒక పెద్ద మీటింగ్ ఏర్పాటు చేసుకొని సమాంతర కెనాల్ లాంటి ప్రతిపాదనలు వారికి కావాలని అక్కడి ప్రభుత్వాన్ని అడిగారు. దీని గురించి వాకబు చేయడానికి ప్రభుత్వానికి ఒక రాజకీయ అవకాశంగా ఏర్పడింది. సంబంధిత ఇష్యూ గురించి రెండు సార్లు మాత్రం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడారు. అనంతపురం జిల్లా ప్రజలలో ఒక ఫీలింగ్ ఉన్నది. అదేమిటంటే మమ్మల్ని ఆంధ్రప్రదేశ్‌లో కాకుంటే కర్ణాటకలో కలిపితేనైనా బళ్లారి ప్రజలకు నీళ్లు వస్తాయని అడుగుతున్నారు. ఇది చిన్న విషయం కాదు. ప్రభుత్వం కృష్ణా డెల్టా మీద ఎంత శ్రద్ధ పెడుతున్నదో అటువంటి శ్రద్ధనే రాయలసీమ మీద కూడా పెట్టాలి. రాయలసీమకు ప్రతి సంవత్సరం 10 టి.ఎం.సిల అష్యూర్డ్ వాటర్ రాకుండా పోతున్నది. అనంతపురం జిల్లాలో నీళ్లకు సంబంధించి ఎవరి మధ్య పోటీ ఉన్నదంటే జంతువులకు, మనుషులకు మధ్య పోటీ ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఒక రాజకీయ నిర్ణయం తీసుకొని సమాంతర కెనాల్ ప్రపోజల్‌ను మళ్లీ తీసుకొని కర్ణాటక ప్రభుత్వంతో మూవ్ చేయాలి. అందుకోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం): అధ్యక్షా, హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు 2007లో ప్రారంభమైంది, అది 2013కే పూర్తి కావలసి ఉన్నప్పటికీ పూర్తి కాలేదు. అనంతపురం జిల్లాకు జీవనాధారమైన హెచ్ఎల్సి పనులు చాలా నత్తనడకన జరుగుతున్నాయి. కాబట్టి సంబంధిత కాంట్రాక్టరు కాంట్రాక్టు క్యాన్సిల్ చేసి ఇతరులకు పనులు అప్పగించే

అవకాశమున్నదా? కర్ణాటక నుంచి 8,500 క్యూసెక్కుల నీళ్లు వచ్చే అవకాశమున్నప్పటికీ కేవలం 3,500 క్యూసెక్కుల నీరు మాత్రమే మనకు వస్తున్నది. కాబట్టి సమాంతర కాలువ పనులు ఆధునీకరించనట్లయితే, వరదలు వచ్చినప్పుడు 20 నుంచి 40 టియంసిల నీరు వచ్చే అవకాశం ఉంది. మంత్రిగారు దీని పైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అనంతపురం జిల్లా ఏకైక జీవనాధారమైన హెచ్ఎల్సి కెనాల్‌ను త్వరలో పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి పమిడి శమంతక మణి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, అనంతపురం జిల్లా ప్రజల పరిస్థితి చూస్తుంటే సాగునీటికన్నా తాగునటి సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే సమాంతర కాలువ గురించి కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోలేదని అంటున్నారు కనుక ఉన్న కెనాల్‌నే కర్ణాటక సరిహద్దు నుంచి వైడెన్ చేసి నీటి సామర్థ్యాన్ని మనం పెంచుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి. రెండవది, జూలై, 22వ తేదీ నుంచి నీళ్లు వదులుతున్నారు. నేను మంత్రిగారిని కోరేదేమిటంటే అనంతపురం జిల్లాలో ఉన్న చెరువులను ముందుగా నింపితే తాగునీటి సమస్య తీరుతుంది. అనంతపురం జిల్లా అధికారులతో మొన్ననే సమావేశం కూడా ఏర్పాటుచేసుకుంటే దానికి కడప జిల్లా ప్రజలు కూడా హాజరుకావడం జరిగింది. కాబట్టి ముందుగా చెరువులు నింపే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా కృష్ణా డెల్టా పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తాం. మా ప్రభుత్వం అనంతపురం జిల్లాకు కూడా అత్యంత ప్రాధాన్యమిస్తుంది. అంతే కాకుండా రాయలసీమ వెనకబడ్డ ప్రాంతం, కరవు పీడిత ప్రాంతం. అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతతో ఈ సంవత్సరం పూర్తి చేయాలనే పట్టుదలతో మా ప్రభుత్వం పని చేస్తున్నది. అదే విధంగా కర్ణాటక ప్రభుత్వంతో కూడా గత నెల రోజులుగా చర్చించి మనకు రావలసిన నీటి ప్రవాహాన్ని తీసుకొస్తున్నాం. చెరువులకు సంబంధించి, హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు కూడా వేగవంతం చేసి ఆ పనులు కూడా పూర్తి చేయడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తాం. అదే మాదిరిగా, బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌లో కూడా ప్యార్‌లల్ కెనాల్‌ల గురించి కూడా ప్రభుత్వం వాదనలు వినిపించింది. కానీ కర్ణాటక ప్రభుత్వం కలిసి రాలేదు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పుపై సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి. పెండింగు ఉన్నది. తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పిన వాస్తవాలు, అక్కడి ప్రజలు పడుతున్న బాధ, ప్రజల మంచినీటి అవసరాలు, చెరువులకు నీళ్లు వంటివి దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 13 జిల్లాలలో అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి కరవు రహితంగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నాం. డ్రిప్ అండ్ స్ప్రింక్లింగ్‌కు కూడా అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తున్నాం. హంద్రీ-నీవాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతోబాటు గాలేరు-నగరికి కూడా ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయడం జరుగుతుంది. ఇవి కాకుండా హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది. ఒక్క పక్కన కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ ప్యార్‌లల్ కెనాళ్ల మీద కూడా దృష్టి పెడతామని మరొక్కసారి కర్ణాటక ప్రభుత్వంతో చర్యలు జరపడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ : అష్యూర్డ్ వాటర్ టియంసిలను గురించి తెలియజేయండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అష్యూర్డ్ వాటర్, మిగులు జలాలు, నిఖర జలాల గురించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపైన సుప్రీమ్ కోర్టులో పెండింగ్ ఉంది. ఇవన్నీ సున్నితమైన అంశాలు. శ్రీ శైలం ప్రాజెక్టు దగ్గర 875 అడుగుల నీరు ఉంది. అనంతపురం జిల్లాకు మంచి నీరు తెసుకెళ్లాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నాం. ఒక టియంసి నీటికి కూడా హంద్రీ-నీవా ప్రాజెక్టుకు రూ.90,000 కోట్లు ఖర్చు పెట్టారు. కానీ రోజుకు 1000 క్యూసెక్కుల నీరు 214 కి.మీ ప్రయాణించి హంద్రీ-నీవా కాలువల్లోకి చేరడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాం. యస్ఆర్బిసికి కూడా నీరు పంపించి వెనుకబడ్డ రాయలసీమ జిల్లాలకు నీరు వెళ్లాలని ప్రయత్నం చేస్తే, చేసిన కాలువ పనులు కూడా ఎక్కడికక్కడ బ్రీచ్ అవుతున్నాయి. చిన్న వర్షం వచ్చినా కాలువలు బ్రీచ్ అవుతున్నాయి. మొన్న యస్ఆర్బిసి కాలువకు కూడా బ్రీచ్ వస్తే కర్నూలు కలెక్టరును, ఛీఫ్ ఇంజనీర్లను పంపించి త్వరితంగా చర్యలు తీసుకోమని చెప్పాం. రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను కానీ, తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు కానీ అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ 10.20

డాక్టర్ ఎం.గేయానంద్ : బ్రిజేష్కుమార్ కమిటీ ప్రభుత్వం మీద ఒక వ్యాఖ్యానిస్తూ "సమాంతరంగా ఉన్న కాలువకు సంబంధించిన వాదన మీరు సరిగా చేయకపోవడమేగాక సరైన నివేదిక తయారుచేయలేదు సర్వే కూడా సరిగా చేయలేదు కాబట్టి దీనిని మేము కన్సిడర్ చేయలేమని" చెప్పారు. కాబట్టి ప్రభుత్వం సర్వే చేసి సరైన నివేదిక అందచేస్తే ఇప్పటికీ వాళ్ళు కన్సిడర్ చేయడానికి అవకాశముంది. దానికి సంబంధించి ఏదో ఒకటి చెప్పాలి. అలాగే 10 టి.ఎం.సిల నీళ్ళు ఎలా ఇస్తారో చెప్పాలి. ఇది చాలా సీరియస్ విషయం సార్. అస్యూర్డ్ వాటర్ కదా దానినెట్లా ఇస్తారు? హెచ్.ఎల్.సి అనేది, సమాంతర కాలువ అనేది కర్నూలు, అనంతపూర్, కడప మూడు జిల్లాలకు సంబంధించింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం గత దశాబ్ద కాలం క్రితం 2004వ సంవత్సరంలో వాదనలు ప్రారంభం చేసింది. గౌరవ సభ్యులలాగే నేను కూడా గత పది సంవత్సరాలూ అన్ని ఫోరంలలో ప్రయత్నం చేసి పోరాటం చేశాను. అప్పట్లో ప్రభుత్వం పట్టించుకోనప్పుడు చంద్రబాబునాయుడుగారు నన్ను సుప్రీమ్కోర్టుకు పంపించి స్పెషల్ లీవ్ పిటీషన్ (ఎస్.ఎల్.పి) వేయించారు. మేము వేసిన తరువాతే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రధానమంత్రిగారి దగ్గరకు అఖిలపక్షాన్ని తీసుకెళ్ళి అందరూ కలిసి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేశారు. అవి సుప్రీంకోర్టులో ఉన్నాయి. చర్చలు జరుగుతున్నాయి. ఇప్పుడు కూడా సీనియర్ అడ్వకేట్స్ను పెట్టాము. తప్పకుండా మన హక్కులు కాపాడడానికీ, 13 జిల్లాల రైతాంగం హక్కుల మీద ఈ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుంది. తప్పకుండా మన హక్కుల్ని కాపాడతాము.

## కల్తీ మద్యం

ప్రశ్న నెం. 7490 (72)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం & అబ్కారీ & మద్యపాన నిషేధ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇటీవల జరిగిన ఎన్నికలలో నకిలీ మద్యం సీసాలు పంపిణీ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దీనిలో ప్రమేయమున్న యాజమాన్యం, అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన అబ్కారీ, మద్యపాన నిషేధ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్‌లో (5) జిల్లాలలో (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప) 32 కేసులను నమోదు చేయడమయింది. 87 మంది నిందితులను అరెస్టు చేయడమయింది. 09.07.2014 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.270 రెవెన్యూ (ఆబ్కారీ–II) శాఖ ద్వారా అంతర్ రాష్ట్ర శాఖోపశాఖలుగా ఉన్న దృష్ట్యా, తదుపరి దర్యాప్తు కొరకు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సిఐడికి 32 కేసులను బదిలీ చేయడమయింది.

నర్సరావుపేట మద్యపాన నిషేధ, ఆబ్కారీ సూపరింటెండెంటును & గుంటూరు–2 మద్యపాన నిషేధ, ఆబ్కారీ ఇన్‌స్పెక్టరును నకిలీ మద్య నియంత్రణ అమలులో వారి నిర్లక్ష్యానికి, క్రియాశూన్యతకు వారిని సస్పెన్షన్‌లో ఉంచడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లాలో నాటుసారా విచ్చలవిడిగా సాగుతోంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, నెల్లూరు జిల్లా తడ, చిత్తూరు జిల్లా నరహరి పేట, కర్నూలు జిల్లా తుంగభద్ర ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి నకిలీ మద్యం రవాణాను అడ్డుకోవడంలో కాంగ్రెసు ప్రభుత్వం ఆ రోజు వైఫల్యం చెందింది. అంతేగాకుండా మగవాళ్ళు ఎక్కువగా తాగుతుంటే దానికి బలైపోతున్నవారు వారి భార్యా పిల్లలు. దీనితో కుటుంబాలకు కుటుంబాలు కూడా నాశనమైపోయాయనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఎన్నికల్లో కూడా మద్యం పంపిణీ విచ్చలవిడిగా సాగింది. రాజకీయ నాయకులు కూడా దీన్లో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంకరేజ్ చేయడమేగాక ఎక్కడా పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. ప్రమాణ స్వీకారం రోజే బెల్టు షాపుల రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రిగారు తెలియజేయడం జరిగింది. కనుక ఏం చర్య తీసుకుంటారని గౌరవ సభ్యులు మాట్లాడే ముందు కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావల్సిన అవసరముంది. గ్రామాల్లో మహిళా సంఘాలు కూడా దీనిని అరికట్టడానికి ముందుకొచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి.

MR. CHAIRMAN : Smt. Raja Kumari, you are making a speech here. This is not a debate. You put your supplementary.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మగవాళ్ళు ఎంతసేపు మాట్లాడినా మీరు అవకాశమిస్తారు. మహిళలకు ఇవ్వమని అడుగుతున్నాను. ఈరోజు కుటుంబాలకు కుటుంబాలే నాశనమైపోయి ఆరోగ్యాలు పాడైపోయి ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటున్న సంఘటనలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వ సంఘటనలు గుర్తుచేస్తుంటే మీరు అడ్డుపడితే ఎలా సార్? గత ప్రభుత్వంలో పది సంవత్సరాలలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దొరికిందా? లేదా? వారిమీద చర్య తీసుకున్నారా? లేదా? ఆ షాపులన్నీ కూడా ఎక్కడా లేకుండా చూశారా? లేదా? అలాగే వై.యస్.ఆర్ పార్టీ

నాయకులు కూడా కొందరు ఆ రోజున అందులో ఉన్నారు. కాబట్టి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రులు కూడా ఏ విధమైనటువంటి చర్యలూ తీసుకోలేదు కనుక మళ్ళీ నేను గుర్తుచేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు (శాసనసభ నియోజకవర్గం) : అధికారం మీ చేతిలోనే ఉంది కదా మీరు చర్య తీసుకోండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : డిబేట్‌కు వెళితే ఇలాగే క్రాస్ ఎగ్జామినేషన్‌కు వెళ్ళిపోతుంది. అందుకే సబ్జెక్టు మాట్లాడాలి.

శ్రీ ఎం.సుధాకర్ బాబు : అధ్యక్షా, మద్యపానం తెచ్చిందే వాళ్ళు, బెల్టు షాపులు పెట్టిందే వాళ్ళు.

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్, ఇది డిబేటా? Mind your business.

(అంతరాయం)

శ్రీ ఎం.సుధాకర్ బాబు : వాళ్ళు ఏమైనా చెప్పుకోవచ్చు సార్. కానీ కాంగ్రెస్ వాళ్ళు చేశారు అనడమెందుకు?

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఇంతకు ముందు ప్రభుత్వంలో మీరుకాక ఎవరున్నారు?

MR. CHAIRMAN : This is not the way. We can't run the House. నీకైనా ఉండాలి, ఆమెకైనా ఉండాలి. నువ్వు కూడా రెండుసార్లు మాట్లాడావు. శాంతంగా ఉండాలి. Why are you unnecessarily diverting the issue? నీకన్నా ముందు నేను చెప్పాను కదా? సబ్జెక్ట్స్ ఉన్నాయి. Is it the way to run the House? You are the most senior Member and having lot of experience here. Our discussions will go to the people. అర్థం చేసుకోవాలి. ఎక్కడికిపోతున్నాం మనం? మీరు ఏది మాట్లాడినా అది ఉపయోగకరంగా ఉండే విధంగానూ, సలహాలిచ్చే విధంగానూ ఉండాలి. ఇంత తొందరగా రియాక్ట్ అయితే ఎలా సుధాకర్ బాబు?

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : బెల్టు షాపుల నిర్ణయం అనేటటువంటిది ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి నిర్ణయం. ఆహ్వానించదగ్గది. అదే సందర్భంలో బెల్టు షాపుల నియంత్రణ పేరుతో ఈ రాష్ట్రంలో ఎన్ని బెల్టు షాపుల్ని మూసివేయించాము? లేదా అదనంగా కూడా ఏమైనా అనుమతులనిచ్చామా? ఎందుకంటే గతంలో కంటే కూడా విజయవాడ నగరంలో 20 బెల్టు షాపులు అదనంగా కూడా వచ్చినటువంటి పరిస్థితికూడా ఈరోజు ఉన్నది. వాటిమీద వివరాలు చెప్పాలని కూడా మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఎన్నికలు, నకిలీ మద్యం సీసాలూ, యాజమాన్యం, అధికారులకు సంబంధించినటువంటి ఈ ప్రశ్న కానీ, ఈ ప్రశ్నకు సంబంధించిన సమాధానం కానీ ఒక రాంగ్ సిగ్నల్ ఇస్తోంది. ఎలాగంటే నకిలీ మద్యం కాకుండా మంచి మద్యం సరఫరా చేయవచ్చనే అర్థం వస్తోంది. ఎన్నికలకు, మద్యం సరఫరా చేసినటువంటి విషయం అనేదానిని పక్కకు పెట్టి నకిలీ మద్యం అని వచ్చిన దానిమీదనే చర్య తీసుకోవాలి.

ఎవరైనా సరే మద్యం సరఫరా చెయ్యడం, ఎన్నికల ప్రచారంలో మద్యాన్ని వినియోగించడ మనేటటువంటిది అప్రజాస్వామికమైంది, దౌర్జనకరమైంది, ప్రజల్ని ప్రలోభపెట్టేది. నకిలీ మద్యమనేది మరీ ప్రమాదకరమైనటువంటిది. గౌరవ సభ్యురాలు మరీ ప్రమాదకరమైనది, ఆరోగ్యకరమైనటువంటిదాని మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమాధానంలో కూడా 32 కేసులు నమోదు చేశామన్నారు. నకిలీ మద్యాన్ని నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యల గురించి మీరిచ్చిన సమాధానంలో లేదు.

ఉ 10.30

మిస్టర్ ఛైర్మన్ : నకిలీ మద్యం, కల్తీ మద్యానికి తేడా ఏమిటి?

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అంటే ఏ మద్యమైనా సరఫరా చేయవచ్చు, అని భావిస్తున్నారు సార్.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ నాగేశ్వరరావు గారు అడిగిన ట్లు, గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు ఉండడం వల్ల, గ్రామాలలో శాంతి భద్రతలు విషయంలో గాని, మహిళలపై దాడులు వంటి ఘోరమైన పరిస్థితి వుండేది. ఇది గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బెల్టుషాపులు విధానాన్ని తీసివేయాలి, బెల్టుషాపులను ప్రభుత్వ ఆదాయవనరుగా చూడకుడదనే ఉద్దేశంతో వాటిని తీసివేయడం జరిగింది. దాదాపుగా ఇప్పటికి 2,500 కేసులు పెట్టి, సుమారు 2,400 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఎక్కడైనా, బెల్టుషాపుల గురించి ఏదైనా సమాచారం ఇచ్చినట్లయితే ఖచ్చితంగా వాళ్ల మీద దాడులు చేసి కేసులు పెట్టడం జరుగుతుంది. దాదాపు ఇప్పటికి 39 చెక్ పోస్టులు పెట్టాము, కొత్తగా అదనంగా 13 చెక్‌పోస్టులు, 30 Border మొబైల్ పార్టీలు, 29 ప్రత్యేక నిఘాబృందాలు, 13 ఎన్‌ఫోర్స్‌మెంటు టీమ్‌లు, 5 ప్రత్యేక నిఘావిభాగాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి కాకుండా టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 4868 పెట్టడం జరుగుతుంది. ఏదైనా సమాచారం వస్తే దానిమీద దృష్టిపెట్టి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవసభ్యులు శ్రీ చంద్రశేఖరరావు గారు చెప్పింది చాలా ఘోరం, ఎన్నికలలో మద్యం వాడడం చాలా సాధారణమైపోయింది. అందరూ కూడా చేస్తున్న విషయంగా చెబుతున్నారు. ఆ సంస్కృతి మారాల్సిన అవసరం వుంది. గత ఎన్నికలలో ఎక్కడికక్కడ డంపుల్ డంపుల్స్ పెట్టి బయటి రాష్ట్రాల నుండి నకిలీ మద్యం ఆరోగ్యానికి కూడా పర్మిట్ ఇవ్వని మద్యాన్ని తీసుకువచ్చిన సందర్భంలో 32 కేసులను బుక్ చేసి, సి.ఐ.డి కి అప్పగించడం జరిగింది. రిపోర్ట్ వచ్చినవెంటనే వాళ్లమీద కఠినంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే పొన్నూరులో వై.ఎస్.ఆర్.సి.పి అభ్యర్థి రామి వెంకటరమణ గారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయంలో ఎవరెవరైతో వున్నారో వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): మంత్రివర్యులు జవాబులు మొదలు పెట్టగానే ఇంత ఇబ్బంది వస్తుంది. నేను శాసనసభలో గమనిస్తున్నాను, శాసనపరిషత్తులో గమనిస్తున్నాను. సభ సజావుగా జరిగేందుకు కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మంత్రి గారు చెబుతున్నారు. కానీ, ఈరోజు ఎవరు వారి, వారి పార్టీలో ఉన్నారో దయచేసి

చెప్పగలుగుతారా? నిన్న ఎన్నికైన వారు మీ పార్టీలోకి వస్తున్నారు. అక్కడ నుంచి వేరే చోటకి పోయే ఇన్‌సెంటీవ్ ఏమీ లేదు. మేము ఒకప్పుడు ఎవరైతే మర్డర్లు చేశారని వారిపైన సమావేశాలు పెట్టామో తెలుగుదేశం పార్టీలో వారు ఈరోజు మీదగ్గర ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కాబట్టి, మీరు జవాబు చెప్పేటప్పుడు దయచేసి ఈ బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకొని చెప్పండి. ఇన్నాళ్లు బెల్టుషాపులు అన్నారు, బెల్టుషాలు ఈ రాష్ట్రంలో 1995 సంవత్సరంలో మొదలుపెట్టారు. నేను ఏమీ తప్పులు పట్టడం లేదు. మీరు చేశారు, మేము చేశాం, అందరం చేశాం. కాబట్టి సమాజాన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్దాం అనే విషయాన్ని ఆలోచించండి. కానీ, ఎప్పుడూ గత ప్రభుత్వం, గత ప్రభుత్వం అని చెప్పుకుంటూ పోతూ ఉంటే చాలా ఉంటాయి.

(అంతరాయం)

## నిరుద్యోగ భృతి

ప్రశ్న నెం.7344 (73)
శ్రీ ఆదిరెడ్డి అప్పారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం, నిరుద్యోగ భృతిని కల్పించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ) అయితే, జిల్లా వారీగా వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు మరియు వై&ఎస్, ఎస్&ఇ శాఖ మంత్రి (శ్రీ కింజారపు అచ్చన్నాయుడు):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మంత్రివర్యులు నిరుద్యోగ భృతి కల్పించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా అంటే, లేదని చెప్పడం జరిగింది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు చేయదలచుకున్నాను. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మ్యానుఫెస్టోలో ఒక విషయాన్ని చెప్పడం జరిగింది. దానిముందు ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, ఈ రాష్ట్రానికైనా, దేశానికైనా అభివృద్ధి కోసం ఉన్నటువంటి వనరులు మానవ వనరులు అనేవి చాలా ముఖ్యమైనవి. అందులో ముఖ్యంగా యువత చాలా విలువైన పాత్ర పోషిస్తుంది. దానికనేమో, ఎమిటో తెలియదు కానీ ఎన్నికల్లో యువత–భవిత–ఉపాధి అని తెలుగుదేశం పార్టీ వారు వారి మ్యానిఫెస్టోలో కొన్ని విషయాలు యువత గురించి పెట్టారు. అందులో ముఖ్యంగా ఏమి చెప్పారంటే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మారుతున్న అవసరాలను గుర్తించి ఉన్నత, సాంకేతిక విద్యను సమీక్షించి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దడం జరుగుతుంది. ఇంటికొక ఉద్యోగం, ఉపాధి కల్పించే విధంగా "ఉద్యోగ మిత్ర" పథకం పెడుతున్నామనే విషయం చెప్పడం జరిగింది.

నాణ్యత, నైపుణ్యం గల విద్యలు అందించి ఉద్యోగాలు దొరికే విధంగా పరిశ్రమలతో అనుసంధానం చేస్తామని కూడా చెప్పడం జరిగింది. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కేంద్ర సర్వీసులు ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల పోటీ పరీక్షలో శిక్షణను ఇప్పించేందుకు ఎన్.టి.ఆర్. స్టడీ సర్కిల్ కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకులకు వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకు నిరుద్యోగ భృతిని కల్పిస్తామని మ్యానుఫెస్టోలో ప్రామిస్ చేయడం జరిగింది. మే 7న మ్యానుఫెస్టోను విడుదల చేసినప్పుడు ఒక ప్రముఖ దిన పత్రికలో జాబు కావాలంటే బాబు రావాలని కాంక్షిస్తున్న తమ్ముళ్లు, చెల్లెల్లు కలలు సాకారం చేయడానికి ఇంటికో ఉదోగం, ఉపాధి కల్పిస్తాం. ఉద్యోగం, ఉపాధి లేని వారికి నిరుద్యోగ భృతి క్రింద నెలకు రెండు వేల రూపాయలు ఇస్తారని ఆ పత్రికలో రావడం జరిగింది. మీరు ఎన్నికల్లో యువతను ఆకర్షించడానికి మంచి సదుద్దేశ్యంతో మ్యానుఫెస్టోలో ఇచ్చారు. ఆ మ్యానిఫెస్టోలో ఒక చోట రూ.1000, 2000 అని, మరో చోట 2000 అని ఉంది. రూ. 1000 ఇస్తారా, లేక రూ. 2000 ఇస్తారా? ఎప్పుడు ఇస్తారు? ఎలా ఇస్తారు? పాలకపక్షం వాళ్లు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేరుస్తారా, లేదా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Let the Minister answer.

శ్రీ కింజారపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, నేను సమాధానం లో చెప్పాను ప్రస్తుతానికైతే లేదని. రాష్ట్రంలో రిజిస్టరైన నిరుద్యోగులు 8,70,000 మంది ఉన్నారు. మా మ్యానిఫెస్టో వై.ఎస్.ఆర్.సి.పి వాళ్లు బాగా చదివారు. సంతోషం. మేము ఎన్నికలలో కూడా ప్రతి ఒక్క ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని మానిఫెస్టోలో పెట్టాము. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. ఎవరికైతే ఉద్యోగాలు ఇవ్వలేకపోతామో, వారికి ఉద్యోగ అవకాశం కల్పించేంతవరకు నిరుద్యోగ బృతి ఇవ్వాలని స్పష్టంగా మానిఫెస్టోలో పెట్టాము. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకసారి మిగిలినటువంటి రాష్ట్రాలలో ఇప్పటికి నాకు తెలిసి హర్యానా, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్ లలో వివిధ రకాలలో అమలులో వుంది. రూ. 100,150, 500 వివిధ రకాలుగా ఇస్తున్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక కమిటి వేసి ఏది చేస్తే బాగుంటుంది, ఎలా చేయాలనే ఆలోచనతో వివిధ రాష్ట్రాలనుండి సమాచారం తెప్పించుకుని, వీలైనంత త్వరగా ఆలస్యం చెయ్యకుండా అమలు జరిగేలా చూస్తాం. ఇచ్చిన మాట తప్పితే ఇది ప్రజాస్వామ్యం, ఏదో ఇప్పుడు అధికారంలోకి వచ్చాం కానీ జీవితాంతం అధికారంలో ఉండము. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోగలిగితేనే ప్రజలు మళ్లీ మాకు అధికారం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు శాసనమండలిలో సమాధానం చెప్పడం కాదు, నిత్యం ప్రజలలో ఉంటాం. ప్రతి ఒక్కరూ అడిగే పరిస్థితి ఉంటుంది కాబట్టి నేను స్పష్టంగా చెబుతున్నాను, వీలైనంత త్వరగా మానిఫెస్టోలో పెట్టిన విధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించడానికి ప్రయత్నం చేయడమే కాకుండా, ప్రతి ఒక్క ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తాం. ఉద్యోగం అంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగం కాదు, మన రాష్ట్రంలో నైపుణ్యం కల యువకులు ఉన్నారు. వారికి అవకాశం రాక, వారిలోని నైపుణ్యం బయటకు తీసుకురాకపోవడం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యం పెంచడానికి ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. మండలాల వారీగా అర్హులైన యువతను తీసుకురావడం, వాళ్లలోని నైపుణ్యాన్ని బయటకు తీసుకువచ్చి, వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నాం. ఇందులో ఎటువంటి అనుమానం లేదు, ఇచ్చిన మాట వీలైనంత త్వరగా నిలబెట్టుకుంటామని మీద్వారా సభ్యులకు, ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా..

MR.CHAIRMAN: I am not allowing you. Please put your supplementary. I didn't understand. మీరు చెయ్యి పెట్టి నిలబడితే ఎట్లా?

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, చెయ్యి పెట్టవద్దంటే, నేను పెట్టనే పెట్టనండి. కోప్పడొద్దు.

మిస్టర్ ఛైర్మన్ః మీరు మాట్లాడండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, మ్యానిఫెస్టోలో మీరు ప్రకటించిన నిరుద్యోగ భృతిపై నిరుద్యోగ యువతతోబాటు, అనేక సంఘాలు అడిగాయి. మీరు రూ.2000/- ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఈ నిరుద్యోగ భృతిని దేశమంతా ఇవ్వాల్సిన అవసరముందని చెప్పి పార్లమెంటు తీర్మానించింది. నిరుద్యోగ భృతి ఇస్తున్న రాష్ట్రాల పరిశీలన మేరకే కాకుండా, మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.2,000 నిరుద్యోగ భృతి ఇవ్వవలసిన అవసరముంది. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఎక్కువ మంది నిరుద్యోగులు ఆటోలు తోలుకునే పరిస్థితుల్లో అటెండర్లగా, వాచ్‌మెన్‌లుగా ఉండే పరిస్థితి ఉంది కాబట్టి, మిగతా రాష్ట్రాల క్రైటీరియా కంటే, మీరు చెప్పిన మ్యానిఫెస్టో ప్రకారంగా రూ.2,000/-లు నిరుద్యోగ భృతిగా ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః తప్పకుండా పరిశీలిస్తామని మంత్రి గారు ఇందాకే చెప్పారు. అందుకే నాకు కోపం వచ్చింది.

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నేను ఆ రాష్ట్రంలో ఎంతిస్తున్నారో, ఈ రాష్ట్రంలో కూడా అంతే ఇస్తానని చెప్పడం లేదు. మన రాష్ట్రం కొత్తగా ఏర్పాటయ్యింది.

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసులు రెడ్డిగారూ.. బడ్జెట్‌పైన చాలామంది సభ్యులు మాట్లాడాలి. మంత్రి గారు ఏమన్నారు? ఒకవేళ అన్న హామీ నుండి మేం గనుక వెనక్కుపోయి ఆలోచిస్తున్నామనంటే, దాన్ని మీరు తప్పు పట్టొచ్చు. మేం చేస్తామని వాళ్లు చెబుతున్నారు. అలా అన్నప్పుడు కూడా మీరు ప్రశ్నలడగడం వల్ల నాకు కోపం వచ్చింది. ఇంకా చాలా మంది మాట్లాడాలి కదా?

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః సార్, కొంత మందిని చూస్తే కోపం, కొంత మందిని చూస్తే ప్రేమ.

మిస్టర్ ఛైర్మన్ః నిన్ను చూస్తే కోపమొస్తుంది. ఎందుకంటే చిరునవ్వు నీది.. చిరునవ్వుతో ప్రశ్నిస్తావు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః థాంక్యూ అధ్యక్షా.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, దీని కోసమంటూ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు పెట్టలేదు.

SRI C.RAMACHANDRAIAH: Sir, Question Hour is meant for eliciting the information to the Public from the Government through Members. ఆ పర్పస్ సర్వ్ కావాలి. లేకపోతే పర్పస్ సర్వ్ కాదు. అందువల్ల మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. ఆ కమిట్‌మెంట్ అనేది హానర్ చేయడానికి ప్రశ్న అడిగిన సభ్యునికేదో సమాచారం కావాలి. ఆ ఇన్ఫర్మేషన్ మెంబర్ ఒక్కరిదే కాదు. It is the right of the people, which we are exercising here.

MR.CHAIRMAN: That's why one hour నుండి ఒక్కటే క్వశ్చన్‌లో ఉన్నాం కదా? మీరు గతంలో రాజ్యసభలో ఉన్నారు కదా? Do they allow more than 3 supplementary questions in one Question?

శ్రీ సి. రామచంద్రయ్యః సార్, అక్కడ రోజుకి రెండు, మూడు ప్రశ్నలకే సమాధనాలిస్తారు. కానీ, ఎగ్జాస్టివ్‌గా రిప్లై ఉంటుంది. మిగతావి, deemed to have been answered అవుతాయి.

MR. CHAIRMAN: Exactly by 12 noon, they will close Question Hour. I know that.

SRI C.RAMACHANDRAIAH: Sir, the right of the Member cannot be denied in this House. సభ్యులడిగిన సమాచారం చెప్పడం వల్ల గవర్నమెంట్‌కు కూడా అడ్వాంటేజీ ఉంటుంది. ఆ ఇన్ఫర్మేషన్ ప్రజలక్కూడా చేరుతుంది. కాబట్టి, ప్రభుత్వం ఆ సమాచారం ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ః సాధ్యమైనంత వరకు అజెండా కవర్ చేసుకుంటూ పోతాం. అదే పనిగా వెళ్లి నిన్న ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన ప్రశ్న పోస్ట్ చేశాను. ఈ గొడవంతా, only to save the time. అంతకన్నా మరేం లేదు. కాబట్టి, మంత్రి గారు డీటేల్డుగా చెప్పారు. ఈ నిరుద్యోగ భృతి అంశం మా మ్యానిఫెస్టోలో ఉంది. అందులో చెప్పిన విధంగా దాని గురించి ఆలోచిస్తున్నామని చెప్పారు. తప్పకుండా ఇస్తామని చెప్పారు. ఆ విధంగా వారు సమాధానం చెప్పిన తరువాత, you please leave it. ఇంకో ప్రశ్నలోకి వెళదాము. ఇంకొకటేమంటే, వెంటవెంటనే సప్లిమెంటరీ క్వశ్చన్స్ వస్తాయి, but, we cannot proceed further.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం)ః అధ్యక్షా, ప్రశ్నకిచ్చిన రాతపూర్వక సమాధానంలోనే 'నో' అని ఉంది కాబట్టే మాకీ ఆందోళన. బడ్జెట్‌లో కట్టుబడి ఉంటారు. ఎన్నికల ప్రసంగంలో కట్టుబడి ఉంటారు. వ్రాతపూర్వక సమాధానంలోనేమో 'నో' అని ఉంటుంది. అదే సమాధానం నిరుద్యోగ యువతకు వెళితే ఏమౌతుంది? మంత్రి గారు వ్రాతపూర్వకంగా ఇచ్చిన దాంట్లోనే అంత మొక్కుబడిగా, ముక్కుసూటిగా సమాధానం ఇవ్వడం ఎందుకండీ?

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, గత ప్రభుత్వాల్లో ఈ పథకం ఉండుంటే, నేను కూడా ఉందని చెప్పడానికి అవకాశముండేది. ప్రస్తుతానికి ఈ పథకం లేదు. ఈ పథకం కొత్తగా ప్రవేశపెట్టబడుతోంది. మిగిలిన రాష్ట్రాల విషయానికి వస్తే, ఏదో ఒక రాష్ట్రంలో వంద రూపాయలే నిరుద్యోగ భృతి ఇస్తున్నారు కాబట్టి, ఎక్కడ తక్కువుంటే అదిస్తామని మాత్రం చెప్పలేదు.

SRI M.V.S.SARMA: The question is very clear wherein it was asked that "Whether there is any proposal?" అంటే 'నో' అన్నారు. అంటే ప్రపోజలే లేదని దానర్థం.

శ్రీ కె. అచ్చెన్నాయుడుః ప్రస్తుతానికి లేదని చెప్పాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః మరి ప్రపోజలే లేదన్నప్పుడు మాకు ఆందోళన కలగదా సార్? ప్రశ్నకు సమాధానమిచ్చేటప్పుడు, ఆయన ఓరల్‌గా ఏం చెప్పారో, అది వ్రాతపూర్వకంగా ఎందుకివ్వరండీ?

శ్రీ కె. అచ్చెన్నాయుడుః ప్రస్తుతానికి ప్రభుత్వ పరంగా ' ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు' అని చెప్పాము. కానీ, కొత్తగా ఏర్పడినటువంటి రాష్ట్రంలో ఈ పథకం అమలు చేయబోతున్నాం కాబట్టి, మిగిలినటువంటి రాష్ట్రాల్లో ఈ పథకం ఏ రకంగా అమలు జరుగుతుందో ఒక్కసారి పరిశీలన చేస్తామని చెప్పాను. ఈ పథకాన్ని బడ్జెట్లో పెట్టలేదంటున్నారు. పథకాలన్నీ బడ్జెట్లో పెట్టరు. మీరు మా మాట అర్థం చేసుకోండి. మేం ఏదైతే మాటిచ్చామో, దాన్ని నిలబెట్టుకుంటాము. ఆ విషయంలో మీరెవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

MR. CHAIRMAN: Take your own time. However, I will close the Question Hour exactly by 11 AM.

SRI. JUPUDI PRABHAKAR RAO (NOMINATED): Sir, by observing this conversation.. నిన్నేమో మీరు చాలా అద్భుతంగా సభని నడిపిస్తున్నారని అన్నారు. ప్రపంచంలో అందరికన్నా కౌన్సిల్ బాగా నడుస్తుందని చెప్పారు. ఈ రోజు మళ్లా మీరు కోప్పడేసరికి అంతా రివర్స్ అవుతున్నారు. రోజుకొక విధంగా మాట్లాడటం ఏంటి సార్? ఇన్ని సంవత్సరాల నుండి మిమ్మల్ని చూస్తున్నాం. మీకు అంతలోనే కోపమొస్తుంది, ఇంతలోనే పోతుంది.

మిస్టర్ ఛైర్మన్ః మీరు కోప్పడ్డా, నేను కోప్పడ్డా సభ సాఫీగా జరగాలి కదా. వాళ్లంటే (అధికారపక్షం) కోప్పడలేరు. వాళ్లు మీ మీద కోప్పడితే మీరు ఒప్పుకోరు. నేను కోప్పడితే ఒప్పుకుంటారు. నేను కోప్పడితే వాళ్లు (విపక్ష సభ్యులు) సహిస్తారు. That is the respect, which the Chair demands and the respect is given to the Chair. ఎందుకంటే, ఇక్కడ ఎవరు కూర్చున్నా అంతే. నిన్న శమంతకమణి గారు ఇక్కడ కూర్చున్నప్పుడు అలాగే చేశారు మీరు. ఆమె ఇక్కడ కూర్చుని, " నా బాధ్యత ఇది. ఆ రోల్, ఈ రోల్ డిఫరెంట్ " అని చెప్పింది. అవునా! కాబట్టి, ఎవరు ఈ స్థానంలో కూర్చున్నా అలాగే చేస్తారు. మీరు ఒక్కసారి ఏదైనా అన్నప్పుడు, I can bear with you. ఇందాకే శ్రీనివాసులు రెడ్డి అన్నాడు. మళ్లా ఆయనే నవ్వాడు. నేను నవ్వించాను కూడా.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః నేను ఎప్పుడూ కూడా లేనిపోనిది మాట్లాడను సార్. రిలేటెడ్‌గా, డైరెక్టుగా పాయింట్ మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసులు రెడ్డి గారూ.. మంత్రి గారేమన్నారు? స్కిల్డ్, అన్‌స్కిల్డ్ రెండూ కూడా గుర్తించి, తప్పకుండా ఇస్తాము అన్నారు. ఇంటింటికీ ఇచ్చి, ఇది కూడా తప్పకుండా చేస్తామని చెప్పారు. ఏదన్నా వెనక్కుపోయేదుంటే, there is utility and pursue it also.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మంత్రుల్ని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన నాకైతే లేదు. కానీ, ఆ ఇచ్చే ఇన్ఫర్మేషన్లో డౌట్లు క్రియేట్ అవుతున్నాయి. ఆయన ఏమన్నాడు? పథకాలన్నింటికీ డబ్బులు పెట్టాలన్నాడు. When you are running with deficit Budget, how can you provide the funds? ముందుగానే రాష్ట్ర బడ్జెట్ డెఫిసిట్లో ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి గ్రాంట్స్ తీసుకుంటున్నాము. మరి బడ్జెట్టే డెఫిసిట్లో ఉన్నప్పుడు, బడ్జెట్లో పెట్టని పథకాలకు మీరు ఫండ్స్ ఇవ్వలేరు. అవి ఎక్కడ నుండి తెస్తారు? ట్యాక్సులు వేస్తారా, ఎట్లా సాధ్యమౌతుంది?

మిస్టర్ ఛైర్మన్: లేదంటే సరే. ఇస్తామంటే కూడా కష్టమైతే ఎట్లా? We will go to next question.

శ్రీ సి. రామచంద్రయ్య: వీళ్లు (ప్రభుత్వం) అనౌన్స్మెంట్ చేశారు. పాపం వాళ్లు (నిరుద్యోగులు) ఇబ్బందిపడుతున్నారు.

## కార్పొరేషన్లలోని కాంట్రాక్టు వర్కర్లకు తక్కువ వేతనాలు

ప్రశ్న నెం.7445(74)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా?

అ) వివిధ కార్పోరేషన్లు, పురపాలక సంఘాలలో అనేకమంది కాంట్రాక్ట్, రోజువారీ కార్మికులు, స్వీపర్లు, చెత్త తరలించేవారు, గార్బేజీ ట్యాంక్ డ్రైవర్లుగా స్వల్ప వేతనాలతో పని చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) వారి వేతనాలను పెంచడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఇ) ఈ కార్మికులకు, తాజా పరికరాలు, మందులు, మాస్కులు, చేత గ్లౌజులు తదితరాలను సంబంధిత అధికార యంత్రాంగాలు అందించడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?
ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డాక్టర్ పి. నారాయణ):

అ) లేదండీ.
ఆ) అవునండీ. నాన్.పిహెచ్ కార్మికులకు వేతనాలను పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.
ఇ) లేదండీ.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పి. శమంతకమణి: అధ్యక్షా, మనం రోజూ ఉదయాన్నే నిద్ర లేవగానే తలుపు తీస్తూనే మనకు కనపడేది మన ఇంటి ఎదురుగా రోడ్డు శుభ్రం చేసే మున్సిపల్ కార్మికుడు. అటువంటి కార్మికులు ఈ రోజు సరైన వేతనం లేకుండా, గ్యాస్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల

ధరలు విపరీతంగా పెరిగిన ఈ పరిస్థితుల్లో కేవలం రూ.6700 ఈ పారిశుధ్య కార్మికులకు వేతనంగా అందుతోంది. మరి ఈ విధంగా రూ.6700 అంటే నెలలో తన కుటుంబాన్ని ఏవిధంగా పోషించుకుంటాడు? నిరంతరం చెత్తాచెదారంతో, అపరిశుభ్రంగా ఉన్న వీధుల్నీ తుడుచుకుంటూ, మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న ఆ కార్మికులను మనం చూస్తుంటే ఎంత దయనీయ పరిస్థితిలో వారుంటారనేది మనం ఊహించుకోవచ్చు. ఈ రోజు వారి వేతనాలను పెంచాలని వారు అడగడంలో తప్పేమీ లేదు. ఏదో సూపర్‌వైజర్లకు, నాన్-పి.హెచ్. కార్మికులకు వేతనాలు పెంచుతున్నామన్నారు. కానీ, నేను అడిగేదేమంటే పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచండి. తద్వారా వాళ్ల కుటుంబాలను సరైన విధానంలో పోషించుకోవడానికి వారికి అవకాశం కలుగుతుంది. మరీ ముఖ్యంగా ఈ మున్సిపల్ కార్పోరేషన్లలో ప్రైవేటు విధానంలో ఉద్యోగులను నియమించుకున్నారు. దాని వల్ల చాలామంది కార్మికులు రోడ్డున పడ్డారు. ఈ రోజున ప్రతి మున్సిపాలిటీలో, మున్సిపల్ కార్పోరేషన్‌లో పారిశుధ్య కార్మికులు ఒక షామియానా వేసుకుని సమ్మె చేయడం మనం చూస్తున్నాము.

ఉ.10.50 –11.00

అధ్యక్షా, పారిశుద్ధ్య కార్మికులు ఒక వారం రోజులు సమ్మె చేస్తే మన ఇంటి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఇక్కడున్న పెద్దలంతా ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. మురుగు కాల్వలలో మురుగు నీరు నిలిచిపోయి, మురుగువాసన ఎక్కువైపోయి ప్రజలు అనారోగ్యం పాలవుతారు. ఇప్పుడు దోమలతో అంటు వ్యాధులు మరింతగా పెరిగిపోతున్నాయి. ఈరోజు ఎక్కడ చూసినా డెంగ్యూ వ్యాధి కామన్ డిసీజ్‌గా తయారైంది. తద్వారా నివారణకు ఎంత డబ్బు ఖర్చు అవుతుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. జనాభా పెరుగుతున్నందున పట్టణాలలో అనేక కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి. ఆ కాలనీలను కూడా శుభ్రం చేయవలసింది పారిశుద్ధ్య కార్మికులే కాబట్టి వారి వేతనాలు పెంచి, వారిని ప్రోత్సాహించాల్సిందిగా కోరుతున్నాను. అన్నింటికన్నా ముఖ్యంగా వారికి తాజా పరికరాలు, మందులు, మాస్కులు, చేతి గ్లౌజులు ఇవ్వాలని ప్రతిపాదన ఉన్నా చాలా చోట్ల ఇవ్వడం లేదు. ఆ దుమ్ము, దూళి వల్ల వాళ్లు అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా, టి.బి. మొదలైన వ్యాధులు వాళ్లకు సంక్రమిస్తున్నాయి. వాళ్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్లౌజులను, సబ్బులను, నూనెను కొనడానికి మహా ఎంత అవుతుంది? కార్మికులు పని చేస్తున్నారో లేదో చూడడానికి సూపర్‌వైజర్లు ఫీల్డ్‌లో తిరగాలి కాబట్టి డీజిల్ ఖర్చులకు రూ.15,000లు పెంచాలని డిమాండ్ ఉంది. ఈరోజు నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులకు ఎంత జీతాలున్నాయి? పారిశుద్ధ్య కార్మికులకు ఎందుకు వేతనాలు పెంచడం లేదు. కాంట్రాక్టు బేసిస్‌పై పనిచేస్తున్న వారిని ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదు? కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న వారి ఆందోళనను గమనించి వారిని పర్మినెంట్ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ప్రజల ఆరోగ్యానికి సంబంధించింది. అంటు వ్యాధులకు సంబంధించింది. సామాన్యులు, అతి సామాన్యులకు సంబంధించింది. కార్మికులే దొరకనటువంటి ఈరోజుల్లో కాంట్రాక్టు కార్మికులుగా వీరు పని చేస్తున్నారు. ఎవరో తీసుకువచ్చి వీరిని అక్కడ పనిలో పెడతారు. వారు కమీషన్ తీసుకుంటారు.

మధ్యవర్తి వారికి వచ్చే జీతాలలో సగం కాజేస్తున్నాడు. ఇది మంత్రి గారి దృష్టికి కూడా వచ్చి ఉండాలి. ఎప్పటి నుంచో గత దశాబ్దాల కాలం నుండి జరుగుతున్న అన్యాయాలు దీనిలో ఉన్నాయి. శమంతకమణి గారు చాలా మంచి ప్రశ్నను వేశారు. మేజర్ పంచాయితీలు కూడా మున్సిపాల్టీలు అవుతున్న సందర్భంలో అనేక మున్సిపాల్టీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు సంబంధించింది కాబట్టి, వారికి, ప్రజలకు వస్తున్నటువంటి రోగాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, అనేక ప్రశ్నలు వచ్చినప్పుడు అనేక మంది సభ్యులు సప్లమెంటరీలు అడుగుతుంటారు. పారిశుధ్య కార్మికురాళ్లు చలికాలంలో కూడా ఉదయాన్నే 5.00 గంటలకు మూతికి గుడ్డలు కట్టుకొని రోడ్లను ఊడ్చడం కాని, కాల్వలను శుభ్రం చేయడం కాని చూస్తున్నాం. దోమలు, ఈగలు రాకుండా ఇంతకుముందు మురుగు కాల్వలలో బ్లీచింగ్, డెటాల్‌లాంటి లోషన్లను చల్లే వాళ్లు. ఇప్పుడు వాటిని కూడా మున్సిపాల్టీలు సరఫరా చేయడం లేదు. ఒక్క మున్సిపాలిటీ గురించి కాదు అంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం గురించి చెబుతున్నాను. రాష్ట్రంలో ప్రతిచోట కూడా మున్సిపల్ ఉద్యోగులకు కావలసినటువంటి పరికరాలు కాని, వాళ్లు ఊడ్చేందుకు చీపుళ్లను కాని సరిగా ఇవ్వడం లేదు. అరిగిపోయిన చీపుళ్లతో వాళ్ల నడుములు పోతున్నాయి. కొత్త చీపుళ్లు కొని ఇవ్వరు. రెండవది, మురుగు కాల్వలను శుభ్రం చేయడానికి వాళ్లకు కావలసిన పరికరాలను ఇవ్వడం లేదు. వీటి గురించి మంత్రి గారు గమనించాలని కోరుతున్నాను. అదే విధంగా, వారికిచ్చే జీతాలను ప్రభుత్వమే నేరుగా ఇచ్చే విధంగా చేయాలని సూచన చేస్తున్నాను. ఎందుకంటే.. పారిశుధ్య కార్మికులను ఎవరో ఒకరు మధ్యవర్తి తీసుకువచ్చి కొంత డబ్బును వారు మిగుల్చుకునే విధానానికి కూడా స్వస్తి పలకాలని కోరుతున్నాను.

చికెన్‌గున్యా కాని, విష జ్వరాలు కాని , అంటు వ్యాధులు కాని, వాంతులు కాని, విరోచనాలు కాని ఇవన్నీ రావడానికి కారణం మున్సిపల్ ఏరియాలో ఉన్నటువంటి మురుగే. ఆ మురుగును వాళ్లు గంటల తరబడి మురుగు కాల్వల దగ్గర ఉండి శుభ్రం చేస్తారు. ఇళ్లల్లో ఉన్న మనం ఎన్నో రకాల ముందు జాగ్రత్తలు తీసుకున్నా కూడా మనకు రోగాలు వస్తున్నాయి. ఈరోజు కార్మికులే దొరకనటువంటి పరిస్థితులలో వాళ్లు రోగాల బారిన పడకుండా, వారి కష్టానికి తగిన ఫలితం లభించే విధంగా వారికిస్తున్న వేతనాలను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. శమంతకమణి గారు అడిగినట్లుగా.. వారికి గ్లౌజులు కాని, మాస్కులు కాని, పరికరాలు కాని, లోషన్ కాని, డెట్టాల్ కాని, ఫినాయిల్ తదితరాలను సకాలంలో పంపిణీ చేసేటట్లు మున్సిపాల్టీలు ఉండాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ బచల పుల్లయ్య (ఉపాధ్యాయుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు)ః అధ్యక్షా, పట్టణాలలో బ్యూటిఫికేషన్ విషయంలోనూ, పట్టణాలు నీట్‌గా, క్లీన్‌గా ఉండాలనే విషయంలో మున్సిపల్ కార్మికుల పాత్ర చాలా గణనీయంగా ఉంది. వారి పాత్ర ఎంత ఉన్నప్పటికీ కూడా వారి జీతాలు తక్కువగా ఉన్నాయనే మాట మాత్రం వాస్తవం. అంతే కాకుండా, ఈ కార్మికులకు, మేనేజ్‌మెంట్‌కు మధ్య కాంట్రాక్టర్ల వ్యవస్థ ఉంది. కాంట్రాక్టర్ల వ్యవస్థ ఉండడంతో వాళ్లకు సరైన జీతాలు, సరైన సమయంలో వచ్చే పరిస్థితి లేదు. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే.. కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? చేస్తే మంచిది అనే అభిప్రాయాన్ని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, 1987లో నేను కర్నూలు మున్సిపాల్టీకి ఛైర్మన్‌గా చేశాను. ఇప్పుడు అది దాదాపుగా నాలుగైదింతలు పెరిగినా అంత మంది వర్కర్సే ఇప్పుడు కూడా పని చేస్తున్నారు. ఒక్కరిని కూడా అదనంగా నియమించలేదు. ఇప్పుడు కర్నూలు కార్పోరేషన్ కూడా అయింది. అయినా వర్కర్లు పెరగలేదు. రాష్ట్రంలో ఉన్న మున్సిపాల్టీలలో ఎక్కడా కూడా జనాభాకు తగిన విధంగా మున్సిపల్ వర్కర్లను తీసుకోవడం లేదు. దాని వల్ల వారిపై పని భారం పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమా? అదే విధంగా, వారి గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మానవులుగా వారిని మనం చూడాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు మాన్‌హోలులోకి దిగి చనిపోయిన మాట వాస్తవమా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వారిని మానిహోల్స్‌లోకి దింపడం నేరం? దిగే వాళ్లది, దింపే వాళ్లది ఇద్దరిది నేరమే. వారు తెలియక దిగినా పంపించే అధికారులదే పాపం అవుతుంది కాబట్టి అటువంటి వాళ్లను మానవులుగా గుర్తించాలని కోరుతున్నాను. జీతాలు ఇస్తున్నాం కాబట్టి మీరు ఏ పాకీ పని అయినా చేయాలి అని అంటుంటారు. లేకపోతే గ్లౌజులు లేకుండా మాస్కులు లేకుండా ఏ జాగ్రత్తలు తీసుకోకుండా వారు మాన్‌హోల్‌లోకి దిగడం చూస్తూనే ఉన్నాం. దానికి బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అజాగ్రత్తలతో పనిలోకి దిగుతున్న వారిని పనిలోకి తీసుకోవద్దని కూడా కోరుతున్నాను. కచ్చితంగా ప్రమాణాలను పాటించినా, మాస్కులు, గ్లౌజులు, బూట్లు అన్ని ఉన్నా కూడా వాళ్లకు అంటు రోగాలు వస్తాయి. అటువంటివి ఏవీ లేకుండా రాజకుమారి గారు చెప్పినట్లు తెల్లవారు జామున గం.5.00 గంటలకే వాళ్లు రోడ్ల మీదకు వచ్చి రోడ్లు ఊడవడం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం వంటివి చేస్తారు. ఇక సిటీలో అయితే అర్ధరాత్రి నుండే పనిచేస్తున్నారు. చలికాలం కాని, ఏ కాలమైనా ఐదు గంటల నుండే పనిచేయాల్సిందే. జీతాలు ఇస్తున్నాం కాబట్టి పని చేయాల్సిందే అంటారు. అంతకు పది ఇంతలు వస్తున్న మనం అటువంటి పనులు చేయగలమా? కాని, కడుపుకోసం వాళ్లు ఆ పని చేస్తున్నారు. వాళ్లను మానవులుగా గుర్తించి వాళ్లు అడిగినా, అడగకపోయినా అన్ని జాగ్రత్తలను ప్రభుత్వమే తీసుకొని కచ్చితంగా మంత్రి గారు వారికి న్యాయం చేస్తారని అనుకుంటున్నాను. ఎందుకంటే గతంలో మంత్రులు హామీలు ఇచ్చినా తరువాత వారు మరిచిపోయారు. ఈ ప్రభుత్వం వారికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, శానిటేషన్ కాకుండా మిగిలినటువంటి ఇంజనీరింగ్, గార్డెనింగ్‌కు సంబంధించి డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేటటువంటి మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులందరూ సమ్మె నోటీసును ఇచ్చినటువంటి నేపథ్యంలో డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అక్కడ ఉన్న సంఘాలతో చర్చించిన మాట వాస్తవమేనా? పరిష్కరిస్తామని చెప్పి వ్రాత పూర్వకంగా వాగ్దానం చేసిన మాట వాస్తవమేనా? అయినప్పటికి ఇప్పటివరకు పరిష్కరించకపోవడానికి గల కారణాలు ఏమిటి? ఎప్పటి లోపు పరిష్కరిస్తారో తెలియపరచవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, మున్సిపల్ కార్పోరేషన్‌లో శానిటేషన్ సిబ్బందికి ఇచ్చే వేతనం రూ.6800లు. ఇది చాలా తక్కువ. అది కూడా పని చేసేటటువంటి సిబ్బందికి నేరుగా ఇవ్వకుండా సొసైటీల ద్వారా దీనిని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఆ సొసైటీలో పనిచేసే కార్మికునికి సభ్యత్వం ఇవ్వడానికి ఆ సొసైటీ నడిపే వ్యక్తి కూడా డబ్బులు తీసుకోవడం, ప్రతి నెలా ఈ రూ.6800లలో కూడా ఆ సొసైటీని నడిపించే వ్యక్తి కొంత కమీషన్‌ను వీరి దగ్గర నుండి తీసుకోవడం కూడా జరుగుతోంది.

రెండవ విషయం ఏమిటంటే.. మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించేందుకు అవసరమైన ఎస్టిమేషన్ కార్పోరేషన్‌లో మూడు నెలలకో, ఆరు నెలలకో, సంవత్సరానికో ఒకసారి శాంక్షన్ అవుతుంది. ఆ శాంక్షన్ అయిన తరువాత మరల మరల ఎప్పుడైనా శాంక్షన్ చేయాలంటే పొరపాటున కౌన్సిల్ మీటింగ్ జరగకపోతే వీరికి జీతాలే ఉండవు. పండగలు వచ్చినా, పబ్బాలు వచ్చినా వాటిని పక్కకు పెట్టి కమీషనర్ యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వీరికి జీతాలు వస్తుంటాయి. వీరికిచ్చే శాలరీ కొంచెమైనా సమయానికి ఇవ్వకపోవడమనేది జాలి కగిలించే అంశం. పండగలు వచ్చినా సరే, కమీషనర్ గారు ఎప్పుడు శాంక్షన్ చేస్తే, ఎప్పుడు బిల్లు చేస్తే అప్పుడు మాత్రమే వీరికి జీతాలు వస్తాయి తప్ప వేరేగా వచ్చే దాఖలాలు ఉండవు. అసలు వారి గురించి ఎవరూ పట్టించుకోరు. వాళ్ల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు. అలాగే,  ఈ సొసైటీలో పనిచేయడానికి రెల్లి కులస్థులు మాత్రమే వస్తారు. యాక్ట్‌లో కూడా రెల్లీలకు ఈ పనులను అప్పగించాలని, రెల్లిలు లేని పక్షంలో ఎస్సీలకు అవకాశం  ఇవ్వాలని ఉంది. ఈ రెల్లీలకు శానిటేషన్ పని చేయడం తప్ప వేరే పని  చేత కాదు. వీరు ఎక్కడైనా హోటళ్లల్లో సర్వర్‌గానో  క్లీనర్‌గానో పనిచేస్తామన్నా  ఆ హోటల్ యజమాని వీరిని పనిలోకి తీసుకోవడానికి ముందుకు రాడు. రెల్లీలకు శానిటేషన్ పని తప్ప వేరే పని  లేనప్పుడు గత్యంతరం లేక వారు ఏమిచ్చినా, ఎలాగు ఇచ్చినా, ఎప్పుడు ఇచ్చినా తీసుకుంటున్నారు. వారు  చాలా దారుణమైన పరిస్థితులను అనుభవిస్తున్నారు. జనరల్‌గా వాళ్లందరికి డీసిల్టింగ్  జరిగినప్పుడు ఆ డ్రైన్‌లో సిల్ట్  తీసినప్పుడు సీసం పెంకులుంటాయి, రకరకాలుగా అన్ని ఉన్నప్పుడు వాటి వల్ల ఇబ్బందులు రాకుండా  వారికి బూట్లు ఇవ్వాలి. బూట్లు టైంకు ఇస్తారో  తెలియదు. ఇవ్వరో తెలియదు. కొబ్బరినూనె , గ్లౌజులు మొదలైనవి ఇవ్వవలసి ఉన్నా ఇస్తారో, ఇవ్వరో తెలియదు. వీటన్నింటిని ఇవ్వడానికి కార్పోరేషన్ దగ్గర డబ్బులు ఉండవు.  కాని,  ఒక చిన్న విషయాన్ని ఉదాహరణగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను చెప్పే దాని మీద మంత్రి గారు కొంత శ్రద్ధ చూపించాలని  కోరుతున్నాను.

అధ్యక్షా, శానిటేషన్ సిబ్బందికి జీతాలు ఇచ్చేందుకు కార్పోరేషన్ దగ్గర డబ్బులు ఉండవు కాని కాంట్రాక్టర్లు  అడ్డగోలుగా టెండర్లు వేసినా పట్టించుకోకుండా అడ్డగోలుగా చేసినటువంటి కార్యక్రమం రాజమండ్రి కార్పోరేషన్‌లో  ఒకటి జరిగింది. 2007 సంవత్సరం  నుండి 2012 వరకు మేయర్ పీరియడ్ అయిపోయిన తరువాత మొన్న ఎన్నికలు జరిగేవరకు కూడా అక్కడ మేయర్ కాని, కార్పోరేటర్లు కాని లేకపోవడంతో  నవంబర్, 2013 నుండి జనవరి, 2014 వరకు గల మూడు నెలలు మధ్య కాలంలో రాజమండ్రి కార్పోరేషన్‌కు తూర్పు గోదావరి జిల్లా  జాయింట్ కలెక్టర్ గారి ప్రత్యేక అధికారి పరిపాలనలో నడిచింది. ఆ కాలంలో ప్రజాప్రతినిధులందరూ కూడా ఎన్నికలలో నిమగ్నమై ఉన్నారు. అదే అదనుగా తీసుకొని రోడ్డు మీద రోడ్డు వేసి దాదాపు రూ.5 కోట్ల విలువ చేసే కాంట్రాక్టు పనులను ఇష్టారాజ్యంగా ఎస్టిమేషన్ చేసి దండుకున్నారు.  ఆ కంట్రాక్టులో లెస్ ఎంత అంటే  0.01 శాతం,  0.1 శాతం, 0.25 శాతం ఈ విధంగా లెస్ చేసి వేశారు.  రాజమండ్రి కార్పోరేషన్ అయి దాదాపు 20 సంవత్సరాలైంది. ఈ 20 సంవత్సరాలలో ఏనాడు కూడా 18 నుండి 22 శాతం వరకు ఎస్టిమేషన్ లెస్‌కు  వెళ్లింది తప్ప ఏనాడూ కూడా 0.01 శాతం, 0.59 శాతం, .005 శాతం అనేవి లేదు. అసలు కొన్నింటికి బిడ్డర్స్ రాలేదు. ఆన్‌లైన్‌లో టెండర్లు వేసినప్పుడు ఆన్‌లైన్‌లో కూడా టెండర్లను వేయనీయకుండా బెదిరిగొట్టి ఈ రూ.5కోట్లు పనులు మంజూరు చేయించుకున్నారు. ఇప్పుడు నా బాధ ఏమిటంటే.. రాబోయే పుష్కరాలకు కోట్లాది రూపాయల పనులను మంజూరు కాబోతున్నాయి. మన ఆర్థిక శాఖ మంత్రి

గారు ముందుగా రూ.100కోట్లను ఇస్తాం. తరువాత మరల చూస్తామని చెప్పడం జరిగింది. ఈ విధానంలో టెండర్లు పడి అధికారులు కుమ్మక్కైతే భయభ్రాంతులను చేసి పొరుగూరి నుంచి కూడా ఆన్‌లైన్‌లో టెండర్లను వేయనీయకుండా సహకరించే విధంగా అధికారులు చేస్తే దీని మీద చర్య లేదు. ఐదు కోట్ల రూపాయలను అడ్డగోలుగా దోచుకుంటున్నారని అని పత్రికలలో వార్తలు వచ్చాయి. కనిష్టంగా 20 శాతం అనుకున్నా రూ.1.00కోటికి పైననే దీనిలో అన్యాయం జరిగింది. అదే, ఆ కోటి రూపాయలు మిగిలి ఉంటే దానితో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడానికి అవకాశం ఉండేది. ఇది ఎందుకు జరిగింది, పేపర్ వచ్చిందని అడిగితే అధికారుల నుండి సమాధానం రాలేదు. ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్న పీరియడ్ అది. ఇలాంటివి మరల రిపీట్ కాకూడదు. కోటి రూపాయలకు పైబడిన అ డబ్బు ప్రజల డబ్బు. కార్పోరేషన్ డబ్బు అంటే ప్రజల డబ్బు. దాదాపు రూ.1.20కోట్లు దుర్వినియోగం కావడానికి కారకులు ఈ కాంట్రాక్టర్లు, అధికారులే అని నేను గట్టిగా నొక్కి చెబుతున్నాను. పత్రికలు కూడా కమీషన్లకు లోబడి ఇలా జరిగాయని చెప్పినా సరే దాని గురించి పట్టించుకునే వారు లేరు. అందుకనే, ఈ రూ.5 కోట్లు విషయంలో విజిలెన్స్‌ను వేసి విచారణ చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను. గత 20 సంవత్సరాల కాలంలో రాజమండ్రి కార్పోరేషన్‌లో ఎప్పుడైనా ఇంత తక్కువ లెస్‌కు పనులు జరిగాయా అని అంటే ఏనాడూ జరగలేదు. జరిగిన దాఖలాలు కూడా లేవు. 2007 నుండి 2012 సంవత్సరాల మధ్య కాలంలో నా భార్య రాజమండ్రి కార్పోరేషన్‌కు మేయర్‌గా ఉంది. ఆ ఐదు సంవత్సరాలలో ఏనాడూ 18 శాతం లెస్‌కు టెండర్లు వేయలేదు. ఒకవేళ వేసినా వాటిని రద్దు చేసి మరల వేయించేవారు. గతంలో 2007 నుండి 2012 వ సంవత్సరం వరకు ఈ విధంగా చేశాం. మీరు ఎందుకు చేయలేదని అడిగితే దానికి సమాధానం కూడా రాలేదు. ఎం.ఎల్.సీ అంటే గౌరవం లేదు. వాళ్లకు డబ్బే ముఖ్యం తప్ప వేటిని పట్టించుకునే పరిస్థితిలో వారు లేరు. నేను ఇక్కడ బాధ పడేది ఏమిటంటే.. కష్టపడి పనిచేసే ఆ శానిటరీ వర్కర్లు రెండురోజులు పనిలోకి రాకపోతే ఊరంతా ఏమవుతుందనే పరిస్థితి ఉన్నప్పుడు వారికిచ్చే రూ.6800లు సరిగా ఇవ్వరు. వారికిచ్చే ఇన్సెంటివ్స్‌ను అసలుకు ఇవ్వనే ఇవ్వరు. ఈ రెల్లీలకు ఇంకొక పనిచేసుకునే గత్యంతరం లేదు కాబట్టి ఏమి ఇచ్చినా, ఎలా ఇచ్చినా సరే ఇక్కడే పడి ఏడుస్తారు కాబట్టి ఆ విధంగా చేస్తున్నారు. ఖచ్చితంగా...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇప్పటికే 11.10 అయింది. Now, we are in 4th Question. ప్రతి ప్రశ్న ఒక డిబేట్ అవుతోంది. ఇటువంటి వాటి గురించి షార్ట్ డిస్కషన్‌లో రావచ్చు కాని, రెలెవెంట్ సప్లమెంటరీలు వేస్తే బాగానే ఉంటుంది. We are in 4th Question.

(అంతరాయం)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, కోటి రూపాయలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారనే బాధతో చెబుతున్నాను.

సతీష్ రెడ్డి గారూ.. ఒక్క నిమిషం. మీరు మాట్లాడినప్పుడు మేమేమి అడ్డు చెప్పలేదనే విషయాన్ని మర్చి పోవద్దు. నేను మాట్లాడడం అయిపోతుంది. దీని గురించి ప్రశ్న అడిగినా దురదృష్టం కొద్దీ రాలేదు. నేను క్లోజ్ చేస్తున్నాను. సతీష్ రెడ్డి గారూ కూర్చొండి.

అధ్యక్షా, దీనిపై మంత్రి గారు ఏమి చర్యలు తీసుకోబోతున్నారనేది మాకు కావాలి. రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి అక్రమాలు జరుగుతాయనే భయంతోటి అడుగుతున్నాను. దీని మీద సమగ్రమైన దర్యాప్తు చేసి దీనికి కారకులైన వారిని శిక్షించే విధంగా వెళ్లాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మంత్రి గారి దగ్గర నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చి దాని మీద విచారణ జరుగుతుందని ఆశిస్తూ, ముగిస్తున్నాను.

ఉ.11.10

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, పది ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలైనాయి. మిగతావారికి కూడా ఆతృతగా ఉంటుంది కదా! ప్రతి ఒక్క ప్రశ్న ఒక డిబేట్‌లాగా అయిపోతోంది. We have to stick to the agenda and we have to complete the agenda Sir.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ప్రతి ప్రశ్నకు ఈ రకంగా ఉండదు కదా! ఆ ఇష్యూకి ఉన్నటువంటి గ్రావిటీ అందరినీ ఒకవైపుకు తీసుకువచ్చింది. ఇటువంటప్పుడు కొంచెం లేటవుతుంది. దానిని యాక్సెప్ట్ చేయాలి. అన్ని పార్టీల వాళ్లు పారిశుధ్య కార్మికుల గురించి ఏకాభిప్రాయంతో మాట్లాడారు. దానిబట్టే ఆ అంశానికున్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారూ, మీరు ఇచ్చినదాంట్లో there is no reason at all. It is more than a debate. ఒక ఇష్యూ బాగుంది కాబట్టి, దానిని డిబేట్‌కి అలౌ చేయమంటే ఎలా? సప్లిమెంటరీ అంటే ఇంతసేపు చేస్తే ఎలా? దాని గురించి అందరూ మాట్లాడారు. Question Hour is a Question Hour, you leave it to the Chair. The Chair will decide the matter. I have allowed you. ఇప్పుడిదంతా ఒక డిబేట్‌లాగా తయారయింది. You stick on to one point. ఫ్లోర్ లీడర్స్ చెప్పినట్లైనా వినాలి, లేదా నేను చెప్పినట్లైనా వినాలి. కాదంటే, ఎలా? It is already 11-10 a.m. In today's agenda there are so many items yet to be discussed. I have directed the Ministers concerned to furnish answers to the supplementaries given by the Members. All the remaining Questions i.e. Q.Nos. 7266(75), 7473(76), 7318(77), 7495(78), 7262(79) and 7444 (80) are postponed. Question Hour is completed. Now, I will take-up Call Attention.

## నియమం.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – ఎర్రచందనం అక్రమ రవాణాపై చర్చ.

### ఎర్రచందనం దొంగ రవాణా పై 70వ నియమం క్రింద ఇచ్చిన నోటీసుకు సమాధానం

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖా మంత్రి ః

ఎర్రచందనం దొంగ రవాణా" పై 70వ నియమం క్రింద ఇచ్చిన నోటీసుకు సమాధానం.

నోటీసు ఇచ్చిన వారు.

సర్వ శ్రీ
1) బి. చెంగల్‌రాయుడు,
2) ఎస్. వెంకట సతీష్‌కుమార్ రెడ్డి,
3) బాలపాలి ఇందిర,

ఎం.ఎల్.సి.లు.,

ఎర్రచందనం (టెరోకార్పస్ శాంటిలినస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శేషాచలం, వెలిగొండ, లంకమాల అడవులకు, పాలకొండ పర్వత ప్రాంతాలకు విలక్షణమైంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలో 4.67 లక్షల హెక్టార్లకు పైగా వ్యాపించి వుంది.

చైనా, జపాన్ మరియు కొన్ని ఇతర దేశాలలో ఎర్రచందనానికి గల భారీ అంతర్జాతీయ డిమాండును దృష్టిలో వుంచుకొంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కలపను దొంగ రవాణా చేయడమవుతున్నది. కలపను భిన్నమయిన రవాణా పద్ధతులు, మార్గాల ద్వారా అంతర్జాతీయ గమ్యస్థానాలకు చేరే వరకు వివిధ దశలలో దొంగ రవాణాను చేయడమవుతున్నది.

ఎర్ర చందనం కలప ప్రపంచంలోనే అధిక ధర పలికే కలపలలో ఒకటి. ఈ కలప ఆహ్లాదపరచే రంగు, అందమైన కణుపులు, అధిక కాంతిని కలిగి ఉంటుంది. అందువల్ల దీనిని అలంకారాలు చెక్కడానికి వినియోగించడమయింది. అందమైన కణుపులతో కూడిన ఈ కలప జపాన్, చైనా, యూరప్‌లలో బాగా విలువ ఉన్నందున అత్యంత విలువైనది. గతంలో కృత్రిమ అద్దకం రాకముందు, కలపను దుస్తుల అద్దకం, ఉన్ని, తోళ్ళ పరిశ్రమలో ఉపయోగించడమయింది. ఔషధాల తయారీలు, ఆహార పదార్థాలు, వైన్లు మున్నగువాటి కలరింగ్‌లో ఈ రంగును వినియోగించడమయింది. ప్యానెలింగ్ ప్రయోజనం కోసం ఈ కలపను జపాన్‌లో "షామోసిన్", "కాటోస్" మరియు చైనాలో "ఎర్హూ" వంటి సంగీత పరికరాల తయారీలో వినియోగించడమయింది. ఈ కాలంలో కేరళలోని సంస్థలలో ఔషధ సంబంధ ప్రయోజనాలు, ఆహార పదార్థాల కోసం కూడా ఎర్రచందనాన్ని వినియోగించనట్లు తెలియవచ్చింది.

...2.,

2008 సంవత్సరంలో స్వాధీనం చేసుకున్న / జప్తు చేసిన ఎర్ర చందనం నిల్వలను విలువ ఆధారిత ఉత్పత్తి రూపంలో (విఎపి), గుండ్రటి దుంగల రూపంలో కూడా విక్రయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది.

టెండర్లలో పొందిన అత్యధిక రేట్లను దిగువ ఇవ్వడమయింది:

| | ఎర్రచందనం | గ్లోబల్ టెండర్లు-2008 (మెట్రిక్ టన్నుకు రూ.లక్షలలో) | వచ్చిన అత్యధిక రేట్లు |
|---|---|---|---|
| వరుస సంఖ్య | గ్రేడు | గుండ్రటి దుంగల రూపం | విఎపి (విలువ ఆధారిత ఉత్పత్తి) రూపం |
| 1. | ఎ-గ్రేడు | 7.000 | 2.000 |
| 2. | బి-గ్రేడు | 6.000 | 1.750 |
| 3. | సి-గ్రేడు | 5.300 | 1.650 |
| 4. | గ్రేడుయేతర | 2.650 | 1.550 |

గుండ్రటి దుంగల రూపంలో ఆర్ఎస్ కలపను ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనందున, విలువ ఆధారిత ఉత్పత్తి (విఎపి) రూపంలో కలపకు టెండరుదారులు ప్రతిపాదించిన రేట్లను దృష్టిలో ఉంచుకుంటూ, టెండర్లను ఖరారు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అనేక కోర్టు కేసుల తరువాత, ప్రభుత్వం టెండర్లను ఖరారు చేసి, సి-గ్రేడు కోసం మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.2.574 లక్షలు, గ్రేడుయేతర కలప కోసం మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.2.20 లక్షల చొప్పున విలువ ఆధారిత ఉత్పత్తి (విఎపి) రూపంలో 1974.512 మెట్రిక్ టన్నుల ఆర్ఎస్ కలపను కేటాయిస్తూ ఉత్తరువులు జారీ చేసింది.

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనాన్ని విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల దాదాపు 4,160 మెట్రిక్ టన్నులు శ్రేణీకరించిన ఎర్రచందనం కలపను విక్రయించేందుకు గ్లోబల్ టెండర్‌ను ఆహ్వానిస్తూ 08-08-2014 తేదీన అటవీ శాఖ విక్రయ ప్రకటనను జారీ చేసింది. పైన ప్రకటించిన ఎర్రచందనం కలప పరిమాణాన్ని 19-09-2014 నుండి 26-09-2014 వరకు ఎంఎస్‌టిసి లిమిటెడ్ ద్వారా ఇ-టెండరు-కం-ఇ-ఆక్షన్ ద్వారా విక్రయించడమవుతుంది.

...3.,

అటవీశాఖ స్మగ్లర్లను అరెస్టు చేసి, వారిపై కేసులను నమోదు చేసింది. 2012-13 వరకు గడిచిన 5 సంవత్సరాలలో ప్రమేయంగల 8493 మంది స్మగ్లర్లను అరెస్టు చేసి 3366 వాహనాలను, 5795.70 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం కలపను జప్తు చేసి స్వాధీనం చేసుకోవడం ద్వారా 5965 కేసులను నమోదు చేయడమయింది.

2014, జూలై చివరి వరకు ఈ సంవత్సరంలో 402.408 మెట్రిక్ టన్నుల ప్రమేయంగల సుమారు 520 ఎర్ర చందనం కేసులను నమోదు చేయడమయింది. 368 వాహనాలను జప్తు చేసి, 1315 మందిని అరెస్టు చేయడమయింది.

ఎర్ర చందనం కలపను సంరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దొంగ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నది. ఎర్ర చందనం చెట్లను కొట్టి వేయడాన్ని నివారించడానికి మారుమూల దుర్భేద్య అటవీ ప్రాంతాలలో 4 నుండి 6 మంది గిరిజన వాచర్స్‌తో బేస్ క్యాంపులను ఏర్పాటు చేయడమయింది. ప్రస్తుతం ఆర్.ఎస్. ప్రాంతాలలోని 84 ప్రదేశాలలో బేస్ క్యాంప్‌లను నిర్వహిస్తూ, దుర్భేద్యమైన ప్రాంతాలలో పెట్రోలింగు కోసం 37 మెరుపు దళాలను ఏర్పాటు చేయడమయింది. మాజీ సైనికులను, గిరిజన వాచర్స్‌ను నియమించడం ద్వారా దుర్భేద్యమైన ఆర్.ఎస్. ప్రాంతాలలో ప్రస్తుతమున్న 51 చెక్ పోస్టులను పటిష్ట పరచడానికి చర్యను ప్రారంభించడమయింది.

ప్రభుత్వం దళాలను వినియోగించడంతో పాటుగా, సంరక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి తాజా సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నది. గడిచిన రెండు నెలల కాలంలో, స్మగ్లర్ల కదలికలను తెలుసుకోవడానికి మారుమూల అడవులలో ప్రయోగాత్మక ప్రాతిపదికన జిపిఆర్ఎస్ ఆధారిత సిసి కెమెరాలను స్థాపించడమయింది. సమర్ధవంతమైనవిగా గుర్తించినట్లయితే వాటిని ఎర్రచందనం అడవులలోని ఇతర ప్రాంతాలకు విస్తరింప చేయడమవుతుంది. వాహనాల రాకపోకల పైన, అలాగే చెక్‌పోస్టులను నిర్వహిస్తున్న అధికారుల పైన నిఘా వుంచడానికి చెక్‌పోస్టులలో సిసి కెమెరాలను స్థాపించడమయింది.

స్మగ్లర్ల పట్ల మా ప్రభుత్వం గట్టిగా వ్యవహరిస్తున్నది. పేరుమోసిన ఎర్రచందనం కలప స్మగ్లర్లను పిడి చట్టంలోని నిబంధనలను ఉపయోగిస్తూ నేర్పుగా ఎదుర్కొంటున్నది. ఇప్పటి వరకు 35 మంది అట్టి పేరుమోసిన స్మగ్లర్లను ఈ చట్టం క్రింద నిర్బంధించడమయింది.

...4.,

ఉ.11.20

శ్రీ బి. చంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ ఎర్ర చందనం స్మగ్లింగ్ యాక్టివిటీ మీద గత 7 ఏళ్లలో దాదాపు పదిసార్లు ఇక్కడ మనం చర్చించాము. అందులో షేక్ హుస్సేన్ గారు స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌గా వుంటూ కొన్ని వివరాలను ఇవ్వడం జరిగింది. మేము జిల్లాలో డి.ఆర్.సి మీటింగులోను, జిల్లాపరిషత్తు మీటింగులోను ఈ ఎర్రచందనం గురించే మాట్లాడాం. అయినా కూడా మనం మాట్లాడే కొద్ది స్మగ్లింగ్ యాక్టివిటీ విపరీతంగా పెరిగిపోతున్నది. ఒక విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత స్మగ్లింగ్ యాక్టివిటీ మీద శ్రద్ధ పెట్టినందుకు నేను ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు ప్రభుత్వం వాళ్లు అన్నట్లు 85% కాదు, 15% తగ్గిందనుకుంటాను. దొంగలు అటవీశాఖలోను

80% మంది ఉన్నారు. పైనుంచి క్రింది దాకా పోలీసు శాఖలో కూడా దొంగలు ఉన్నారు. పైనుంచి కింది దాకా ఒక్కొక్కరిపేరు చెప్పమంటే మీరు ఎంత సమయం ఇస్తారో చెప్పండి సార్ దాని ప్రకారం నేను మాట్లాడతాను. లేకపోతే It is deemed to be answered అంటే బాగుండదు అధ్యక్ష. ఎంత సమయం తమరు కేటాయిస్తే, అంతసేపు నేను కుదించుకుని మాట్లాడతాను అధ్యక్ష.

MR. CHAIRMAN: Call Attention లో మీకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. A detailed statement was circulated earlier.

SRI B. CHANGAL RAYUDU: I am totally not satisfied with the statement. It's partly covered. Only 5% is covered, 95% is not covered. Then what I have to do. Please.

MR. CHAIRMAN: Clarifications అడగండి.

SRI B. CHANGAL RAYUDU: Sir, I am asking clarification only. దొంగలముఠా అటవీ శాఖలో వుంది, పోలీసు శాఖలో కూడా వుంది. అవన్నీ చెప్పడానికి అవకాశం ఇవ్వండి సార్. There is Railway Act. రైల్వేకు సంబంధించిన వస్తువులు ఏవైనా మన చేలో పడితే వెంటనే రైల్వే కట్టల మీద పడేస్తాం. That is the most important prestigious Act in India. అలాంటి చట్టం ఏదైనా వుంటే అటవీశాఖలోకి రాబోతోందా? ఈ రద్దు చేయబడినటువంటి తుంగు, ఎర్రచందనం ఎక్కడన్నా కనపడితే చర్య తీసుకుంటారనే భయం వారిలో వుందా? అధ్యక్ష, స్మగ్లర్లు పోలీసు వారిని పిట్టలను కాల్చినట్టు కాలుస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ వారిని కూడా కాల్చి చంపేస్తున్నారు ఈ స్మగ్లర్స్. మా చిన్నప్పుడు కాకి నిక్కరు వేసుకుని, చిన్న షర్టు వేసుకుని చిన్న కట్టె పట్టుకుని వచ్చే పోలీసును చూసి మేము పరిగెత్తే వాళ్లం సార్ మేము. ఈ రోజు పోలీసులు స్టెన్‌గన్స్ పట్టుకుని ఉంటే ఎవరు భయపడుతున్నారు సార్? ఎవరన్నా భయపడుతున్నారా?

మిస్టర్ ఛైర్మన్ : ఇవన్నీ తెలుసండీ. ప్రశ్నలు లేకుండా చిన్ననిక్కరు వేసుకున్నారు.

శ్రీ బి. చంగల్ రాయుడు : ఇప్పుడు ఇక్కడున్నటువంటి పరిస్థితిని

మిస్టర్ ఛైర్మన్ : అడగండి, శర్మ గారు సీనియర్

శ్రీ యం.వి.యస్.శర్మగారు : ఈ విషయంలో నాకేమి తెలియదు.

శ్రీ బి.చంగల్‌రాయుడు : సార్ ఇప్పుడు మంత్రి గారు అన్నట్టు ఈ నాలుగు జిల్లాలతోబాటు కొద్దిగా నెల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఇది పెరుగుతున్నది వాస్తవం . దానిలో ఏమి అనుమానం లేదు. దొరికినటువంటి మెటీరియల్ మిగతా రాష్ట్రాలలో మన దగ్గర దొరికినట్టు ఉంది సార్. తమిళనాడులో దొరికింది మాదంటారు వాళ్లు, కర్ణాటకలో దొరికింది మాదంటారు వాళ్లు అలాగే ఒరిస్సా, వెస్ట్ బెంగాల్,గుజరాత్,ఈ మధ్య హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లో కూడా దొరికింది సార్. ఈ మెటీరియల్ అంతా మనదే. నూటికి నూరుపాళ్లు ఇది మన మెటీరియల్. ఆ మెటీరియల్‌ను ఇక్కడకు తీసుకువచ్చే చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా.

మిస్టర్ ఛైర్మన్ : అది, అలా అడగండి.

శ్రీ బి. చంగల్‌రాయుడు : సార్, పోలీసులు పెట్టే కేసుకు ఫారెస్టు డిపార్ట్‌మెంట్ పెట్టే కేసుకు చాలా వ్యత్యాసం వుంది సార్. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వాళ్లు అఫెన్స్ రిజిష్టరయిందంటారు. దాదాపు 10 ఏళ్లు నుంచి చార్జ్‌షీట్ వెయ్యనివి చాలా వున్నాయి. ఈ చేనులో ఇంత దొరికింది, ఆయన ట్రాక్టర్ లో పోతుంటే, దొరికింది, బస్సులో పోతుంటే ఇంత దొరికింది అని కేసు రిజిష్టర్ చేస్తారు. మూడోరోజులకో, వీలుంటే సాయంత్రానికో స్టేషన్‌కి బెయిల్ తీసుకువస్తున్నారు. ఈ మధ్య కొంచెం దీని యొక్క ప్రాధాన్యత పెరిగి పోలీసులు కూడా కేసు రిజిష్టరు చేసే పరిస్థితి తీసుకు వచ్చారు. అక్కడ ఎఫ్.ఐ.ఆర్ వ్రాస్తేనే, వాళ్లు చార్జ్ షీటు అయ్యేదాకా ఎటువంటి చర్య తీసుకోకుండా వుంది సార్. వీళ్లద్దరి మధ్యలో పోలీసు శాఖ, అటవీ శాఖ కూర్చొని వారానికి ఒకసారి సరిచూసుకొని టాస్క్‌ఫోర్స్‌కు ఎ.ఎస్.పి.లు ఇచ్చామంటున్నారు . ఇప్పుడు ఏ ఎ.ఎస్.పి. గారు పనిచేస్తారో చెప్పండి. మంత్రిగారు ఎ.ఎస్.పిని బదిలీ చేశారు, ఇప్పుడు అక్కడ ఎవరూ లేరు. రెండవది ఈ కేసు రిజిష్టరయినటువంటి సమయంలో మీరు సీజ్ చేసినటువంటి మెటీరియల్ కూడా ఉంది. ఆ మెటీరియల్‌లో ఎ–గ్రేడ్, బి–గ్రేడ్, సి–గ్రేడ్ కోసం టెండర్లు కూడా పిలిచారు. పనికిరాని దానిని కూడా డిస్పైడ్ చేశారు. ఒక చిన్న సంఘటన చెబుతాను, కొంచెం ఓపిగ్గా వినండి సార్.

30 సంవత్సరాల క్రితం ఒక వాచ్‌మెన్‌కు ఒక పనిని ఎన్‌ట్రస్ట్ చేశారు. ఒక నాన్ తెలుగు మ్యాన్ డి.ఎఫ్.ఒ రాజంపేటకు వచ్చి ఎర్రచందనం పార్కు చూపించమంటే ఆ గార్డుకు కూడా అది కూడా తెలియదు సార్. వెళ్లి ఒక మ్యాప్ తీసుకు వచ్చి చెట్టుగుంట, కొత్తపల్లి, నాయుడు చెరువు దగ్గర వుంది ఇదంటే, తీరా అక్కడికి వెళ్లి సర్కారు చెట్టును డి.ఎఫ్.ఒ కు చూపించాడు.

Mr. CHAIRMAN: What are the steps you are suggesting, I don’t know.

శ్రీ బి.చంగల్‌రాయుడు : శ్రీ యన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా dethrone నాదెండ్ల భాస్కర్‌రావు గారు ఎక్కినప్పుడు, రాజంపేటలో ఎర్రచందనం డిపోను కాల్చేశారు. ఆ ఎర్రచందనం డిపోను కాల్చింది ప్రజలు కాదు, అటవీశాఖ వారే కాల్చి, తెలుగుదేశం కార్యకర్తలు కాల్చారని కేసులు పెట్టిచ్చారు. ఎందుకంటే అక్కడ ఎర్రచందనం అంతా స్మగ్లర్స్ కే అమ్మేసి, ఈ సర్కారు చెట్టు కొయ్యలు కూడా ఎర్రగా వుంటాయి. అవి తీసుకు వచ్చి అక్కడ వేశారు.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన చెప్పేది ఆయన చెబుతాడు, నువ్వుచెప్పేది వింటాడా.

శ్రీ బి. చంగల్‌రాయుడు : సార్... ఫైనల్‌గా మీరు చెప్పేదే వింటాను. దీనికి పరిష్కారం టాస్క్‌ఫోర్స్ ఫోర్స్‌కు డి.జి.పి. క్యాడర్ స్థాయి ఆఫీసర్‌ను తిరుపతిలో హెడ్ క్వార్టర్స్‌గా పెట్టి చేయాల్సిన పరిస్థితి వుంది. దానికి సి.సి.ఎఫ్ లాంటి వాళ్లను అక్కడ పెట్టి, దాదాపు ఇక్కడ దొరికినటువంటి సరుకు అంతా వాళ్ల దృష్టిలో ఎంత వుందో తెలియదు కాని, దాదాపు 25,000 నుంచి 30,000ల కోట్ల వరకు సరుకు దొరికి ఉంటుందని నేను భావిస్తున్నాను. అడవులలో ఇంకా రెండు లక్షల కోట్ల విలువ చేసే సరుకు ఉంది. మీరు వాటిని ప్రొటెక్టు చేయండి లేదా మీరే ప్రభుత్వం తరుపున కొట్టే శాంక్షన్ ఇవ్వండి. ఇప్పుడు ఆదాయవనరు లేనటువంటి ఈ పరిస్థితులలో మీకు మంచి ఆదాయం కూడా వస్తుంది, మన ప్రభుత్వం కూడా బావుంటుంది. ఒక్కొక్క ఎర్రచందనం చెట్టు 10,000 నుంచి 20,000 సీడ్స్‌ను యిస్తుంది. వీళ్లంతా అటవీశాఖ ఊళ్లలో సాకిందే సార్. రెడ్ వుడ్ ప్లాంటేషన్ అని, అడవులలో కొంచెం రోడ్డు పక్కన సాకినట్టే సార్ అడవులలో పెరిగినటువంటి మొక్కలన్నీ, ప్రకృతి పరంగా, ఆ ప్రకృతి ఇచ్చినటువంటి వరంగా పెరిగినటువంటి మొక్కలు. కాబట్టి ఈ శేషాచలం ఫారెస్టు ఏరియాలో ఉన్నటువంటి ఎర్రచందనం అంతా ఎ–క్లాసు

ఎర్ర చందనం పవిత్రంగా ఉంటుంది సార్ ఇది . అక్కడికే ఈ దొంగలంతా వెళుతున్నారు. ఇదంతా తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ఎర్రచందనం. శేషాచలం ఫారెస్టులో దొరికినటువంటి ఎర్రచందనం అంతాతిరుమల తిరుపతి దేవస్థాన ఖజనాకి చేరాలని నేను కోరుకుంటున్నాను సార్. అది మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ మధ్య ఇక్కడ చాలా నొటోరియస్ స్మగ్లర్‌ను కర్ణాటక రూరల్ జిల్లా నుంచి తీసుకు వచ్చారు. అతనిని జైల్లో పెట్టారు. అతను గ్రేడ్-2, గ్రేడ్-3 స్మగ్లర్. అతని కన్నా పెద్దవాళ్లు వున్నటువంటి విషయాన్ని అక్కడ పని చేసినటువంటి యస్.పి.,రామకృష్ణ గారికి బాగా తెలుసు సార్.

ఉ.11.30

ప్రస్తుతం ఆయనను గుంటూరుకు బదిలీ చేశారు. అటువంటి అధికారిని, ఇంతకు ముందు చిత్తూరు జిల్లాలో పనిచేసిన ఎస్.పి. శ్రీ రాణా లాంటి వారినో, కర్నూలు జిల్లాలో పనిచేస్తోన్న ఎస్.పి. లాంటి వారిని నియమిస్తే బాగుంటుంది. ఎందుకంటే, ఈ అంశం మీద వారు కొంచెం ఎక్కువ నాలెడ్జ్‌ను కలిగి ఉన్నారు. "ఎర్రచందనం గురించి బాధ అనేది కేవలం చెంగల్‌రాయుడిదే కాదు, నాకు కూడా బాధగానే ఉంది. ఆయన ఊరిలో ఎంత పోతోందో మా ఊరిలో కూడా అంతే పోతోంది" అని ముఖ్యమంత్రిగారు ఈ సభలో కూడా చెప్పడం జరిగింది. ఎర్రచందనం స్మగ్లింగ్ అనేది ముందుగా మా కోడూరులోనే పుట్టింది. వారి పేర్లు చెప్పకూడదు గానీ, అన్ని పార్టీలకు చెందిన వారూ దీనిలో పాలుపంచుకుని ఉన్నారు. పెచ్చు పెచ్చుగా డబ్బును సంపాదించుకుని, చివరకు పంచాయితీ సర్పంచ్ కూడా ఆ ఎర్రచందనం డబ్బుతో కోటి రూపాయలు ఖర్చుచేయడం జరుగుతోంది. దీనిని అరికట్టవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది.

నేను కొన్ని ఫొటోలను కూడా చూడడం జరిగింది. ఎర్రచందనం దొంగలు ప్రస్తుతం అడవిలోకి కూడా పోకుండా సీజ్ చేసిన ఎర్రచందనాన్ని సీజ్డ్ వాహనంలోనే తీసుకునివెళ్లి రవాణా చేయడం జరుగుతోంది. మా ఊరి దగ్గర చిట్వేల్‌లో సీజ్ చేసిన ఎర్రచందనం అటవీ శాఖ వాహనంలో ఉంటే, ప్రక్కనే పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ, సీజ్ చేసిన వాహనంలోనే ఆ ఎర్రచందనాన్ని ఎత్తుకునిపోయారు. సాక్షాత్తూ, మంత్రిగారి స్వంత నియోజకవర్గం శ్రీకాళహస్తిలో కూడా సీజ్ చేసిన మెటీరియల్‌ను ఎత్తుకునిపోయారు. ఎక్కడెక్కడ ఎన్ని సార్లు ఎర్రచందనం బయటికి వెళ్లిపోయిందనే విషయాల గురించి హోంశాఖ మంత్రిగారి నుంచి జవాబు కూడా వస్తోంది. అటవీశాఖ కంట్రోల్‌లో ఉన్న సీజ్ చేసిన ఎర్రచందనాన్ని ఏ విధంగా దొంగలు ఎత్తుకుపోతారు? అటవీశాఖ సిబ్బంది, దొంగల మధ్య ఒక అండర్‌స్టాండింగ్‌తోనే ఆ ఎర్రచందనం బయటికి పోతోంది. కాబట్టి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలంటే, రైల్వే చట్టంలాంటి ఒక అటవీ చట్టాన్ని ప్రవేశపెట్టాలి. తమిళనాడులో ఒక చెట్టుకు సంబంధించి చట్టం కూడా ఉంది. ఆ చెట్టును కనుక కొడితే, నాన్ బెయిలబుల్ అఫెన్స్‌గా వస్తుంది. మనది మాత్రం బెయిలబుల్ అఫెన్స్ క్రిందకు వస్తుంది. పి.డి. యాక్టును అమలుచేయాలంటే ఒక వ్యక్తిపై 5 కేసులుండాలి. ఆ విధంగా ఉన్న వారిని కూడా అరెస్టుచేసి జైల్‌కు పంపలేకపోతున్నారు.

తక్కువ రేటును నిర్ణయించి టెండర్లను పిలిచారని కూడా నేను వింటున్నాను. కనీస ధర 'ఎ' గ్రేడ్ ఎర్రచందనానికి రూ. 50 లక్షలు పెట్టారు. జపాన్ మరియు చైనా దేశాల నుంచి 10 టీములు వచ్చి చూసి వెళ్లడం జరిగింది. కాబట్టి ఎర్రచందనానికి ఎక్కువ ధరను నిర్ణయించాలి. ఈ

రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి డి.జి. స్థాయిలో ఒక స్పెసిఫిక్ అథారిటీని నియమించి కేసులను నమోదు చేసే అధికారం పోలీసు శాఖకు కూడా ఇవ్వాలి. దొరికిన ఎర్రచందనాన్ని పోలీసు శాఖ వద్ద పెట్టాలి. వారు చేస్తేనే దొంగలు అరెస్టులు కాబడుతున్నారు. అందువల్ల, ఈ విషయంలో నా ఈ సలహాను తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళుతుందని తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, ఈ ఎర్రచందనం స్మగ్లింగ్, వాటి కార్యకలాపాలు, స్మగ్లర్ల భోగాలు చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. "మొదట్లో భూస్వాములు రాజకీయాలు చేశారు, ఆ తరువాత సారా కాంట్రాక్టర్లు రాజకీయాలు చేశారు, ప్రస్తుతం ఇరిగేషన్ కాంట్రాక్టర్లు రాజకీయాలు చేస్తున్నారు, రాబోయే కాలంలో ఎర్రచందనం స్మగ్లర్లు రాజకీయాలు చేస్తారు" అని ఇటీవలే ఒక ఎర్రచందనం స్మగ్లర్ కడప జిల్లాలో ఒక స్టేట్‌మెంటును కూడా ఇవ్వడం జరిగింది. అటువంటి పరిస్థితులు నేడు కడప జిల్లాలో ఉన్నాయి. అడవులు చాలా విశాలంగా ఉంటాయి. ఒక ప్రాంతంలో మాత్రమే ఉండవు. ఒక సింగిల్ సెల్‌లో వేసిన నేరగాళ్లను కంట్రోల్ చేయడమే కష్టమయ్యే ఈ తరుణంలో ఎంతో విస్తారంగా వ్యాపించిన అడవులను కాపాడాలంటే మనకున్న manpower సరిపోదు. కేవలం కొత్తచట్టాలను తీసుకువచ్చి వాటిని అమలు చేయడంలో చాలా నిబద్ధతతో వ్యవహరించడం ద్వారానే అడవులను సంరక్షించవచ్చని తమరిద్వారా నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. In most of the cases, the smugglers have done it in active connivance with the Police and Forest officials. పోలీసు మరియు అటవీశాఖ అధికారులతో స్మగ్లర్లు కుమ్మక్కవడం వల్ల మాత్రమే ఎర్రచందనం స్మగ్లింగు జరుగుతుందని తమరిద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

విలువైన ఎర్రచందనం సంపదనంతా ఏఏ కారణాలతో వాడుతున్నారని మంత్రిగారు ఇంతకుముందు చెప్పిన సమాచారంతో నేను సంతృప్తి చెందడం లేదు. దేనికోసం ఈ ఎర్రచందనాన్ని వాడుతున్నారనే విషయంలో ప్రభుత్వం క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. నిన్ననే సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు ఒక మంచి సలహానిచ్చారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఎన్నో మిషన్లతో ఎన్నో రకాలుగా చేస్తున్నాము, విలువైన ఎర్రచందనం ఈ ప్రాంతంలో ఉంది. దానికి సంబంధించిన పరిశ్రమను ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని ఒక సూచనను కూడా శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు ఈ సభ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. దానిని కూడా పరిశీలించాలని తమరిద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా ఎవరైతే అధికారులు దీనిలో భాగస్వాములుగా ఉన్నారో, many of the incidents have come to the notice of the Forest department officials. గత ప్రభుత్వంలో ఏమి జరిగిందో కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీ చంద్రబాబునాయుడు గారు పార్టీలకతీతంగా ఎర్రచందనం స్మగ్లింగును అరికట్టాలని ఉక్కుపాదంతో ప్రయత్నం చేయడం జరుగుతోంది. దానిలో భాగంగా, నేను చాలా గర్వంగా చెప్పగలుగుతున్నాను, మా పార్టీకి చెందినటువంటి కొంతమంది నాయకులపై మొట్టమొదటగా 'టాడా' కేసును బుక్ చేయడం జరిగింది. ఈ విషయంలో నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇదొక ఉదాహరణ. ముందుగా మాపార్టీలో ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడుతుంటే, వారినే మొట్టమొదటగా టాడా యాక్టు క్రింద కేసులు బుక్ చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఇంకా చిత్తశుద్ధిగా పనిచేయాలి. గత 20 సంవత్సరాలుగా కొట్టిన ఎర్రచందనం చెట్లను అమ్మకుండా ఉండడం వల్ల ఈ రకంగా పోతున్నాయి. సమయానికి ఏవైతే చెట్లు కొట్టడానికి సిద్ధంగా ఉన్నాయో వాటన్నింటినీ డిపార్టుమెంటు ద్వారా కొట్టి కొత్తగా ఈ

ప్లాంటేషన్‌ను టేకప్ చేయడం లాంటివి చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారినికి తెలియజేస్తూ, చర్యలు కఠినంగా ఉండే విధంగా పటిష్టంగా దీనికి సంబంధించిన చట్టాన్ని తయారుచేయాలని, ప్రత్యక్షంగా ఎవరైతే అధికారులు దీనిలో భాగస్వాములుగా ఉన్నారో వారిపై కఠినంగా వ్యవహరించినట్లయితే ఈ సమస్య చాలావరకూ పరిష్కారమయ్యేందుకు అవకాశముంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్): అధ్యక్షా, మనకున్న సహజవనరులను సంరక్షించవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మంత్రిగారు ఈ అంశంపై ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో స్మగ్లర్లపై ఇన్ని కేసులను పెట్టాము, ఎర్రచందనాన్ని జాగ్రత్తపరిచామని ఆయన చెప్పడం జరిగింది. అయితే, బయటవారు ఎప్పుడూ వచ్చి మన ఇంట్లో చొరబడరు. మన ఇంట్లో దొంగలు ఉండి, ప్రలోభాలకు లోనయ్యేవారు ఉన్నప్పుడు మాత్రమే అవతలివారు వచ్చి ఇక్కడ చొరబడే అవకాశం ఉంటుంది కాబట్టి సంబంధిత శాఖను ప్రక్షాళన చేస్తూ, పోలీసు మరియు అటవీశాఖ సిబ్బందిపై సరైన నిఘా ఉంచి వాళ్లద్వారా జరుగుతున్న అవినీతిని అరికట్టినపుడు సహజ వనరులన్నీ కూడా సంరక్షించబడతాయి. అతి ఖరీదైన సహజ వనరులను సంరక్షించుకుని తిరిగి ప్రత్యుత్పత్తి చేసుకునే విధంగా మలచుకున్నప్పుడు మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టపరచుకోవడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

ఉ.11.40

SRI R. REDDAPPA REDDY (NOMINATED): Sir, smuggling of red sandal is increasing day by day in that region and it is fetching lot of penny to the smugglers. Therefore, the smugglers preferring to smuggle red sandal to other States. That is the main root cause for smugglers red sandal wood. The Central Government has announced that it is an endangered species. దాన్ని ఎండేంజర్డ్ స్పీసిస్‌గా వర్గీకరించారు. Actually, it is not an endangered species, because it is growing in several districts across the Country. ముందు దా న్ని బ్యాన్ చేయండి. దీని వల్ల స్మగ్లర్స్‌కి అవకాశం వస్తున్నది. అదే బ్యాన్ లిఫ్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్ట్‌మెంటును ఎక్స్‌ట్రాక్ట్ చేసి what is the requirement in the world market అని, సంవత్సరానికి బాగా ఎదిగిన చెట్లనుండి ఐదు వేల నుంచి పది వేల టన్నులు ఎక్స్‌ట్రాక్ట్ చేస్తే స్మగ్లర్లకు అవకాశం తగ్గుతుంది. The State Government should put pressure on the Central Government and try to influence its policies towards red sandal. So that, the State Government can also extract the seized red sandal wood or fallen trees and then market it.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, మహిళా మంత్రి గారి ఇందులో 8,493 మంది స్మగ్లర్లు అని అన్నారు. ఒకరిద్దరు స్మగ్లర్లు తెలియకుండా ఉంటారు కానీ ఇంత మంది మాస్‌గా తెలియకుండా ఉంటే వీరు స్మగ్లర్లు ఎలా అవుతారు? అంటే మీ గ్రామంలో నివసించే మొత్తం జనాభా అడవిలోని ఎర్రచందనాన్ని కొట్టుకొస్తున్నారా?

మిస్టర్ చైర్మన్ : క్లారిఫికేషన్ అడుగుతున్నారా?

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అవును సార్.

MR. CHAIRMAN : Minister will give clarification.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రాగానే అందరికీ భయాందోళనలు మొదలయ్యాయి. అందరి వెన్నుపూసలో అలజడి ప్రారంభమై ఒక భయము, భక్తి ప్రారభమయింది. I am very much thankful to the Hon'ble Members, Leaders and also Press. ఎందుకంటే వీరందరూ ఈ ఇష్యూ గురించి ఒక ఫోకస్ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిన మాట వాస్తవమే. కానీ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు కావలసిన అన్ని చర్యలు తీసుకొని కట్టుదిట్టం చేశాం. అవసరమనుకుంటే అడవుల్లోకి వెళ్లి ఎన్‌కౌంటర్లు చేసిన సందర్భాలలో 8 మంది చనిపోయారు, అంతే కాకుండా 18000 టన్నుల ఎర్ర చందనాన్ని పట్టుకున్నారు. There is no doubt that there is smuggling of red sandal. అధికారులలో మంచి అధికారులుంటారు, తప్పుడు అధికారులుంటారు. అందరు అధికారులు తప్పులు చేస్తారనడం కరెక్ట్ కాదు. తప్పు చేసిన అధికారులను గుర్తించి దాదాపు 19 మందిని సస్పెండ్ చేశారు. గడచిన రెండు సంవత్సరాలలో 19 Officers are suspended and 8 Officers are dismissed from the service. తప్పు చేసిన అధికారులను అవసరమైతే జైలుకు కూడా పంపించే విధంగా చట్టం రూపొందించి వారికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించే రకంగా చేస్తున్నారు. దీన్ని రైల్వే చట్టం కన్నా కఠినంగా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు స్మగ్లర్ల నుండి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనాన్ని ఆక్షన్ వేస్తున్నాము. గౌరవ సభ్యులు రెడ్డప్ప రెడ్డి గారు చెప్పింది కూడా వాస్తవం. ఎర్రచందనం అంతరించిపోయే సంపదగా కేంద్ర ప్రభుత్వం రెప్రజెంట్ చేసి వరల్డ్ కమ్యూనిటీ, డబ్ల్యుటీఓలో సంతకం చేసి అది ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశం లేదని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కనుక రూల్‌ను మార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రూల్‌ను మార్పు చేయాల్సిన అవసరమున్నది. ఆ విధంగా చర్యలు చేపడుతున్నామని మీకు తెలియజేస్తున్నాం. పిడి చట్టం క్రింద అరెస్టు చేసి జైల్లో పెట్టిన స్మగ్లర్లను స్వాతంత్ర సమరయోధులుగా భావించి శ్రీ విజయానంద రెడ్డిగారు వెళ్లి చూసి వస్తున్నారు.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు కల్పించుకొని వాళ్ల బంధువులు మీ పార్టీలో చేరడానికి ప్రయత్నం చేస్తున్నారు, జాగ్రత్త అని వ్యాఖ్యానింగా, తప్పకుండా ప్రయత్నిసారు, ఎందుకంటే స్మగ్లర్లు, రౌడీలు ప్రభుత్వ ఆశ్రయం కోరడానికి ప్రయత్నిస్తా రని సమాధానమిచ్చారు )

కాబట్టి అటువంటి వారికి ఆశ్రయం కల్పించకుండా దూరంగా పట్టే శక్తియుక్తులు ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. వారిని దగ్గరికి తీసుకునే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఎర్రచందనం స్మగ్లర్లను అరికట్టడం గురించి గౌరవ సభ్యులు సూచించిన సూచనలను స్వీకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, మంత్రిగారు వచ్చిన తరువాత కొంత ప్రభావిత చర్యలు కనబడుతున్నాయి. మంత్రిగారు దేనికీ రాజీ అయ్యేవారు కాదు, కానీ ఇంకా కొంత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని మరికొంత కఠినంగా అమలు చేయడానికి మేమంతా సహకరిస్తాం. తిరుపతి చుట్టుప్రక్కల ఉన్న నేల ఎర్రచందనం ఎదుగుదలకు చాలా అనువైన భూమి కాబట్టి ఆ ప్రదేశంలో ఎర్రచందనం ఎక్కువగాలభిస్తుందనే ఉద్దేశంతొ స్మగ్లర్లు ఎక్కడి నుంచి ఎక్కువగా

చెట్లను నరికేస్తున్నారు. ఒక్క చెట్టును నరకడానికి వర్కరుకు సుమారు రూ.5000/- ఇస్తున్నారు. అందువల్ల వర్కరు చెట్టును నరకడానికి బుల్లెట్‌ను ఉపయోగించడానికి కూడా వెనుకాడటం లేదు. మా రాయలసీమ ప్రాంతానికి ప్రకృతి పరంగా బహుమతిగా వచ్చిన వరాలు ఒకటి బైరైటీస్, రెండవది ఎర్రచందనం. దీన్ని పరిరక్షించడానికి ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేయండి, దీనికి మేమంతా సహకరిస్తాం. అయితే సభ్యులు సతీష్ రెడ్డి ఇందులో రాజకీయ జోక్యం ఉండదని మమ్మల్ని ప్రొటెక్ట్ చేసే ప్రయత్నం చేశాడు. అధ్యక్షా, ఈ భారతదేశంలో రాజకీయ జోక్యం లేకుండా ఏపనీ జరుగదు. Most pliable Officers are posted there. పాత చరిత్ర వద్దు కానీ, ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు స్మగ్లింగ్‌ను అరికడతారని మేం భావిస్తున్నాం, అరికట్టే చర్యలకు మేం పూర్తిగా సహకరించే దానికి మేము సిద్ధంగా ఉన్నాం.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డిః అధ్యక్షా, సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు సహకరిస్తామని చెప్పినందుకు సంతోషిస్తున్నాను. చెక్ పోస్టుల దగ్గర మంచి అధికారులను నియమించడం జరుగుతుంది. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు తప్పనిసరిగా కఠినతరంగా చట్టాన్ని ఉక్కుపాదంతో అణగద్రొక్కే విధంగా చట్టం తీసుకొస్తాం, అందుకు మీతో కూడా చర్చించి మీ సహకారాన్ని తీసుకుంటాం.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం)ః అధ్యక్షా, ప్రభుత్వమే ఎర్రచందనం చెట్లను కట్‌చేసి ఆక్షన్ వేస్తే స్మగ్లింగ్‌కు అవకాశముండదు.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డిః అధ్యక్షా, సభ్యులు శ్రీ రెడ్డిప్పరెడ్డి గారు ఇదే విషయం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎర్రచందనాన్ని అంతరించిపోయే సంపదగా గుర్తించి వాటిని నరకొద్దని, ఎగుమతి చేయొద్దని చెప్పింది. కానీ రాష్ట్రప్రభుత్వం లైఫ్ పూర్తయిన చెట్లను నరికించి ఆక్షన్ వేయడానికి కేంద్రప్రభుత్వం వద్ద అనుమతి తీసుకోవలసిన అవసరమున్నది కాబట్టి ప్రభుత్వం దానికి కూడా తప్పనిసరిగా ప్రయత్నిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHARIAMAN: Now, the House is adjourned Tea Break for 15 minutes.

(Then, the House, adjourned for Tea Break at 11-49 a.m.)

****

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-22 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

## 2014-15 బడ్జెట్‌పై సాధారణ చర్చ, ఆర్థికశాఖామంత్రి ప్రత్యుత్తరం.

MR. CHAIRMAN: I will take-up discussion on Budget.

శ్రీ బి. చంగల్ రాయుడు : ట్రెజరీ బెంచెస్‌లో ఇంకా సభ్యులు ఎవరూ రాలేదు. మొదటి నుంచీ మీరు ఎడమ వైపునే ఎక్కువగా చూస్తూ ఉంటారు. It is an established fact, that left is best.

MR. CHAIRMAN: Discussion on Budget.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మొదటి నుంచి శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు పార్టీతో ప్రమేయం లేకుండా సభలో మంత్రులు హాజరు కావాలని పట్టు పట్టింది. ప్రస్తుతం కూడా అదే విధంగా పట్టు పడుతున్నారు. ఆ విషయంలో నేను ఆమెతో ఏకీభవిస్తాను. ప్రస్తుతం సభలో సభలో ఒక్క మంత్రి కూడా లేరు. కాబట్టి ఎవరైనా మంత్రి గారు వచ్చిన తరువాత సంభాషణ జరుగుతే బాగుంటుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): సభలో అధికార పక్షం వారు ఎవరూ ప్రాతినిధ్యం వహించడం లేదు.

శ్రీ బి. చంగల్ రాయుడు : సభలో సభ్యులు, మంత్రులు కూడా లేరు. ఇక్కడ మేము, ఎదురుగా పాత్రికేయులం మాత్రమే ఉన్నాం.

SRI RUDRARAJU PADMA RAJU: It is very unfortunate Sir, you have to take it to the notice of the Government Sir. Not even a single Member from the Ruling Party, not even a Minister is present.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ మెట్టు గోవింద రెడ్డి గారు సభలో ప్రవేశించగానే సభ్యులందరూ గోవిందా అని పిలిచారు)

MR. CHAIRMAN: (Addressing Sri N. Rajappa) Rajappa garu, you tell the Chief Minister, as a direction from the Chair, to ensure the presence of Whip or somebody in the House, so that he will be in touch with me. Because, nobody is there, whom I should contact? Somebody must be here to answer me. Nobody is there from the Treasury Benches. There must be some person to have a contact with me so as to sort out the problems and issues, so that he can carry the message to me and my message to you.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ సభకు అప్పుడప్పుడైనా రావాలి.

మిస్టర్ ఛైర్మన్ : ఎందుకంటే, విప్ పనులు, మిగిలి అన్ని పనులూ నేనూ, డిపార్టుమెంట్ మాత్రమే చేస్తున్నాం. I am collecting the names of the Speakers, participants, subjects, etc. ఒక బాధ్యత గల అధికారి ప్రభుత్వం తరపున ఉంటే, then it will be easy for the Department.

శ్రీ యస్. చినరాజప్ప ః తప్పకుండా మాట్లాడి, చర్యలు తీసుకుంటాం సార్.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, ఈ కొత్త రాష్ట్రంలో 2014-15 బడ్జెట్ మీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కొత్త రాష్ట్రంలో కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి మా జిల్లావాసులైన సీనియర్ రాజకీయ వేత్త అయిన ఆర్థిక మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంలో కొంత మంది ప్రతి పక్ష సభ్యులు మైకులు సరిగా పనిచేయక పోవడాన్ని గురించి ఛైర్మన్ గారి దృష్టికి తెచ్చారు. దానిపై ఛైర్మన్‌గారు లెజిస్లేచర్ అధికారులకు తగు సూచన చేశారు. )

మ 12.30

ముఖ్యంగా నేను మూడే మూడు విషయాల మీద మాట్లాడతాను. ఏ ప్రభుత్వం చెప్పినా మహిళా సంఘాలను బలోపేతం చేశామనీ, మహిళా సంఘాల ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, ప్రోత్సాహబలాన్ని అందిస్తున్నామని చెప్పడం జరుగుతోంది. ఈరోజు ఈ బడ్జెట్‌లో మహిళలకు ప్రత్యేకంగా కేటాయింపులేవీ చేయలేదని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. గ్రామీణాభివృద్ధి, అంగన్‌వాడీ, పెన్షన్స్, రుణాలు సకాలంలో చెల్లిస్తున్న స్వయం సహాయక బృందాలకు గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సంస్థ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలే సభ్యులుగా గల 6.56 లక్షల స్వయం సహాయక బృందాల్లో మొత్తం 70 లక్షల స్వయం సహాయక సభ్యులున్నారు. వీరు పొదుపు చేసుకున్నది రు3,064 కోట్లుకాగా, కార్పస్‌గా జమ చేసుకున్నది రు.4,025 కోట్లు కాగా ఒక్కొక్క బృందానికీ లక్ష రూపాయలు మించకుండా సరికొత్త పెట్టుబడి సమకూర్చడం ద్వారా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పడం జరిగింది.

మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం కింద పల్లెలోనూ పట్టణాల్లోనూ ఉన్న పేదవారికి గతంలో వంద రోజుల పని కల్పించడమని పెట్టారు. 100 రోజులు పూర్తయిన కుటుంబాలకి ఇంక పని ఉండదు. 100 రోజుల తరువాత చాలామందికి పనిలేక వలస వెళ్ళడం, వాళ్ళ పరిస్థితి మళ్ళీ మామూలు స్థితికి రావడం జరుగుతోంది. కనుక 100 రోజుల పని విధానాన్ని తీసేసి ఈ ఉపాధి హామీ పథకం ఎన్నాళ్ళయితే ఉంటుందో అన్నాళ్ళు కూడా ఆ పేద ప్రజలకు నిరంతరం పని కల్పించే విధంగా కృషి చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అంతేకాదు, ఎక్కువ మంది పేదవారికి సాగుభూములు లేక కొండ పోడు భూములలో మొక్కలు వేసుకుని పెంచుకుంటారు. ఇప్పుడు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కొండ పోడు భూముల సాగుకు అనుమతి లేదని కొత్తగా పెట్టడం జరిగింది. అది పేద ప్రజలకి చాలా బాధాకరమైన విషయం. ఆ భూముల సాగు తీసేస్తే స్వయంగా వీరు కష్టపడి డబ్బులు సమకూర్చుకుని పనిచేసే విధంగా పేద ప్రజలు లేరనీ కనుక దయచేసి ఈ సాగుకు కూడా ఉపాధి హామీలో పెట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే ఉపాధిహామీ

పథకానికి బయట ఉన్న వ్యక్తులు ఎవరైతే పనికి అర్హత కలిగి ఉంటారో వారికి మళ్ళీ పని కల్పించాలంటే మళ్ళీ వాళ్ళు ఒక పదిమంది గ్రూపు అయితేనే అర్హత కల్పిస్తారనీ లేకపోతే అవకాశం లేదనే కొత్త నిబంధనను చేశారు. దయచేసి ఎవరైతే బయట ఉంటారో వాళ్ళని తక్షణమే ఈ గ్రూపులో చేర్చేలాగానూ, పాత గ్రూపులలో పెట్టుకునే విధంగాను చేయాలని మీద్వారా మనవి చేస్తున్నాను. ఎక్కడ మీటింగ్ అయినా, సహాయం చేయాలన్నా మా మహిళా సంఘాలలోని మహిళలంతా కలిసి దేనికీ ఆశపడకుండా ప్రతీ కార్యక్రమంలోకూడా పాలు పంచుకుంటున్నారనేది నిన్న సభలో సోదరులు చెప్పారు. దేనికైనా వస్తాము. ఏదైనా చెయ్యగలమని మేము నిరూపించుకున్నాము. కనుక దయచేసి మహిళలకు కావలసిన అవసరాలపై ప్రత్యేక బడ్జెట్ పెడితే మంచిదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1999 సంవత్సరంలో నాకు 15వ సంవత్సరమైనా 18వ సంవత్సరమని చెప్పి నా ద్వారా ఒక గ్రూపును ఏర్పాటు చేసుకుని బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకోవడం జరిగింది. ఎందుకంటే అప్పడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారి మాట నాకు ప్రోత్సాహాన్నిచ్చింది. మహిళలందరికీ కూడా తాను అండగా ఉంటాననీ, వాళ్ళ ఆత్మరక్షణకి అన్ని సదుపాయాలను కల్పిస్తానని వారు చెప్పడం జరిగింది. అప్పుడు మహిళలంతా ఆయన్ని దేవుడిగా అనుకున్నారు. ఇప్పుడు కూడా అలాగే అనుకుంటున్నారు.

మా సోదరులు మాటి మాటికి మా ప్రభుత్వం వచ్చి 80 రోజులై అయ్యింది, రెండు నెలలే అవుతుందని చెప్తున్నారు. మొన్న ఆ మధ్య ఒకే ఒక్కడు అని సినిమా వచ్చింది. అందులోని ఒక పాత్ర ఒక్కరోజే ముఖ్యమంత్రిగా ఉండి చాలా పనులే చేయడం జరిగింది. అదే విధంగా మన ముఖ్యమంత్రిగారు ఎనభై రోజులు తీసుకోరు. ఒక్క రోజులోనే ఈ రాష్ట్ర మహిళలందరూ వారిని ముఖ్యమంత్రిగా చూడాలని మంచి అవకాశమిచ్చారు. రాబోయే కాలంలో కూడా వారే ముఖ్యమంత్రిగా ఉంటారు. ఎందుకంటే ఆయన చెప్పినట్లు చేస్తారని మాకు నమ్మకముంది. అయినా ఇప్పుడు మహిళలకున్న బాధ ఒక్కటే. మా తరఫునుండి నువ్వున్నావు కాబట్టి మహిళలకు ఒక ప్రత్యేక బడ్జెట్ పెట్టేలాగా చెయ్యాలని ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ప్రతి జిల్లా నుండి మహిళలు ఫోన్లు చేసి అడుగుతున్నారు. మొదటగా డ్వాక్రా సంఘాలను బంగ్లాదేశ్‌లో మొదలుపెట్టారని గౌరవ సభ్యులు చంగల్‌రాయుడుగారు చెప్పారు. మన రాష్ట్రంలో మహిళా సంఘాలు పెట్టి 20 సంవత్సరాలవుతోంది. అయితే ఇప్పటికీ కూడా అందరూ అనుకునేది మన దేశంలో అతి తక్కువ కాలంలో మొదలుపెట్టిన ఈ మహిళా సంఘాలు ఈరోజు ఎక్కువ ప్రతిఫలాన్ని పొందారనే ఆలోచన ఉంది. ఇంకా వీటిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మేము సంఘాలుగా మొదలుపెట్టిన తరువాత చాలా కార్యక్రమాలు చేశాము. ఇప్పుడు మన రాష్ట్రంలో 200 టీములు మ్యాక్స్ చట్టం మీద పనిచేస్తున్నాయి. సి.ఆర్.పిలుగా పనిచేయడానికి వాళ్ళ వద్ద డబ్బులు లేవు కనుక కొన్ని రోజులే పనిచేసి ఆగిపోయారు. ఎక్కడికైనా వెళ్ళి చెప్పాలంటే వాళ్ళకి ఛార్జీలు లేవు, రిసోర్స్ ఫీజులులేవు. మన రాష్ట్రం నుంచి మహిళలు హిందీ నేర్చుకుని ఇతర రాష్ట్రాలకు సి.ఆర్.పిలుగా కూడా వెళ్తున్నారు. వారికి ఎలాంటి వేతనం లేదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వెళ్ళాలని కోరుతున్నాను.

మ.12.40

దయచేసి ఇప్పుడు సమయం దొరికింది, పేద నిరుపేద కుటుంబాలలోని యువతీ యువకులు నిరుద్యోగులు. వారు చదువుకుని పట్నంలో ఉండే పక్షంలో రాజీవ్‌యువ కిరణాలు ద్వారా కొన్ని ట్రైనింగ్‌లు ఇచ్చి, వారికి తప్పనిసరిగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దయచేసి వారికి మంచి, మంచి కంపెనీలు మన రాష్ట్రంలో కూడా ఉన్నాయి. మన ప్రభుత్వం వారికి SERP ద్వారా ఉద్యోగాలు కల్పిస్తే అవి తప్పనిసరిగా అమలవుతాయని తమ ద్వారా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వంలో దాదాపు 1100 మండల మహిళా సమైక్యాలను మంజూరు చేశారు. అవి ఇప్పటివరకూ ఎక్కడా పూర్తి కాలేదు. అంటే, మండల మహిళా సమైక్య కార్యాలయాలు ఉన్నట్లయితే, వాటిల్లో సమావేశాలను ఏర్పాటు చేయడానికి, ఇతర కార్యక్రమాలను అమలుచేసుకోవడానికి బాగుంటాయని అప్పట్లోనే వాటికి సుమారు రూ.5,00,000ల నిధులను మంజూరు చేయడం జరిగింది. కానీ, ఆ నిధులు సరిపోక, అవి ఆగిపోవడం జరిగింది. ప్రస్తుతం మన గౌరవ ముఖ్యమంత్రిగారి వద్దకు ఈ విషయం తీసుకువెళ్ళి, తక్షణమే ఆ కార్యాలయాలు ఏవిధంగా ఉన్నాయి, అసలు వాటిని ఏర్పాటు చేశారా, లేదా అనే విషయాలను పరిశీలించి, తిరిగి వాటిని ప్రస్తుత బడ్జెట్ ద్వారా పూర్తి చేస్తారని మనవి చేసుకుంటున్నాను. గతంలో రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు ఎక్కువ జిల్లాలు ఉండేవి. కానీ, ప్రస్తుతం మనకు కేవలం 13 జిల్లాలు మాత్రమే ఉన్నాయి. అయినప్పటికీ, 13 జిల్లాలలో మహిళల కొరకు 13 జిల్లా సమైక్య కార్యాలయాలను కూడా ఏర్పాటు చేస్తే బావుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే, జిల్లా సమైఖ్య లీడర్లు ఎక్కడ ఉండాలో కూడా తెలియని దుస్థితిలో ఈరోజు ఉన్నారు. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఈ విషయాన్ని ఆలోచన చేసి, ఇవి అవసరం కాబట్టి, వెంటనే ఈ అవసరానికి తగినట్లుగా తక్షణమే అమలుచేయాలని కోరుకుంటూ నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముందుగా ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నవ్యాంధ్రప్రదేశ్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే, వారు ఈ బడ్జెట్‌లో చేసిన వాగ్దానాలన్నీ నిలుపుకోవాలని నేను ఆశిస్తున్నాను. బడ్జెట్ అంటేనే అది ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల ప్రకటన. బడ్జెట్‌లో చెప్పిన కార్యక్రమాలు, చేసిన విధానాల ప్రకటనలు ఆచరణలోకి వస్తాయని నేను భావిస్తున్నాను. అయితే, ఆ ఉపన్యాసంలోనే మొట్టమొదటగా న్యాయబద్ధమైన, మానవీయమైన, గతిశీల సమాజం మా లక్ష్యం అని ప్రభుత్వం చెప్పింది. నిజానికి ఒక న్యాయబద్ధమైన, మానవీయ గతిశీలమైన సమాజం, ఒక విజ్ఞాన సమాజం, లేకుంటే ఒక స్వర్ణాంధ్రప్రదేశ్ ఈ రకంగా విశేషణాలుగా కాకుండా, నిజంగా అటువైపు కొన్ని అడుగులు వేసినా కూడా మేమందరం ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తాము. స్థూల సంతోష సూచిక, గ్రాస్ హ్యాపినెస్ ఇండెక్సు గురించి కూడా మాట్లాడారు. ఇవన్నీ కూడా ప్రవచనాల వరకూ బావున్నాయి. కానీ, అమలులో ఏరకంగా ఉంటుందనేది చూడాలి. సమస్యలు, సవాళ్ళ గురించి కూడా మాట్లాడారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉంటున్న అతి ముఖ్యమైన సమస్య, లేదా అతి ముఖ్యమైన సవాలు ప్రభుత్వం ముందర ఏమి ఉంటుందని నేను అనుకుంటున్నానంటే, ఉన్న వ్యవస్థలను సరిగ్గా నడపడమనేది అన్నింటికంటే అతి పెద్ద సవాలు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలను సక్రమంగా నడపడం. అలాగే, ప్రస్తుతం ఉన్న ఆసుపత్రులను సక్రమంగా నడపడం, సబ్‌సెంటర్లను సజావుగా నడిపేటట్లు చూడడం, అలాగే అంగన్‌వాడీ

సెంటర్లను సక్రమంగా పనిచేసేట్లు చూడడం, ప్రస్తుతం ఉన్న కార్యాలయాలలో మంచి సేవలను అందివ్వడం. ఈరకంగా ప్రస్తుతం మనకున్న వ్యవస్థలను సరిగ్గా నడుపుకోవడమనేది ఈ రోజూ మన ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాలుగా నేను భావిస్తున్నాను. కాబట్టి, వారు సమస్యలు, సవాళ్ళ గురించి మాట్లాడారు. భవిష్యత్తులో ప్రభుత్వం వీటి గురించి ఏం చేయాలనేది కూడా ఆలోచించాలి. అంతేగాకుండా, క్రొత్త పథకాలు, క్రొత్త కార్యక్రమాలను ప్రకటించారు కానీ, ప్రస్తుతం ఉన్న వాటిని నిలుపుకోవడం ఎట్లా, ఉన్నవాటి సర్వీసులను ఏ విధంగా మెరుగుపరచాలనేది ఒక కీలకమైన సమస్య, అదే పెద్ద సవాల్ అని నేను భావిస్తున్నాను. అయితే, ఈ కార్యక్రమాలను బెటర్‌గా నడుపుకోవడం ఎలా అనేదానికి సంబంధించి ఇందులో కొన్ని మాటలు వాడారు. ఉదాహరణకు సెకండ్ జెనరేషన్ రిఫార్మ్స్ గురించి, ఆర్థిక సంస్కరణల గురించి చాలా ప్రశంసనీయంగా మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చిట్టచివరికి ప్రపంచాన్ని ఏ విధమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయో అందరికీ తెలుసు. కాబట్టి, మళ్ళా సంక్షోభం గురించి మాట్లాడడం అంటే, వాటి గురించి గుణపాఠాలు నేర్చుకుని, సంస్కరణల గురించి మాట్లాడడమా? లేకపోతే యథాతథంగా అంతకుముందు సంస్కరణలు ఏవైతే ఉన్నాయో, వాటి గురించి మాట్లాడడమా అనేదానిగురించి ప్రభుత్వం చెప్పాలి. తమకు మొదట్లోనే నేను మనవిచేసుకున్నదేమిటంటే, ప్రభుత్వం మంచి కార్యక్రమాలను అమలుచేస్తే, మేము తప్పకుండా మద్దతు తెలియజేస్తామని చెప్పాను. అలాగే, వీటిల్లో కూడా కొన్ని మంచివి ఉన్నాయి. ఉదాహరణకు జిల్లా అభివృద్ధి ప్రణాళిక గురించి ప్రభుత్వం మాట్లాడింది. అందులో బెటర్ సర్వీస్ డెలివరీ కోసం మేము పెడతాము, వికేంద్రీకరణ చేస్తామని ఆ ప్రణాళికలో చెప్పారు. నిజంగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు కేరళను తీసుకుంటే, గ్రాస్‌రూట్ లెవల్ నుండి పదేళ్ల ముందే కేరళ ప్రభుత్వం ఒక సోషల్ ఎక్సర్‌సైజ్ చేసింది. అటువంటి సోషల్ ఎక్సర్‌సైజ్‌తో జిల్లాలకు అభివృద్ధి ప్రణాళికలతో వాస్తవ రూపం ఇస్తే వాటితో చాలా ఉపయోగం ఉంటుంది. అభివృద్ధి ప్రణాళికలను రాజకీయ నాయకులకో, అధికారులకో వదిలివేయడం కాకుండా నిధులు–విధులను క్రింది స్థాయి వరకు అప్పగించాలి. అప్పుడే అది ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ప్రతి జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సంఘాలతో సలహా కమిటీని గానీ, నిఘా కమిటీని గాని పెట్టడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి నా సూచన చేస్తున్నాను. యువత గురించి కూడా మూడు అంశాల గురించి చెప్పారు. నైపుణ్యాల కల్పనకు మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని, ప్రతి కుటుంబానికి ఉపాధి మరియు నిరుద్యోగ భృతి ఇస్తుందని యువత గురించి ప్రభుత్వం వారు మూడు అంశాలు చెప్పారు. నిరుద్యోగుల పరిస్థితి చూస్తే, నిజానికి రాయసీమ ప్రాంతంలోని వెనుకబడినటువంటి ప్రాంతాల్లో ఉద్యోగాలు లేక, ఏమి చేయాలో తెలియక వలసలు పోవడమే కాకుండా దిక్కుతోచని పరిస్థితుల్లో చాలామంది ఉన్నారు. రోజూ నిరుద్యోగులు పదుల సంఖ్యలో వచ్చి ఏదో ఒక ఉద్యోగం మాకు ఇప్పించండని మొరపెట్టుకుంటున్నారు. కాబట్టి, నిరుద్యోగం అనేది చాలా పెద్ద profound issue. కాబట్టి, దీనిని ఏరకంగా పరిష్కారం చేస్తారనేది ప్రభుత్వం చెప్పాలి. అసలైతే Happiness Index గురించి ప్రభుత్వం మాట్లాడింది. Happiness Index అంటే ఏమిటి సార్. సంతోషమంటే వారికి ఉద్యోగం ఉంటే సంతోషం ఉంటుంది. ఉపాధి ఉండి, వారికి కొంత ఆదాయం వస్తే సంతోషం ఉంటుంది. సంతోషం ఏమీ లేకుండా Happiness Index అంటే ఎలా అవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః తృప్తి ఉండాలి.

డా. ఎం. గేయానంద్ ః ఆకలి వేస్తున్నప్పుడు అన్నం దొరికితే తృప్తి ఉంటుంది.

శ్రీ బి. చంగల్ రాయుడు ః నలభై వేల మంది అనంతపురం జిల్లా నుండి కోడూరు చుట్టుప్రక్కల వచ్చి కూలీలుగా పని చేసుకుంటున్నారు. That is quite common for them.

డా. ఎం. గేయానంద్ ః నిరుద్యోగం–ఉపాధి కల్పన గురించి చెప్పదలచుకున్నాను. బడ్జెట్ అంటే పాలసీలో ప్రకటన కాబట్టి, పాలసీల్లో ఈవిషయాన్ని ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎంప్లాయిమెంట్‌లో diversification అవసరం. ఇప్పుడు diversification ఏముంది సార్. ఆ diversification కూడా manufacturing రంగం అనేది కీలకంగా ఉండాలి. manufacturing రంగం ఉండి, దాని చుట్టూ diversification జరగాలి. formalization of employment జరగాలి. ఇప్పుడు ఉండేదంతా ఎంత informal employment sir, formalization of employment జరగాలి. అలాగే employment structureలో కూడా మార్పులు జరగాలి. ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. ఇది ఉపయోగం లేదు. వ్యవసాయం నుండి ఇతర రంగాలకు మళ్లించకుండా వ్యవసాయం మీద ఉన్న stress తగ్గదూ, ఇతర రంగాలకు ఉపయోగం జరగదు. కాబట్టి ఈ మూడు అంశాలను ఏరకంగా పాలసీలోకి తీసుకురావాలనేది ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. నిజానికి స్కిల్ డెవలప్‌మెంట్ గురించి కూడా బడ్జెట్‌లో మాట్లాడారు.

మ.12.50

ఎన్ని స్కిల్స్ ఉన్నాయి సార్. ప్రపంచంలో 3000 స్కిల్స్ ఉంటే, మన భారత దేశంలో 300 మాత్రమే ఉన్నాయి. అంటే స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఎంత స్కోపున్నది. ప్రతి చిన్న పనిని నైపుణ్యంగా, ప్రతిభావంతంగా, ఎఫెక్టివ్‌గా చేసే వాళ్లని చేసుకోవాలి. అటువంటి పెద్ద సమస్య ఈ రోజు ఉంది కాబట్టి, అటువంటి స్కిల్ డెవలప్‌మెంట్ గురించి ప్రభుత్వం వారి పాలసీలో ఏం చేస్తారో, ఊరికే చెప్పడం కాకుండా పాలసీ ఇంప్లికేషన్ ఏమిటనేది చెప్పాలి. అట్లాగే, నేను ప్రభుత్వాన్ని వాళ్లేమన్నారంటే, సంక్షేమ హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మారుస్తామని చెప్పి బడ్జెట్ ప్రసంగంలో ఉంది. సంక్షేమ హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మారిస్తే, చాలా ఉపయోగం ఉంది. అది ఈ సంవత్సరమే ఆచరణలోకి తీసుకురావాలని కోరుతున్నాను. అయితే, ఇప్పుడున్న హాస్టల్స్ పరిస్థితి ఏమిటనేది గమనించాలి. ఇప్పుడున్న హాస్టల్స్‌లో వాటర్ లేదు, టాయ్‌లెట్స్ లేవు. శానిటేషన్ ఉండదు, ప్రొటెక్షన్ ఉండదు. కాబట్టి, ఇటువంటి హాస్టల్స్ కాకుండా, ఇప్పుడున్న హాస్టల్స్‌లో వసతుల్ని మెరుగుపరుస్తూనే కొత్తగా పెట్టే హాస్టల్స్‌లో తప్పనిసరిగా మంచి హాస్టల్స్ ఉండేటట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా ఇంకో వాగ్దానం కూడా ఇందులో చేశారు. అదేమంటే – ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బాలబాలికలకు హాస్టల్ వసతి కల్పిస్తామని చెప్పారు. డిగ్రీ కాలేజీల్లో ఉన్నత విద్య చదువుకునే వాళ్లకు హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. చాలా అవసరమిది. అనంతపురంలో వేలాదిమంది విద్యార్థులు డిగ్రీ చదువుతున్న వాళ్లు, ఇంటర్ చదువుతున్న వాళ్లు, ప్రొఫెషనల్ కోర్సులైన ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ఇలా చదువుతున్న వాళ్లు వందలాది మంది వేలాది మంది మాకు హాస్టల్ సీట్లు కావాలని అడిగితే హాస్టళ్లు లేవు. కారణమేమంటే, ఇటువంటి జిల్లాల్లో ఎక్కడైతే వసతి ఉందో, అక్కడ నియోజకవర్గానికి ఒక్క హాస్టల్ కాదు. అవసరమైతే రెండో, మూడో పెట్టాల్సిందిగా కోరుతున్నాను. ఇదే సందర్భంలో మినిస్టర్ గారున్నారు కాబట్టి, వారి దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. అదేమంటే – అనంతపురం ఆర్ట్స్

కాలేజీలో గర్ల్స్ హాస్టల్ కట్టారు. అది కట్టారు గానీ, అక్కడ టాయ్‌లెట్స్ లేవు. ఏం చేయాలి. అదింకా ప్రారంభం కావాలి. దయచేసి, దానికేం చేయాలన్నది ప్రభుత్వం ఆలోచించి వెంటనే దానికి అవసరమైన ఏర్పాట్లు వారు చేయగలరా అనేది ఆలోచించి నిర్ణయం చేయాల్సిందిగా కోరుతున్నాను. టాయ్‌లెట్లకు సంబంధించి బడ్జెట్ ప్రసంగంలో ఒక మాటుంది. వ్యక్తిగత గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ పాఠశాలలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రకమైన ఉపకారం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. అయితే, తక్షణం దాన్ని అమలుచేయాలి. ఇప్పుడు పాఠశాలల్లో మరుగుదొడ్డు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? నీళ్లు ఉండవు. లేదా వాటికి తలుపులుండవు. శుభ్రం చేయడానికి అక్కడెవరూ ఉండరు. అటువంటి మరుగుదొడ్ల వల్ల కాంట్రాక్టర్లకు ఉపయోగం ఉంటుందేమో గానీ, నిజంగా పాఠశాలకు వచ్చిన ఉపయోగమేమీ లేదు. కాబట్టి, నేను వారిని కోరేదేమంటే వీటన్నింటికీ మేము మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని మీరు ప్రకటించారు. కానీ, ఇప్పుడు స్కూల్స్‌లో ఉంటోన్న టాయ్‌లెట్లన్నింటినీ ఎఫెక్టివ్‌గా ఫంక్షనింగ్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇంకో విషయం. ప్రభుత్వాన్ని అభినందించాలి సార్. వాటర్ గ్రిడ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. మా ప్రాంతంలో త్రాగునీటికి చాలా కష్టం సార్. కాబట్టి, వాటర్ గ్రిడ్ లాంటివి వచ్చి, మా ప్రాంతంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందంటే, చాలా సంతోషపడతారు సార్. కాబట్టి, వాటర్ గ్రిడ్‌కు సంబంధించి తక్షణం ప్రయారిటీ ఇచ్చి చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయితే, వాటర్ గ్రిడ్ చేసేవరకు వెయిట్ చేయకుండా, మధ్యాహ్న భోజన పథకానికి నీళ్లు లేవు. కాబట్టి, వెంటనే మధ్యాహ్న భోజన పథకానికి కావాల్సిన నీళ్లని తక్షణం చర్యలు తీసుకోవాలి. వాటర్ గ్రిడ్ వరకు వెయిట్ చేయాల్సిన అవసరం లేదు. ఈ విషయాలన్నీ కూడా నేను రెయిజ్ చేసినవే కావు. ఇంతకుముందున్న టిడిపి మిత్రులు వాళ్లందరూ కూడా రెయిజ్ చేసిన విషయాలే. కాబట్టి, ఇప్పుడు వాళ్లు అధికార పక్షంలో ఉన్నారు కాబట్టి, దీనిపట్ల సెన్సిబుల్‌గా సెన్సిటివ్‌గా ఉండి, రెస్పాన్సిబుల్‌గా ఉంటారని, తక్షణం ఈ సమస్యల్ని వాళ్ల బడ్జెట్ ప్రకటనలోనే చెప్పారు కాబట్టి, ప్రయత్నించారు కాబట్టి ఈ సంవత్సరమే అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా నేను రెండు, మూడు హెచ్చరికలు చేయదల్చుకున్నాను. ఈ బడ్జెట్లో చెప్పిన కొన్ని పాలసీల వల్ల ఎటువంటి ఇంప్లికేషన్స్ ఉంటాయి అనేది. ఒకటేమంటే, రెండు రూపాయలకు 20 లీటర్ల నీళ్లిస్తామని చెప్పారు. దాంట్లో కార్పోరేట్ సంస్థల్ని ఇన్‌వాల్వ్ చేస్తామని చెప్పారు. నా భయమేమంటే, భవిష్యత్తులో వాటర్ ప్రైవేటైజేషన్‌కు గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది. వాటర్‌కు ఇప్పుడు యాక్సెస్ ఉంది. బాటిల్స్‌లో కొనుక్కున్నా కూడా ఇప్పటికే అది ఒక పబ్లిక్ ప్రాపర్టీగానే ఉంది. రేప్పొద్దున వాటర్ ప్రైవేటైజేషన్‌కు ఇటువంటి చర్యలు దారితీస్తాయి. కాబట్టి, మీరు ఒక వేళ చేయండి. కానీ, దీనికి కౌంటర్ బ్యాలెన్స్‌గా ఉండేట్టుగా మున్సిపాలిటీల్లో చక్కటి త్రాగే నీళ్లు అందించండి. మున్సిపాలిటీలు ఉండేదెందుకు? త్రాగడానికి నీళ్లు ఇవ్వడానికే కదా. ఆ మున్సిపాలిటీలను స్ట్రెంగ్తెన్ చేయండి. అటువంటి చర్యలను కౌంటర్ చేయకుండా, దీని ఒక్క దాని మీదే ఆధారపడితే, నీళ్ల యొక్క ప్రైవేటీకరణ భవిష్యత్తులో జరుగుతుంది. దీన్ని జరక్కుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. అట్లాగే, ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి కూడా మాట్లాడారు. సార్, ఫీజు రీఇంబర్స్‌మెంట్, తరువాత పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ చేయండి. దానికేం పూర్వపు ప్రభుత్వం చేసే ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ని మేం కూడా చేస్తామని చెప్పారు. సంతోషం. కానీ, డిగ్రీ కాలేజీలు ఏమౌతున్నాయి. డిగ్రీ కాలేజీలు ఏమౌతున్నాయంటే చిట్టచివరికి దాంట్లో స్టూడెంట్స్ చేరడానికి లేని పరిస్థితి ఏర్పడుతోంది. ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడుతోందంటే, వాళ్లందరూ ప్రైవేటు కళాశాలల్లో చేరుతున్నారు. ప్రైవేటు కాలేజీల్లో చేరడానికి కారణం అక్కడ విద్య బాగుందని కాదు.

అక్కడ మీరు చేరండి, స్కాలర్‌షిప్పులు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ తెచ్చుకుని మీకు అంతో, ఇంతో వెనక్కిస్తామని చెప్పడం వల్ల ఆ విద్యార్థులందర్నీ ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసి ప్రైవేటు కాలేజీల్లో చేర్చుకుంటున్నారు. కాబట్టి, ఈ ఫీజు రీఇంబర్స్‌మెంట్ లేకుంటే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల్లో ఉంటోన్న ఇటువంటి అనేక విషయాలన్ని రెవ్యూ చేయకుండా మీరిస్తామని అంటే అర్థమేమంటే గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలు వేరు కొలాప్స్ చేయడమే. కాబట్టి, దాని గురించి తప్పనిసరిగా ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అదే సందర్భంలో డిగ్రీ కాలేజీ పరీక్షలు జంబ్లింగ్‌లో జరగాలి. అలా చేయకుండా జరపడం వల్ల చిట్టచివరికి ప్రైవేటు కళాశాలల్లో పెద్ద ఎత్తున కాపీయింగ్‌కు ప్రోత్సహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను మూతపడేటట్టు చేస్తున్నారు. మీరు ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు, ఇటువంటి చర్యలను అరికట్టి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలను ఎట్లా నిలపాలనేది మీరు ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ట్రైబల్ వెల్ఫేర్ గురించి కూడా బడ్జెట్లో చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్‌కు ఏం చెప్పారు? అందులో మేం పెట్టే ఖర్చులో 47 శాతం ఎడ్యుకేషన్‌కే మేం ఖర్చుపెడతామని చెప్పారు. అంటే అర్థమేమిటి? మిగతా అన్ని పరిస్థితులు బాగున్నాయి. ఎడ్యుకేషన్ ఒక్కటిస్తే, సరిపోతుందనా దీనిర్థం. చాలా కీలకమైన సమస్యలు. మిగిలిన అవసరాలున్నాయి. ఉపాధి ఒక ముఖ్యమైన సమస్య వాళ్లకు. అదేవిధంగా న్యూట్రిషన్ ఒక ముఖ్యమైన సమస్య వాళ్లకు. కాబట్టి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యమైనది. హెల్త్ కూడా ఒక ముఖ్యమైన సమస్య. కాబట్టి, మిగతా ముప్పై శాతంలో ఇవన్నీ ఖర్చుపెడతామంటే నిజానికి గిరిజనులకు అన్యాయం చేయడమే. ఇటువంటి రాంగ్ ఎక్స్‌పెండిచర్‌ని ఎందుకు పెట్టుకుంటారని అడుగుతున్నాను. పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమం కోసం ఖర్చు పెట్టండి. ఖర్చు పెట్టే దాంట్లో విద్యకు కూడా అవసరమైనంతగా ఖర్చుపెట్టండి. కానీ, ఉన్నదంతా విద్యకే మేం ఖర్చుపెడతాం, ఇదే గొప్ప విషయం అనంటే అది అన్యాయం. గృహ నిర్మాణం గురించి.. సార్, ఇంకొక్క 5 నిమిషాలు. గృహ నిర్మాణం కోసం 808 కోట్లు కేటాయించారు. ఎంతో అవసరమౌతుంది. దాదాపు 12 లక్షల ఇళ్లు గత నాలుగైదేళ్లుగా ప్రారంభించినవి, సగం పూర్తయినవి, లేదంటే వాగ్దానం చేసి మీకు కట్టిస్తామన్నవి 12 లక్షల ఇళ్లున్నాయి. ఈ 12 లక్షల ఇళ్లకు 3000 కోట్ల రూపాయలు కనీసం కావాలి. 800 కోట్లు మీరిచ్చారు. ఏమౌతుంది? ఎట్లా మీరు గుడిసెల్లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తామంటున్నారు. బడ్జెట్‌లో ఈ రకమైన కేటాయింపులు చేస్తే ఇది ఎట్లా సాధ్యమౌతుంది? అయితే, ఇంకొకటి కూడా చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలకు ఒకటిన్నర లక్ష రూపాయలిస్తామన్నారు. మంచిదే కానీ..

శ్రీ బి. చంగల్ రాయుడుః బీసీలకు లేదండీ?

డా. ఎం. గేయానంద్ః కానీ, మీరు రూ.800 కోట్లిస్తే, ఇవన్నీ ఎట్లా సాధ్యమౌతుంది. కానీ, రూ.800 కోట్లు కూడా మంత్రులున్నారు వాటి మీద ఆలోచన చేయాలి. రూ.500 కోట్లు కేవలం పాత బకాయిలు చెల్లించడానికే సార్. మహా అంటే రూ.300 కోట్లతో మీరేం చేస్తారు. చివరికి ఈ బడ్జెట్ ఇంప్లికేషన్ ఏమయ్యిందంటే, ఈ రోజు హౌసింగ్ డిపార్టుమెంట్లో పనిచేస్తున్న 2500 మంది ఉద్యోగులకు ఇవాళ స్వస్తి చెప్పారు. మీరిళ్లకు పోండని చెప్పారు. ఒకపక్క మీరేం చెబుతున్నారు? కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వాళ్లందరికీ మేము రెగ్యులరైజ్ చేస్తామని చెబుతున్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తామంటున్నారు. కానీ, ఇంకో వైపు ఏం చేస్తామంటున్నారు? వాళ్లు పదేళ్లుగా పనిచేస్తున్నారు. ఆ పదేళ్లుగా పనిచేస్తున్న వాళ్లని ఇళ్లకు పంపిస్తున్నారు. అంటే బడ్జెట్ ఇంప్లికేషన్ ఇట్లా ఉంటే, గవర్నమెంట్ దీన్ని పెద్ద బడ్జెట్టు, చాలా మంచి బడ్జెట్టు లక్ష కోట్ల బడ్జెట్టును మేం ప్రతిపాదించామని చెబితే ఏం ఉపయోగం?

మ.1.00

సార్, రెండు మూడు విషయాలను చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పిపిపి)ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు. By all implications P.P.P. model is a failure. పిపిపి ఇంప్లికేషన్‌లో చాలా లోపాలున్నాయని తెలిసింది. It's a failure. అందులో పెద్ద ఎత్తున అవినీతి ఉన్నది, ప్రజలకు యాక్సెస్ లేకుండా పోతున్నదని అనేక అధ్యయన నివేదికలు వచ్చాయి. ఈ పరిస్థితులలో నవ్యాంధ్రప్రదేశ్‌లో పిపిపి పద్ధతిలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామంటే ఎలా? గతంలో జరిగినవాటిని అధ్యయనం చేసి వాటినుండి పాఠాలను గ్రహించాలని కోరుతున్నాను. సౌరవిద్యుత్తు, పవన విద్యుత్తు గురించి బడ్జెట్‌లో మాట్లాడారు. అది మా రాయలసీమకు పెద్ద ప్రమాదం. అనంతపురం జిల్లాకు కరెంటు వస్తుంది సంతోషమే. కానీ, వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా తీసుకువచ్చినప్పటికీ మా జిల్లావారికి ఉపాధి లేకుండా పోతున్నది. దాదాపు రూ.1500కోట్లు సోలార్ ప్లాంట్‌కోసం పెట్టారు కానీ ఎంతమందికి ఉద్యోగాలిస్తున్నారని అడిగితే 50మందికి ఉద్యోగాలిస్తున్నామని అన్నారు. అధ్యక్షా, ఇటువంటి పెట్టుబడి మాకెందుకు? సూర్యరశ్మి అనేది మా దగ్గర ఉన్న సహజవనరు. మిగతా ప్రాంతాలన్నీ వదిలేది అనంతపురానికి వచ్చి ఎందుకు పెడుతున్నారంటే అక్కడ సూర్యరశ్మి ఎఫెక్టివ్‌గా ఉంటుంది కాబట్టి. సూర్యరశ్మిని అక్కడ నుండి తీసుకుంటున్నప్పుడు దానిద్వారా వచ్చే లాభాలలో 5 శాతమో, పది శాతమో మా జిల్లా అభివృద్ధికోసం ఖర్చు పెట్టాలి కదా! అటువంటి పాలసీ ఏమీ లేకుండా చేయడం వల్ల మాకెంత నష్టమో ఆలోచించండి. పవన విద్యుత్తు, సోలార్ విద్యుత్తు గురించి పెద్ద ఎత్తున చెబుతున్నారు గానీ, అవి మా జిల్లాకు ఉపయోగం కాదు. ఒకవేళ ఆ జిల్లాలకు ఉపయోగపడాలంటే పాలసీ ఏ విధంగా ఉండాలనేది ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్మార్ట్ సిటీలని చెబుతున్నారు. బాగానే ఉంది. కానీ, పట్టణాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి లేకపోవడం వల్ల పెద్ద ఎత్తున శానిటేషన్ ఇష్యూస్ వస్తున్నాయి, దోమలు పెరిగిపోతున్నాయి. ముందు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని పూర్తిచేయడానికి వాగ్దానం చేయాలి. అనంతపురం జిల్లాలో రెండేళ్లుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ చేస్తామని అంటున్నారు గానీ, ఇంతవరకూ ఇవ్వలేదు, పైగా స్మార్ట్ సిటీలను చేస్తామని అంటున్నారు. What matters to people… ప్రజలకు ఏమవసరం, ప్రజల అవసరాలు ఏ విధంగా పట్టించుకోవాలి అనే విషయాలను ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మూఢనమ్మకాలు లేని సమాజాన్ని తీసుకురావలసిన అవసరం ఉన్నది. రాకెట్లు పైకి పంపిస్తున్నాము. కానీ, ఆ రాకెట్ బొమ్మలు తీసుకునివెళ్లి దేవుని పాదాల దగ్గర పెట్టి వస్తున్నారు. ఇది అవసరమా? మనది సెక్యులర్ దేశం. మతం, నమ్మకం ఉంటే వ్యక్తిగత స్థాయిలో ఉండాలి. అవి మనకు కావాలి, వాటిని గౌరవిస్తాము. కానీ, సెక్యులర్ సమాజంలో సైన్సుకు సంబంధించి ఇటువంటి ప్రాక్టీసెస్‌ను ఏ విధంగా అలౌ చేస్తారు? మూఢ నమ్మకాలు లేని సమాజం కావాలి. జనవిజ్ఞాన వేదికలో నేను, బాలసుబ్రహ్మణ్యం గారు, కె.యస్.లక్ష్మణరావుగారు కలిసి పనిచేశాము. ప్రభుత్వాలు కూడా బాధ్యత తీసుకుని పట్టించుకోవాలి కదా! శాస్త్రీయ దృక్పథం, సైంటిఫిక్ అభివృద్ధి గురించి మన రాజ్యాంగంలో ఉన్నది. కాబట్టి, విజ్ఞాన సమాజంతోపాటు, మూఢనమ్మకాలు లేని సమాజం ఉండడానికి ప్రభుత్వ బాధ్యత కూడా తోడు కావాలి.

బడ్జెట్‌లో మాకు వినిపించిన టోన్‌ను గమనిస్తే అది వెనుకబడిన ప్రాంతాలకు అనుకూలంగా లేదు సార్. రాయలసీమ గురించి నేను కొన్ని విషయాలు చెప్పదలచాను. ముఖ్యమంత్రిగారు 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను కరవులేని రాష్ట్రంగా మారుస్తామని చెప్పాము. మరి ఆ

విధానమేమిటనేది బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలి కదా! కరవులేని ప్రాంతమంటే కరవు లేని రాయలసీమ, కరవులేని అనంతపురం అని అనుకుంటాము. It has got direct implication on our lives. దానిగురించి బడ్జెట్‌లో లేదు. విపత్తులంటే వర్షాలు, వరదలేనా? కరవు కూడా విపత్తే. రాయలసీమ అంతా కరవు ప్రాంతమే. ఈనాడు ఊళ్లోకి జంతువులు వస్తున్నాయి. అవి నీటికోసం వస్తున్నాయి. అది మనిషికి – జంతువులకు మధ్య నీటి కోసం పోరాటం సార్. సాగునీటి విషయానికి వస్తే, హంద్రీనీవా, గాలేరు–నగరి గురించి మాట్లాడలేదు. వాటికి ఎంత కేటాయించారో చెప్పలేదు. నీటిపారుదలకు కేటాయించింది కేవలం రూ.8,465కోట్లు. వడ్డీకోసం కట్టవలసిన డబ్బులను కూడా ఇందులో వేశారు. ఈ మొత్తంలో రూ.4,600కోట్లు వడ్డీ కోసం ఇందులో కలిపారు. మిగిలిన నాలుగువేల కోట్లలో కేంద్రం రూ.400కోట్లు, వరల్‌బ్యాంక్ రూ.600కోట్లు ఇస్తున్నది. మైనర్ ఇరిగేషన్ కేటాయింపులను పక్కన పెడితే మిగిలిన బడ్జెట్ రూ.1500కోట్లు. ఈ మొత్తంతో ఇన్ని ప్రాజెక్టులు ఎన్ని సంవత్సరాలు కట్టాలి? ఎలా పూర్తిచేయాలి? హంద్రీనీవాకు రూ.1500కోట్లు ఇస్తేనే గానీ పూర్తికాదు. గాలేరు –నగరికి రూ.4000కోట్లు కేటాయించారు. రాయలసీమ పరిస్థితి ఏమిటి? పైకి మాత్రం కరవు, నీటిపారుదల గురించి మాట్లాడతారు గానీ, బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు ఉండవు. అంటే, కేటాయించిన 8000 కోట్లల్లో 4000కోట్లు వడ్డీకి ఇవ్వడమనేది సరైన వైఖరి కాదు.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కర్నూలులో అగస్టు 15న,అధికారిక సమావేశంలో ఒక ప్రకటన చేశారు. కర్నూలులో ఉన్న ఆసుపత్రిని రాయలసీమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా, AIMS తరహాలో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. మరి ఆ ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. విశాఖపట్టణం గురించి, స్విమ్స్ గురించి చెప్పారు గానీ కర్నూలుకు సంబంధించిన అంశం మాత్రం బడ్జెట్‌లో రాలేదని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. చెన్నై – విశాఖపట్టణం కారిడార్‌ను అభివృద్ధిచేస్తామని అన్నారు. అందుకు సంబంధించి బడ్జెట్‌లో చెప్పారు. బెంగళూరు –చెన్నై కారిడార్‌ను సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వమే ప్రకటన చేసింది. ఆ ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఈ బడ్జెట్‌లో రాయలసీమ పట్ల చిన్నచూపు కనిపిస్తున్నది. ఐటి ప్రాజెక్టులను అనంతపురానికి ఇస్తామన్నారు. ఆ విషయం బయట మాట్లాడుతున్నారు కానీ, బడ్జెట్‌లో కనిపించడం లేదు. వీటన్నింటినీ సరిదిద్దుకోవాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రాయలసీమలో ఒక మినరల్ అథారిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రాయలసీమలో పెద్దఎత్తున భూమిలో ఖనిజాలు ఉన్నాయి. వాటిని ప్రైవేటు వ్యక్తులపరం కాకుండా కాపాడుకోవాలంటే ప్రభుత్వమే ఒక మినరల్ అథారిటీని ఏర్పాటు చేసి అక్కడున్న ఖనిజాలను ఎలా వాడుకోవాలనేదాని మీద ఒక ప్రణాళికను తయారు చేయాలి.

విద్య చాలా కీలకమైనది. నీరు, పరిశ్రమలు ఇవ్వడం లేదు. కనీసం పాఠశాలలు, ప్రొఫెషనల్ కళాశాలలన్నా బాగుపడితే మాకు ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి ఈ విషయాలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని రాయలసీమకు న్యాయం చేయాలని కోరుతున్నాను సార్. వైద్యరంగం గురించి మాట్లాడి ముగిస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : మీ గ్రూప్‌కి చెందిన సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క సబ్జెక్ట్‌ను డివైడ్ చేసుకుని మాట్లాడితే సభా సమయం వృథా కాకుండా ఉంటుంది.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, వైద్యరంగానికి బడ్జెట్‌లో రూ. 4,388 కోట్లు కేటాయించారు. కానీ, నేషనల్ హెల్త్ పాలసీను 2001-02వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండగా పార్లమెంటు ఆమోదించింది. ప్రతి బడ్జెట్‌లో 8 శాతం వైద్యరంగానికి కేటాయించాలని ఆ పాలసీలో చెప్పడం జరిగింది. అంటే, 8 వేల కోట్లు వైద్యరంగంకోసం కేటాయించవలసి ఉండగా, మీరు కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఆరోగ్యరంగానికి కేటాయిస్తే ఆ నిధులు ఏవిధంగా సరిపోతాయి? ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సబ్‌సెంటర్లు ఏ విధంగా నడుస్తాయి, డాక్టర్లు, సిబ్బంది జీతాలు మొదలైన సమస్యలుంటాయి కదా సర్! కాబట్టి బడ్జెట్‌లో వైద్యరంగానికి పెద్దఎత్తున ప్రభుత్వం నిధులను కేటాయించాలి.

ప్రతి మండలానికి ఒక జనరిక్ మందుల షాపును పెడతామని చెప్పారు. అవి చాలా అవసరం. వాటి గురించి బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన చేయలేదు.

క్యాన్సర్ ఆసుపత్రి, చెస్ట్ ఆసుపత్రి, పిల్లల ఆసుపత్రి, కంటి ఆసుపత్రి, మానసిక వైద్య సంస్థలు లాంటి ముఖ్యమైన రాష్ట్రస్థాయి ఆసుపత్రులన్నీ కూడా హైదరాబాదు నగరంలోనే ఉన్నాయి. మన ప్రాంతంలో అటువంటి ఆసుపత్రిలేవీ లేవు. పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ ద్వారా భవిష్యత్తులో అవి రావచ్చు. కానీ, కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఆసుపత్రులేవీ ఆ ప్రాంతంలో లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏవైతే రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఆసుపత్రులున్నాయో వాటన్నింటినీ ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు చేయవలసిన అవసరముంది.

హ్యాపీనెస్ ఇండెక్స్ గురించి ఐక్యరాజ్యసమితి ఒక నివేదికను 2013వ సంవత్సరంలో విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం మనదేశం యొక్క స్థానం 111 అని ఉంది. పాకిస్థాన్ మన భారతదేశం కంటే మెరుగైన స్థితిలో 80వ స్థానంలోనూ, బంగ్లాదేశ్ మనకంటే మెరుగైన స్థితిలో 108 వ స్థానంలోనూ, చైనా మనకంటే మెరుగ్గా 93వ స్థానంలోనూ, వెనిజులా దేశం మనకంటే చాలా మెరుగ్గా హ్యాపీనెస్ ఇండెక్స్‌లో 20వ స్థానంలో ఉంది. అంటే, హ్యాపీనెస్ ఇండెక్స్‌ను పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లోకి మన ప్రభుత్వం తీసుకురాదలచుకున్నదా, లేదా? ఒకవేళ మీరు పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లోకి తీసుకురాదలచుకుంటే ఎటువంటి చర్యలను మీరు చేపడతారు? "మీరు భవిష్యత్ తరాలకు ఎటువంటి సమాజాన్ని నిర్మించి ఇస్తారనేది ముఖ్యమైన విషయం" అని United Nations ఇచ్చిన రిపోర్టులో ఉంది. భూటాన్ దేశం 124 ఇండికేటర్స్‌ను దగ్గర పెట్టుకుని హ్యాపినెస్ ఇండెక్స్‌ను తయారుచేయడం జరిగింది. మీ వద్ద ఉన్న ఇండికేటర్స్ ఏమిటి? హ్యాపీనెస్ ఇండెక్స్ మెరుగ్గా అవ్వాలంటే, "Health, Improved Education, Diversified Employment అనే వాటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారు విడుదల చేసిన నివేదిక ద్వారా చెప్పడం జరిగింది. కాబట్టి, Health కోసం మీరేమి చేస్తారు, Improved Education కోసం మీరేమి చేస్తారు, Diversified Employment కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటారో ప్రభుత్వం చెబితే అప్పుడు పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లోకి దీనిని తీసుకువచ్చినట్టు ఉంటుంది. లేకపోతే పైపై మాటలు మాట్లాడినట్లు ఉంటుంది. హ్యాపీనెస్ ఇండెక్స్‌లో ప్రథమ స్థానంలో ఉన్నది డెన్మార్క్ దేశం. ఆ తర్వాతి స్థానాల్లో నార్వే, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మరియు సీడన్ దేశాలున్నాయి. సామాజిక రక్షణ వ్యవస్థ అనేది ఆ ఐదు దేశాల్లో పెద్ద ఎత్తున ఉంది. ఈ స్కాండినేవియన్ దేశాల్లో ఉన్న ఆసుపత్రుల్లో వైద్యం

చేయించుకోవడానికి రోగి తన స్వంత జేబు నుంచి పైసా కూడా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. అది ప్రభుత్వం బాధ్యత. అటువంటి వ్యవస్థను తీసుకువస్తే, నిజంగా హ్యాపీనెస్ ఇండెక్స్ గురించి మాట్లాడినట్లు అవుతుంది. ల్యాటిన్ అమెరికాలో ఈ మధ్యకాలంలో ఒక స్టడీ చేయడం జరిగింది. హ్యాపీనెస్ ఇండెక్స్ అనేది inequalities వల్ల తీసుకురావడం జరిగింది. ఆ inequalities ల్యాటిన్ అమెరికాలో తగ్గుతున్నాయి, యూరప్‌లో అవి పెరుగుతున్నాయి. ల్యాటిన్ అమెరికాలో ఒక సోషల్ రెవెల్యూషన్ వచ్చింది. యూరప్‌లోని సంస్కరణల వల్ల వచ్చిన economic crisis ద్వారా సమాజం దెబ్బతిని పోయి ఉంది. అందువల్ల, హ్యాపీనెస్ ఇండెక్స్ మెరుగ్గా రావాలంటే పెద్దఎత్తున సామాజిక ఉద్యమాలు, సామాజిక మార్పులు వచ్చినపుడే అవి వస్తాయి. ప్రభుత్వం ఈ వాస్తవాన్ని గ్రహించి ప్రజలకు చేయగలిగిందంతా చేయాలి. నేను ఇంకా చాలా విషయాలను చెప్పాను. బడ్జెట్‌లో దానికి తగినట్లు మార్పులు తీసుకురావాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, నూతన ఆంధ్రప్రదేశ్‌లో మ్యానిఫెస్టోకు criteria గా ఒక బడ్జెట్‌ను సాహసోపేతంగా ఈ రాష్ట్రప్రభుత్వం రూపకల్పన చేసిందనేది నాకున్న అభిప్రాయం. అయితే, సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకోకుండా, ప్రాధాన్యత కలిగిన రంగాలను ఆచరణాత్మకంగా అసాధ్యంగా ఉండే తక్కువ బడ్జెట్‌ను కేటాయించడం బహుశా ఇది నూతనంగా రాష్ట్రం ఏర్పడిన క్రమమని మనం అనుకోవలసి వస్తుంది.

ప్రధానంగా, వ్యవసాయరంగం నేడు చాలా సంక్షోభంలో ఉన్న రంగం. 17 శాతం స్థూల ఉత్పత్తిలో ఉన్నప్పటికీ వ్యవసాయం చేసుకునే రైతులు చాలామంది తమ ఆస్తులు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు. చాలామంది రెండు పూటలు కూడా సరైన ఆహారం తినలేని పరిస్థితిలో ఉన్నారు. వ్యవసాయానికి ఇతరదేశాల మాదిరిగా విత్తనాలు మొదలైన వాటిలో ఒక ప్రత్యేకమైన సబ్సిడీని ఇచ్చి వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించకపోతే ఈ దేశంలో అతి తక్కువ కాలంలోనే ధాన్యాల కొరత ఏర్పడి, దేశంలోనే ఒక పెద్ద రంగం దెబ్బతినే ప్రమాదముంది.

మా ప్రాంతానికి చెందిన చాలా సమస్యల గురించి సభ్యులు డా. గేయానంద్‌గారు చెప్పారు. మళ్లీ వాటి జోలికి నేను వెళ్లడంలేదు. కానీ, హంద్రీనీవా ప్రాజెక్టుకు కేటాయించిన 40 టి.ఎమ్.సి.ల నీరు, గాలేరు - నగరి ప్రాజెక్టుకు కేటాయించిన 30 టి.ఎమ్.సి.ల నీరుకు సంబంధించిన కాలువలు సుమారు 65 శాతం వరకూ పూర్తయినట్లుగా ఉన్నాయి. ఆ కాలువలను అదే విధంగా వదలివేస్తే, మళ్లీ ఆ కాలువలు పూడుకుపోయి, ప్రభుత్వాలపై, కాంట్రాక్టర్లపై నిందలు వేయడం జరుగుతుంది తప్ప మరొకటి కాదు. పూర్తి కావలసిన కాలవలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, వెలుగోడు ప్రాజెక్టు హెడ్ రిజర్వాయరును నిర్మాణాత్మకంగా మరియు ప్రత్యేకంగా నిధులను కేటాయించి పూర్తిచేస్తే, అటు ప్రకాశం జిల్లా, ప్రత్యేకంగా ఇటు నెల్లూరు మరియు గుంటూరు జిల్లాలకు నీరు వచ్చే అవకాశముంది. ఆ హెడ్ రిజర్వాయరు ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంది. ఆ ప్రాజెక్టుకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరముంది. బడ్జెట్ కేటాయింపుల్లో ఆ ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి. జలయజ్ఞం, ధనయజ్ఞమో లేక కాంట్రాక్టర్ల యజ్ఞమో తెలియదు కానీ దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొన్ని బహుళార్థక ప్రాజెక్టులు నిర్మితమైనాయి. 14 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మరో 11 ప్రాజెక్టులు సంపూర్ణంగా ఉన్నాయని, 27 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా

తెలిసింది. సుమారు రూ. 80 వేలకోట్లు వాటికోసం ఖర్చుచేశారు. దయచేసి ఏ ప్రభుత్వం ప్రాజెక్టును ప్రారంభించినా భేషజాలకు పోకుండా ఆ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి ఆ ప్రాజెక్టు నిర్మాణాన్నే ప్రథమ ధ్యేయంగా పెట్టుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.1.20

చిత్తూరు జిల్లాను తీసుకుంటే శ్రీ కాళహస్తి ప్రాంతంలో పచ్చగా కనిపించినా, అనంతపురం జిల్లా పరిస్థితులకు మదనపల్లి, తంబళ్లపల్లి నియోజక వర్గాల పరిస్థితులు దగ్గరగా ఉంటాయి. ఆ ప్రాంతాల్లో సుమారు 2000 వేల అడుగుల వరకు బోర్లు వేసిన పరిస్థితి ఉంది. లోతు ఎక్కువయ్యే కొద్దీ త్రాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉంటుంది. చిత్తూరు జిల్లాలోని పడమటి మండలాలు, ప్రకాశాం జిల్లా పడమటి మండలాలు, నెల్లూరులోని ఉదయగిరి ప్రాంతాలు ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ త్రాగు నీటికి తిరుపతి మొదలుకొని, చిత్తూరు, తంబళ్లపల్లి మొదలైన జిల్లాల్లో ఎక్కడ కూడా త్రాగునీరు లేని పరిస్థితి. 1040 గ్రామాల ప్రజలు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసుకుంటున్నారు. 31వ తేదిన జరుగబోయే జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశానికి గాను జిల్లా పరిషత్ అధికారులు తయారు చేసిన నివేదిక ప్రకారం వాస్తవంగా 2000 గ్రామలు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకునే పరిస్థితి ఉంది. గత ప్రభుత్వం కండలేరు ప్రాజెక్టు నుంచి చిత్తూరు జిల్లా వాసుల దాహార్తి తీర్చడానికి రూ.6500 కోట్లతో ఒక ప్రటకన చేసింది. కాంట్రాక్టు ఒప్పందం కుదిరితే దాన్ని మేము 24 నెలల లోపల సఫలీకృతం చేస్తామని చెప్పారు. అప్పుడప్పుడూ శ్రీశైలం ప్రాజెక్టు 95 శాతం నిండుతున్న క్రమంలో చిత్తూరు జిల్లాకు కేటాయించిన త్రాగునీటి పథకాన్ని పూర్తి చేయాలని, మొత్తం జిల్లా దాహార్తి ఆ విధంగా కాకుండా వేరేవిధంగా తీరే పరిస్థతి లేదు. లేదంటే ప్రజలు త్రాగునీరు లేక చనిపోయే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ ట్యాంకర్ల వ్యాపారం ఎంత భారీ ఎత్తున పెరిగి పోయిందంటే, చెప్పడానికి వీలు లేని పరిస్థితి. డబ్బులు చెల్లించినా సమయానికి ట్యాంకర్లు రాని పంసితి నెలకొన్నది.

స్త్రీ సంక్షేమం క్రింద రూ.1040 కోట్లు కేటాయించారు. ఐసిహెచ్‌లోని 254 ప్రాజెక్టులలో దాదాపుగా 41,902 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు 4,248 మంది వర్కర్‌లు పని చేస్తున్నారు. వారి చేస్తున్న సర్వీసులు కూడా మనకు తెలుసు. ఎన్నికల పనికి, జనాభా లెక్కల సేకరణకు, ఇతర ప్రభుత్వ సంబంధ పనులన్నింటికీ వారిని వినియోగిస్తున్నాం. కానీ వర్కర్లకు ఇచ్చే జీతాలు రూ.3200, అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.4200. వీరి జీతాలను పెంచడానికి అంగీకారం కుదిరినా, ఇంతవరకు పెంచలేదు. ఈ బడ్జెట్ కేటాయింపులో స్త్రీ సంక్షేమానికి కేటాయించిన నిధులనుంచి వారికి జీతాలు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వ ఉద్యోగాల్లో మంజూరు అయ్యి ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య దాదాపుగా 80,000 ఉన్నాయి. గణాంకాల ప్రకారం 1.50 లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులు అందుకోవలసిన అవసరం ఉంది. యూపిఎస్సీ మాదిరిగా క్రమమైన క్యాలెండరు ప్రకారం ప్రకటనలు ఇచ్చి డిఎస్సీ ద్వారా ఉద్యోగుల భర్తీ, మరియు ఇతర ఖాళీలను పూర్తిగా భర్తీ చేయవలసిన అవసరం ఉంది. జిల్లా పరిషత్తు పాఠశాలల విషయంలో, నెల్లూరు జిల్లాలో బోధనేతర సిబ్బందితో పాఠశాల నిర్వహణన చేస్తున్నారు, ప్రకాశం జిల్లాలో సిబ్బంది పాక్షికంగా ఉన్నారు, 614 ఉన్నత పాఠశాలల్లో 212 పాఠశాలలకు మినహా మిగిలిన పాఠశాలలకు సిబ్బంది లేరు. మరి చిత్తూరు జిల్లాలో ఒక వాచ్‌మేన్ కానీ, సిబ్బంది కానీ లేని పరిస్థితులున్నాయి.

అక్కడ కంప్యూటర్లు పోతే వెంటనే ఉపాధ్యాయులను సస్పెండ్ చేసే పరిస్థితులున్నాయి. బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరైనా వాటిని గత రెండు దశాబ్దాలుగా భర్తీ చేయని పరిస్థితులున్నాయి. కాబట్టి వాటిని వెంటనే భర్తీ చేయాలని మిమ్ములను కోరుతున్నాను.

ఇంటర్మీడియట్ విద్య విషయంలో నేను అనుభవించి చెపుతున్నాను, ప్రతి తలిదండ్రులు వారి పిల్లల విద్యకోసం వారి ఆదాయంలో 20 శాతం వరకు ఖర్చు చేస్తున్నారు. అటువంటి ఇంటర్మీడియట్ విద్యకోసం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం నామమాత్రంగా ఉంది, అది సరిపోదు. ఇంటర్మీడియట్ విద్యను ప్రభుత్వ రంగంలో పూర్తిస్థాయిలో బ్రతికించుకోక పోతే, పూర్తి స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యను అందుకోలేక తలిదండ్రులు, విద్యార్థులు నిర్వీర్యమైపోతున్నారు. కనుక ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను. ఎంతో భవన సముదాయం, విస్తీర్ణం కలిగిన కళాశాలలను ప్రక్కన పట్టి విదేశీ కళాశాలల వైపు చూస్తున్నారు. ద్రవిడ, ఆంధ్ర యూనివర్సిటీలను అనాధ దేవాలయాలుగా మార్చి, కార్పొరేట్ కళాశాలలను, విదేశీ కళాశాలలను మనదేశంలోకి ఎలా ఆహ్వానించారో, అలాగే ప్రభుత్వం రంగంలో కూడా ఆహ్వానం పలికితే బాగుంటుంది. ప్రస్తుతం ఉన్నత విద్యారంగంలో విద్యశాతం 21 శాతానికి చేరుకుందని, అది సగటు కంటే చాలా గొప్పగా ఉందని భుజాలు ఎగరేసుకోవచ్చు కానీ, ఆ విద్యను ఉన్నవారే అందుకుంటున్నారు, లేని వారు ప్రతిభ ఉన్నా ఆ విద్యను అందుకోలేక పోతున్నారు. కనుక కార్పొరేటు మరియు విదేశీ యూనివర్శిటీలు ఈ రాష్ట్రంలోకి రాకుండా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నిరుద్యోగ భృతి క్రింద రూ.2000 ఇస్తామని మీరు ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేశారు. కానీ ఇక్కడ వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో లేదు, ఆ ప్రశ్న ఉత్పన్న కాదు అని ఇచ్చారు. అది పరిశీలనలో ఉంది అని చెప్పి ఉంటే బాగుండేది. ఎప్పటినంచో కోరుకుంటున్న విధంగా పదవీ విరమణ వయస్సును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచారు. అదే విధంగా నిరుద్యోగులు చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత ఉద్యోగాలు వస్తాయని, నిరుద్యోగ భృతి క్రింద ప్రకటించిన రూ.2000 ఇస్తే, ఉద్యోగం వచ్చే వరకు తలిదండ్రులపైన ఆధారపడకుండా ఉండొచ్చనే సంతృప్తితో, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను స్వాగతించారు. కనుక ప్రభుత్వం మొట్ట మొదటగా చేసిన ఐదు సంతకాలల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతిపై ఉండి ఉంటే బాగుండే దని మేము అభిప్రాయపడుతున్నాం.

నీటిపారుదల పరిశ్రమలకు సంబంధించి ఎప్పుడో విశాఖపట్నం జిల్లాలో ప్రారంభించిన ఉక్కు కర్మాగారం తప్ప వేరొకటి లేదు. కనుక 13 జిల్లాల్లోని రెండు, మూడు కేంద్రాల్లో అయిన బహుళార్థక పరిశ్రమల స్థాపనకు ధైర్యంగా ఈ బడ్జెట్‌లో ఎందుకు ప్రకటించుకూడదని మేము అభిప్రాయపడుతున్నాం. మౌలిక సదుపాయాలకు సంబంధించి, స్మార్ట్ సిటీలకు సంబంధించి కొత్త ఆశలను చూపించారు. కానీ, స్మార్ట్ సిటీల నిర్మాణానికి, ప్రాథమికంగా వాటి చిన్న చిన్న అవసరాలు తీర్చడానికి సుమారు రూ.500 కోట్లు అవసరమవుతుంది. మొత్తం సిటీలు 10, 12 అనుకున్నా, వాటి నిర్మాణానికి, మొత్తం పట్టణాభివృద్ధికి దాదాపుగా రూ.3134 కోట్లు కేటాయించినా అది సాధ్యపడకపోవచ్చు. రైతుల రుణాలకు సంబంధించి బడ్జెట్‌లో రూ.5000 కోట్లుగా చూపించారు. ఖచ్చితంగా మేము రుణ మాఫీ చేస్తామని అంటున్నారు. బడ్జెట్‌లో పొందుపరచిన బడ్జెట్‌కు పోలిక లేకుండా రుణ మాఫీని అనువర్తింపచేస్తామని చెబుతున్నారు.

అదేవిధంగా డ్వాక్రా గ్రూపు మహిళలను పూర్తిస్థాయిలో ఆదుకునే విధంగా ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించడం లేదు.

మ1.30

అదే విధంగా డ్వాక్రా మహిళల రుణాలకు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో వారిని ఆదుకోవాలంటే ఎక్కడా కూడా ఈ బడ్జెట్‌లో వాటికి అవకాశం లేదు. ఏది ఏమైనప్పటికీ రైతు ఆత్మహత్యలకు సంబంధించి 2004 సంవత్సరంలో జరిగిన ఆత్మహత్యలకన్నా ఎక్కువ ఆత్మహత్యలు ఇప్పుడు జరుగుతున్నాయి. రాయలసీమలో పది ఎకరాలుండి, బ్రహ్మాండమైన భవనాలున్నటువంటివారు కూడా కరువుతో, సాగునీరు లేకుండా, ఇంట్లో సరైన వసతి లేకుండడంవల్ల కర్నాటకలో ఎవరూ చూడని ప్రాంతంలో కాపలాదార్లుగా చేరిపోతున్నారు. ఇప్పుడు ఎవరు చూసినా ఫరవాలేదనుకుని మొత్తం పడమటి మండల ప్రాంతాలైన మొలకలచెరువు, తంబళ్ళపల్లె, తిరుపతికి వచ్చి భవన నిర్మాణాలలోనూ, డ్రైవర్‌లుగాను పనిచేస్తున్నారు. కరువనే ఒక ప్రత్యేకమైన పరిస్థితిని పారద్రోలడానికిగాను రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలను ప్రారంభించాలి. నీటిపారుదల ప్రాజెక్టు మొదటి నిర్మాణాన్ని రాయలసీమ ప్రాంతాలకు ఇచ్చి తీరాలని కోరుతున్నాను. అదే విధంగా నీటిపారుదలకు సంబంధించి కండలేరు నుంచి చిత్తూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుకు మంజూరు చేసిన నిధులను తక్షణం విడుదల చేసి పూర్తిచేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను. అలాగే నాకు తెలిసిన అంశాన్ని కూలంకషంగా మాట్లాడే అవకాశం ఈ నూతన బడ్జెట్‌లో ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ మేనిఫెస్టోకు న్యాయం చెయ్యమనీ, అధిక ప్రాధాన్యతగల వారిని ఆదుకోమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, 2014-15 శాసనమండలిలో బడ్జెట్ ఆమోదం కోసం జరుగుతున్న చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 68 సంవత్సరాల భారతదేశం, 78 రోజుల నూతన రాష్ట్రంలో ఏర్పడినటువంటి ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ఇది. సామాన్య మనిషిని గౌరవంగా బ్రతకనిచ్చేవారు కావాలని కోరుకుని నూతన రాష్ట్ర నిర్మాణం కోసం పది సంవత్సరాల తరువాత మనసు మార్చుకున్న ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ నూతన ప్రభుత్వం. అలాంటి ప్రజల ఆశల నుండి నూతనంగా పురుడు పోసుకున్నటువంటి ఈ ప్రభుత్వం, ఎన్నో అవాంతరాలు, సవాళ్ళు, గందరగోళాలు, అభ్యంతరాలు ఎన్ని ఉన్నా వాటిని అధిగమించి సామాన్య ప్రజల తరఫున పేద, మధ్య తరగతి ప్రజల తరఫున వారికి అండగా 'మీ అభివృద్ధే మా లక్ష్యం' అనే సామాజిక స్పృహతో ఆవిర్భవించిన ప్రభుత్వ బడ్జెట్‌గా కనపడుతోంది. నూతన రాష్ట్రాన్ని నవ్యాంధ్రవైపు ప్రధానంగా నడిపే బడ్జెట్ ఇది. భవిష్యత్తు గురించి అంచనా వేసే Alvin Toffler అనే రచయిత రాసిన పుస్తకాలు Future Shock, The Third Wave, and the Power shift. అతని ఈ మూడు పుస్తకాలు నూతనంగా ఆవిర్భవించినటువంటి ఆంధ్రప్రదేశ్‌కు అద్భుతంగా అతికినట్లుగా సరిపోతాయి. ఒక పారిశ్రామికీకరణ తరువాత స్పీడుగా వస్తున్నటువంటి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఎలా వాడుకోవాలో, తద్వారా మానవ సంబంధాలు ఏ మాత్రం మరిచిపోకుండా అధికారంలోకి వచ్చినా, ప్రతిపక్షంలో ఉన్నా వారెవరైనా సరే ఎలా ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయాలో చాలా స్పష్టంగా రచయిత ఆ పుస్తకాలలో చెప్పారు. దీనిని చాలామంది ఫాలో అయ్యారు.

అధ్యక్షా, ఈ బడ్జెట్ పెట్టడమనేదాన్ని చాలామంది చదివి ఉంటారు. అయితే బడ్జెట్ అంటే ఏమిటనేది మొదట డిఫైన్ చేయాలి. మాక్స్ వెబర్ అనే యూరోపియన్ రచయిత బడ్జెట్‌ను నిర్వచిస్తూ "బడ్జెట్ అనేది ఒక ప్రభుత్వం అకున్నది మాత్రమే కాదు దానిలో ఒక మనిషి, ఒక సమాజం, వాళ్ళ జీవన విధానం ఉండాలి" అని పేర్కొన్నారు. దీనిని మాడిఫై చేస్తూ టేలర్, గల్లిక్ మరియు ఉర్విక్ అనే ఈ ముగ్గురు రచయితలూ బడ్జెట్‌ను నిర్వచించారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 68 సంవత్సరాల తరువాత మనం మాట్లాడుకుంటున్న నేపథ్యంలో, ఈ బడ్జెట్‌ని నిజంగా చూసినప్పుడు, 2014-15 సంవత్సరానికి బడ్జెట్ అంచనా అనేది 53వ పేజీలో రు.1,11,824 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదించారు. అందులో ప్రణాళికేతర వ్యయంగా రు.85,151 కోట్లు, ప్రణాళికా వ్యయంగా రు.26,673 కోట్లుగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రు.6,064 కోట్లు, ఆర్థిక లోటు రు.12,064 కోట్లుగాను అంచనా వేయడం జరిగింది. స్థూల జాతీయ ఉత్పత్తిలో ఆర్థికలోటు 2.30 శాతంగాను, రెవెన్యూ లోటు 1.16 శాతంగాను చెప్పడం జరిగింది. ఆ అంచనాల్లో అవిభక్త రాష్ట్రానికి సంబంధించిన రెండు నెలల ఆదాయ, వ్యయాలు, రాష్ట్ర విభజన పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నుండి అదనంగా వస్తాయని భావిస్తున్న రు.14,500 కోట్లు ఇమిడి ఉన్నాయని పేర్కొన్నారు. అంటే ఇవి వస్తాయని భావిస్తున్నారు. వస్తాయో, లేవో కూడా తెలియనటువంటి పరిస్థితి. వీటిని మినహాయిస్తే ఆర్థిక అంశాలపై శ్వేతపత్రంలో పేర్కొన్న విధంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు కొంత అమౌంట్ చూపించడం జరిగింది.

ఇక్కడ ప్రధానమైన అంశమేమంటే I have a dream అన్న మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చెప్పిన వ్యాక్యాలను ఇక్కడ ప్రస్తావించారు. "ఒకానొక రోజు ప్రతీ లోయ పైకెత్తబడుతుంది, ప్రతి పర్వతం క్రిందకు దిగుతుంది. ఎగుడుదిగుళ్ళు చదునవుతాయి, వంకర నేలలు తిన్నగా మారతాయి - అన్నది నా స్వప్నం" అని ఆయన ప్రస్తావించారు. అంటే ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని లేకపోవచ్చేమో కానీ, నిర్మించుకోవచ్చనే ఒక ధైర్యాన్ని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అన్న I have a dream అన్న దానినుంచి తీసుకున్నారేమోనని నా అభిప్రాయం. దీనిని కోట్ చేశారు బాగానే ఉంది. బడ్జెట్‌లోని 9వ పేజీలో "ప్రస్తుత సంవత్సరానికి నేను పరిమితమైన అంచనాల ప్రణాళికతో కూడుకున్న బడ్జెట్‌ను మాత్రమే సమర్పించగలుగుతున్నాను" అని అన్నారు. అంటే అక్కడ కొన్ని పరిమితులున్నట్లు కనబడుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు లేక భారతదేశ పౌరుడిగా కానీ నేను దీనిని ఏ విధంగా అర్థం చేసుకుంటున్నానంటే ఈ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నటువంటి గౌరవ మంత్రివర్యులు "మాకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి, కొంచెం అవకాశమివ్వండి అంటున్నట్లుగా" ఉంది. ఒక 78 రోజులు పెద్ద ఎక్కువ సమయం కాదు.

మ.1.40

ఇప్పుడిప్పుడే నడక నేర్చుకుంటున్నది. ఈ ప్రభుత్వానికి ఇంకా నాలుగు బడ్జెట్‌టు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రతిపక్షం గురించి ఈ ప్రభుత్వం భయపడాల్సిన అవసరం లేదు. కానీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల గురించి మరచిపోకూడదు. గతం నుంచి మనకు కలిగిన సమస్యలే దీనికి కారణం. అంటే మనకు ఉన్న పరిమితుల గురించి మాట్లాడుతున్నాను. అంతేగాకుండా, ఆర్థిక పరంగా లెక్కించే విషయంలో కొన్నిసాంకేతిక అవరోధాలు ఎదురైతున్నాయి. దీనితో పాటు బడ్జెట్ ప్రసంగంలోని మొదటి పేజీలో నా ప్రసంగాన్ని ప్రారంభించబోయో ముందు

మహాత్మాగాంధీగారు కన్న కలలను, ఆదర్శ సమాజాన్ని ఒక్కసారి గుర్తుచేయదలచాను. It can be found in the first page of the Telugu version of Budget speech. అక్కడేమో మార్టిన్‌లూథర్ కింగ్ కలలు, ఇక్కడ మహాత్మాగాంధీగారి కలలు. ఈ రెండు కలలు కూడా పరిపూర్ణంగా ఈ ప్రభుత్వం చేయాలని కోరుకుంటున్నాను. ఆయన దృష్టిలో ఆదర్శమనేది కులరహిత, వర్గరహిత సమాజం. అక్కడ సమాంతర విభేదాలే తప్ప నిచ్చెన మెట్ల విభేదాలు లేవు. భారతదేశం నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ. ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను మరచిపోయి వర్గమో, లేకపోతే నిచ్చెన మెట్ల విభేదాలు ఉన్నాయో లేవో అనుకొని పొరపాటున ఈ బడ్జెట్‌లో పెట్టినట్లుగా కనపడుతోంది. We should not forget, ఇది నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ అని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు. ఈ బడ్జెట్ ను మనకు రెండం భాగాలుగా ఇచ్చారు. మొదటిది జనరల్ బడ్జెట్, రెండవది వ్యవసాయ బడ్జెట్. గత సంవత్సరం మనం ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ గురించి రెండు రోజుల సమయం తీసుకొని చర్చించిన తరువాత ఈ రాష్ట్రంలో ఒక చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. చట్టం వచ్చిన రోజు మీ ద్వారా సభను అడిగాము. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు, మీరు ఈ దేశాన్ని నవీన యుగము వైపు నడిపించే క్రమంలో ఇండస్ట్రియల్ సమాజంగా మార్చేటప్పుడు ఇండస్ట్రీస్ కి చాలా ఇన్‌సెంటివ్స్ లేకపోతే గవర్నమెంట్ ఇచ్చే సౌకర్యాలు ఇస్తూ, భారతదేశంలో వ్యవసాయాన్ని కూడా ఒక ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ లాగా చూడాలని చెప్పారు. కాని చాలామంది దీనిని పట్టించుకోలేదు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పోలిక ఏమిటంటే ఇక్కడ 62 శాతం మంది రైతులు భారతదేశంలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని చెబుతున్నారు. కాని ఆరోజు మనకి 65 శాతం మంది ఉన్నారు. But, how it has decreased, I don't know. Still I have to check it up. అందుకే నాకు అనుమానం వచ్చి 9వ తరగతి సోషల్ స్టడీస్ పుస్తకము చూస్తే దానిలో భారతదేశంలో రైతులు 65 శాతం మంది ఉన్నారని చెబుతోంది. కాని మన బడ్జెట్‌లో 62 శాతం మందే ఉన్నారని వుంది. Three percent decline. Whether it is a fact or not I don't know. My opinion is that it has not declined. But, sticking on to the Budget paper, 62 శాతం గా ఉన్నటువంటి వ్యవసాయక భారతదేశాన్ని ఆనాడే అంబేద్కర్ గారు ఏమి చెబుతున్నారు అంటే వ్యవసాయాన్ని కూడా మీరు ఇండస్ట్రీగా చూడండి అన్నారు. వ్యవసాయదారుడు ఏ విధంగా నష్టపోతున్నాడు అని లెక్కలు వేసి చూపారు. ఈ రోజు వ్యవసాయ బడ్జెట్ ని ఒక స్పెషల్ బడ్జెట్ గా తీసుకువచ్చారు. డా. బి.ఆర్. అంబెద్కర్ గారు దీనికి జోడిస్తూ భారతదేశంలో సమ సమాజాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని అందిస్తున్నాము. సోసలిస్టిక్ పాటరన్‌లో భారతదేశాన్ని నెహ్రూ, అమెరికాలో చదివి ఇండియాకు వచ్చిన తరువాత భారతదేశం కూడా రష్యా లాగా ఉండాలని కోరుకుంటూ, "My dear Ambedkar, you put a word 'socialistic pattern' అని డా. అంబేద్కర్‌కు చెప్పడం జరిగింది. మీకు కూడా తెలుసు అధ్యక్షా, భారత రాజ్యాంగం మీద పుస్తకాలు రాసిన, లా లో ప్రావీణ్యత ఉన్న వ్యక్తులు మీరు. ఈ సోసలిస్టిక్ పాటరన్ నుంచి ఏ విధంగా భూమి సమస్య, పేదవాడి సమస్య, దళితుడి సమస్యను డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఇస్తూ ప్రతేకమ్మైన బడ్జెట్‌ని దళితుడి కోసం ఇస్తే బాగుంటుందని చెప్పారు. Now I am requesting this Government. నేను ఈ ప్రభుత్వాన్ని, ఇక్కడ ఉన్నటువంటి మోస్ట్ ఎడ్యుకేటెడ్ ఆనరబుల్ మినిస్టర్స్ ఇక్కడ ఉన్నారు కాబట్టి వాళ్లని నేను అడిగేది ఏమిటంటే మీరు ఈ సారి తేలేకపోయినా తరువాత 2015-16 సంవత్సరానికి మీరు దళితుల కోసం ఒక ప్రత్యేకమైన బడ్జెట్‌ని ప్రవేశపెట్టాలని కోరుతున్నారు. మీకు రైతుల కన్నా రైతులు భూమిని వదిలేసి వెళ్లిపోతే రైతు కూలీలుగా ఉన్నటువంటి పేదలు ఆ పొలాలలో పనిచేస్తున్నారు. పేదవాళ్లు లేకపోతే పొలాలు లేవు. గట్టుమీద కర్ర పట్టుకుని, గొడుగో, కండువో వేసుకొని అదిరించో, బెదిరించే రైతు గట్టుమీద లేకపోయినా

ఎద్దుల లాగా పని చేసే పేదలు ఉన్నారు. ఆ పేదలను మనం రాజ్యాంగ స్ఫూర్తిని ఇచ్చి విడదీయడానికి ఏ మాత్రం వీలు లేకుండా ఉండడానికి ప్రత్యేకమైన బడ్జెట్ కావాలని మీ ద్వారారిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రిక్వెస్ట్ చేసే క్రమంలో భారతదేశం 68వ సాతంత్ర్య దినోత్సవాన్ని గురించి మాట్లాడుతూ (పేపర్ ని సభలో చూపిస్తూ) మీరు దీనిని చూసే ఉంటారు. దేశం కోసం పని చేద్దాము. మీద్వారా ఇక్కడ ఉన్న మంత్రులను, ఎమ్.ఎల్.సి.లను నేను అద్భుతమైన సమాచారాన్ని తెలుపుతున్నాను. ఆ రోజు ఎర్రకోటనుండి ప్రధానమంత్రిగారేమన్నారంటే, నేను మీ ముందు ప్రధాన మంత్రిని కాదు, ప్రధాన సేవకుడిని. భారతీయులందరికీ ప్రధాన సేవకుడిగా స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ దేశంలో సేవకులు ఎంతమందో తేల్చాల్సిన అవసరం ఉంది. రాజకీయ వ్యవస్థలో ఉన్న రాజకీయ నాయకుడు, the public representative institutions like Council, Assembly, Parliament - Rajya Sabha and Lok Sabha. ఈ పబ్లిక్ ఇనిస్టిట్యూషన్ లోకి వచ్చే ప్రతీ నాయకుడు సేవకుడు కావాలని వస్తున్న డిమాండ్. మనందరం సేవకులం కాగలిగితే మనందరం కూడా ప్రజల సరైన రీతిలో పనిచేయగలిగితే అద్భుతమైనటువంటి సమాజాన్ని నిర్మించగలుగుతాము.

మిస్టర్ ఛైర్మన్: మానవ సేవే మాధవ సేవ.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అవును అధ్యక్షా, ఈ సందర్భంలో రెండు అంశాల్ని ఇది కొత్త రాష్ట్రం, కొత్త బడ్జెట్. ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టే అవకాశం తెలుగుదేశం ప్రభుత్వంకు ఇవ్వడం జరిగింది. అందుకే నేను నా మొట్టమొదటి ప్రసంగంలో మనసు మార్చుకున్న ప్రజలు పది సంవత్సరాల తరువాత ఇచ్చిన ఒక అవకాశం అని చెప్పాను. ఎన్నికలలో అనేకమైన వాగ్దానాలు చేశారు. రాష్ట్రం విడిపోతున్న సమయంలో కొత్తగా ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు సంబందించి ఈ రోజు అటు శాసన సభలో, ఇటు శాసన మండలిలో ఉన్న పార్టీలు మానిఫెస్టోలను ప్రకటించాయి. ఏ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారో ఆ వాగ్దానాలను నెరవేర్చవలసిన బాధ్యత అధికార పార్టీ మీద ఉంది. నా ఉపన్యాసంలో ఈ వాగ్దానాలన్నింటినీ రాసుకున్నాను కానీ సమయం తక్కువగా ఉండడం వల్ల I am not going into that. అయితే ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే బడ్జెట్ కేటాయింపులలో ప్రణాళికేతరవ్యయం 75శాతం ఉంటే, ప్రణాళికా వ్యయం కేవలం 25శాతం మాత్రమే. 25శాతం ప్రణాళికా వ్యయం ఉన్న ఈ బడ్జెట్ ఎలాంటి సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలలోకి వెళుతుందో, మాకు పరిమితులున్నాయి అని వారు చెప్పారు కాబట్టి నేను ఎక్కువగా దాని గురించి వక్కాణించలేను. Sir, if you have really limitations to your Budget, వాటిని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత వారికి ఉంది. గౌరవనీయులైన ఆర్థికమంత్రిగారు తన ప్రసంగంలో వాటిని గురించి చెబుతారని నేను భావిస్తున్నాను. రాష్ట్రవిభజన జరిగిన నేపథ్యంలో అన్ని రకాలుగా నష్టపోయామనే విషయంలో మరో సందేహానికి అవకాశం లేదు. రెవెన్యూ పరంగా ప్రభుత్వానికి ఇబ్బందులు కొంతమేరకు ఎదురవుతూ ఉండవచ్చు. చేసిన వాగ్దానాలని నిలబెట్టుకుందాం, విభజన బిల్లు సందర్భంగా బి.జె.పి అధ్యక్షుడు శ్రీ వెంకయ్యనాయుడు గారు రాజ్యసభలో చేసిన డిమాండ్లను మనం సాధించుకోగలిగామా, ప్రధానమంత్రి శ్రీ మన్‌మోహన్ సింగ్ గారు రాజ్యసభలో ఇచ్చిన హామీలను రాష్ట్రప్రభుత్వం సాధించుకోగలుగుతుందా? అధ్యక్షా, నిన్న రెడ్డప్పరెడ్డిగారు మాట్లాడేటప్పుడు మీరు విని ఇక్కడకు వచ్చి మీ అభ్యంతరం తెలియజేశారు. పార్లమెంటు సాక్షిగా జరిగిన విభజనని దేశద్రోహమని ఎలా అంటారు అని మీరు ప్రశ్నించారు. పార్లమెంటు సాక్షిగానే ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ గారు ఈ రాష్ట్రానికి అనేకమైనటువంటి వరాలు ప్రకటించారు.

మిస్టర్ ఛైర్మన్ః రెడ్డప్పరెడ్డి గారు తన మాటలను వెనక్కి తీసుకున్నారు. He has already withdrawn those words.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః అవును సార్ వారు వెనక్కి తీసుకున్నారు. కానీ మీరు అడిగారు కాబట్టి వెనక్కి తీసుకుంటున్నాను, కానీ నామనసుకు నేను చేసుకోవడం లేదు అని చెప్పారు. కానీ నేను ఇక్కడ చెబుతున్నది ఏమిటంటే పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రి రాజ్యసభలో ఇచ్చిన హామీలను గురించి చెబుతున్నాను. ఈ మేరకు కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించారో లేదో అన్నది రాష్ట్రప్రభుత్వం వెతికి తీసుకురావలసిన అవసరం ఉంది.

మ.1.50

ఈ మేరకు సెంట్రల్ బడ్జెట్‌లో మనకు నిధులు కేటాయించారా, లేదా అన్నది ప్రభుత్వం వెతికి తీసుకోవాల్సిన అవసరమున్నది. ఈ ప్రశ్నలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సబ్ ప్లాన్ విషయం మీతో మాట్లాడి ఉన్నాను

కొత్త రాష్ట్రంలో క్యాపిటల్ సిటీ ఉండాలి. దీని మీద ఇప్పటికే చాలా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. I am requesting the Hon'ble Minister present here. మంత్రివర్యులు నారాయణ గారు కొత్తగా ఏర్పాటు చేయబోయే రాజధాని కమిటీకి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. దీంట్లో యాంబిగ్యుటీ ఉండటానికి ఏమాత్రం వీల్లేదు. What is your choice for a new capital city అని నన్నడిగితే, బాగా వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు సంబంధించిన వాడిగా అక్కడే పెట్టమని అంటాను. కానీ, ఆ ఛాయిస్ ఈ రోజు ప్రజలకు లేదు. ఆ ఛాయిస్ ఉన్నది కేవలం ప్రభుత్వానికి మాత్రమే. మొన్ననే ఎల్‌ఓపి రాంచంద్రయ్య గారు ప్రభుత్వానికి ఒక వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ మీరు రాయలసీమని విస్మరిస్తే, రాబోయే కాలంలో ఉద్యమాలు రావని చెప్పగలరా అని అడిగారు. So, I am also anticipating this. అలాంటి ఉద్యమాలు ఇంకోసారి తలెత్తి ఈ రాష్ట్రం మూడు ముక్కలుగా చీలిపోకూడదని కోరుకుంటున్నాను. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని సరైన పంథాలో నూతన రాజధానిని నిర్మించడం కోసం ఎన్నుకోబోయే ప్రదేశమేదో ప్రజలకు చెప్పమని కోరుతున్నాను. ఇది ఇన్‌ఫార్మల్‌గా చెప్పడం కాదు. Make a formal Statement, who will object you! ఎలాగూ రాష్ట్రం విడిపోయేటప్పుడు, కేంద్ర ప్రభుత్వమే ఇదిగో మీ క్యాపిటల్ అని చెప్పి ఇవ్వలేనప్పుడు, దారుణమైన పరిస్థితుల్లో రాష్ట్రాన్ని విభజించాక you have got every right. నూతన రాజధాని ఎక్కడన్నది మీరే చెప్పండి. రాష్ట్రానికి క్యాపిటల్ సిటీ నిర్మాణం జరగ లేదు కాబట్టి, హైదరాబాదులోనే ఉందామనేది ప్రభుత్వ నిర్ణయం కావొచ్చు. కానీ, మేమూ ఇక్కడే ఉంటాం అని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కొంత గ్యాప్ ఏర్పాటు చేసింది.

అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ బడ్జెట్ సమావేశాలు ఇక్కడ జరుపుకుంటున్నాం గానీ, ఇదే బడ్జెట్ సమావేశాలు మన పదమూడు జిల్లాల్లో ఎక్కడైనా జరిపితే బాగుండేదేమో. ప్రజలక్కడ, ప్రభుత్వమిక్కడ. ప్రజలు మమ్మల్ని గెలిపించింది హైదరాబాదులో ఉండి అక్కడి నుండే పాలించమని కాదు. చాలామంది చెప్పినట్టుగా చంద్ర బాబు నాయుడు గారి అనుభవాన్ని గుర్తుపెట్టుకుని, ప్రజలు ఈ తీర్పిచ్చారు అంటున్నారు. ఒక విజనరీ అంటున్నాము. కాబట్టి, విజనరీగా తీసుకున్న నిర్ణయాలు ఆ విధంగా కనపడాలి అధ్యక్షా. అందుకే అంటారు. An ounce of practice is greater

than a ton of theory అని. ప్రాక్టికల్‌గా మీరేం చూపించబోతున్నారో, అదిక్కడ ప్రాక్టికల్‌గా లేదు. ఇండియాకు విక్టోరియా మహారాణి క్వీన్‌గా ఉండి, లండన్ నుండి పరిపాలన సాగించినట్టుగా ప్రస్తుత నడుస్తున్న వ్యవహారం చూస్తే, చెట్టు క్రింద ఉండి పరిపాలన సాగిస్తానన్న ముఖ్యమంత్రి గారు కనీసం ఒక ఫంక్షన్ హాల్లోనైనా ఈ సభల్ని పెట్టి ఉంటే బాగుండేదనేది నా అభిప్రాయం.

ఉద్యోగుల సమస్యలు అర్థం చేసుకునే సెక్రటేరియట్, ఇతర కార్యక్రమాలను ఇక్కడ హైదరాబాదులో కొనసాగించినా, ఈ బడ్జెట్‌ను అక్కడే (ఆంధ్రప్రదేశ్‌లో) ఒక తాత్కాలిక ప్రాంగణంలో ప్రవేశపెట్టి ఉన్నట్లయితే బాగుండేది. పొలిటికల్ గవర్నెన్స్ అని ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. Yes, this is required. ఈ పొలిటికల్ గవర్నెన్స్ హైదరాబాదు నుండి మాత్రం కాదు. ఇది ప్రజల మధ్య నుండే రావాలని కోరుతున్నాను. లా అండ్ ఆర్డర్, అన్ని సుఖాలకు అలావాటు పడి ఇక్కడే ఉండాలా అని ప్రజలు మనల్ని అనుకోవడానికి వీల్లేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రభుత్వం, చట్టసభలు వీళ్లంతా ఏసీ గదుల్లో హైదరాబాదులోనే ఉండి మనల్ని పరిపాలించాలనే అభిప్రాయాన్ని, మనం ప్రజల్లో కల్పించడానికి ఏ మాత్రం అవకాశం ఉండకూడదు. So, it is better to shift immediately, if it is possible. Rule Andhra Pradesh from Andhra Pradesh not from Hyderabad. ప్రజలక్కడ, ప్రభుత్వమిక్కడ కొనసాగడం మంచిది కాదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రజల వద్దకు పాలన అనే ఒక నినాదాన్ని తీసుకువచ్చారు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఒక్క నిమిషం సార్. వీరు మాట్లాడిన తరువాత.. I think he is the last speaker. వీరి తరువాత నేను మాట్లాడాలా, లేక లంచ్ తరువాత మాట్లాడాలా?

MR.CHAIRMAN: After lunch, we will continue. ప్రభాకర్ రావు గారు కంప్లీట్ చేస్తారు. After that, we will have lunch break.

శ్రీ సి.రామచంద్రయ్యః మీరు లంచ్ బ్రేక్ ఎన్ని గంటలకిస్తారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఇవాళ వర్కింగ్ లంచ్ లేదండీ. బయటకు వెళ్లి రావాలి.

మిస్టర్ ఛైర్మన్ః ప్రభాకర్ రావు గారూ.. మీరు పూర్తి చేయండి.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః అయిపోయింది సార్. ప్రతిరోజూ ఇటీవల రాజధానికి సంబంధించిన వార్తలొస్తున్నాయి. మంత్రివర్యులు నారాయణ గారు ఇక్కడే వున్నారు. వినండి సార్. అధ్యక్షా...

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇప్పుడు రెండు గంటలయ్యింది. ఎల్‌ఓపి గారు మాట్లాడిన తరువాతే, రామకృష్ణుడు గారు రిప్లై ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ః ప్రభాకర్ రావు గారు మాట్లాడటం పూర్తి చేసిన తరువాత, we will go for lunch break.  Again we will meet in the evening at 04.30 PM.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః సార్, మంచి పరివర్తనకు తోడ్పడిన రాజకీయాన్ని ఇలాగే కొనసాగించుకుంటూ, ఫిబ్రవరిలో పూర్తి కావాల్సిన తంతుని ఆరు నెలల తరువాత పూర్తి చేసుకుంటున్నాము. ఆత్మ తృప్తి ప్రభుత్వం పొందుతున్నట్టు కనిపిస్తోంది. అధికార, ప్రతిపక్ష వర్గాలు, భౌతిక బలాలు, దుర్భాషా నైపుణ్యాలు ఉభయ సభల్లో కనిపిస్తున్నాయి. అంటే, ఇక్కడ లేవు సార్. ఉభయ సభలంటే అక్కడన్నాను. పేద, మధ్య తరగతి గుండె చప్పుడు ఇందులో కనపడటం లేదు. కనబడాలని కోరుకుంటున్నాను. కొత్త రాష్ట్రాన్ని నిజాయితీగా నిర్మించుకుందాం. దీన్ని కొత్త అవకాశంగా భావిద్దాము. కొత్త రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పని చేయాలని మనసారా కోరుతున్నాను. మామూలు మనిషిని గౌరవంగా బ్రతకనిచ్చే ప్రభుత్వాన్ని, బడ్జెట్‌ని, ఆర్థిక విధానాలను అవలంబిద్దాము. కొద్ది మంది కోసమే కాకుండగా, శ్రీశ్రీ గారు చెప్పినట్టుగా సహస్ర వృత్తులు, కులాల వారు దాసోహమనవలసిన పరిస్థితి నుండి ప్రజలను బయటకు తీసుకువద్దాం. పోరాటం అన్నింటికంటే పెద్దది. అందుకు అవసరమనుకుంటే ఆ పంథాని కూడా నిజాయితీగా ప్రారంభిద్దాము.

అధ్యక్షా, ఈ నూతన ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుకునేది ఒక్కటే. పేదరికంపై యుద్ధాన్ని ప్రకటించవలసిన అవసరముంది. ఈ బడ్జెట్లో దీన్ని పెట్టలేకపోయినా, 39 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. Below poverty lineకు దిగువున 39 శాతంగా ఉన్న ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ అది ఎదిగిందని చెప్పుకోవడానికి అవకాశం ఏ మాత్రం లేదు. 68 శాతం అక్షరాస్యత మాత్రమే ఉందని చెబుతున్న భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ దీన్ని అధిగమించాల్సిన అవసరముంది. ఇది కేరళతో పోటీ పడాలి. వెనుకబడిన రాష్ట్రాలు, దేశాలతో కాకుండా, మనకన్నా వెనక రెండు సంవత్సరాలు స్వాతంత్ర్యం తెచ్చుకున్న చైనాతో మనం పోటీ పడాలి. కాబట్టి, అవన్నీ పరిశీలించిన తరువాత మనది అవునన్నా, కాదన్నా ఫెడరల్ స్టేట్, సమైక్య భారత రాజ్యాంగం. రాష్ట్రాలు, కేంద్రాలు సహకరించుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరముంది. విడిపోయినటువంటి, విడగొట్టబడినటువంటి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వ సహాయం చాలా అవసరమౌతుంది. ఫెడరల్ స్ఫూర్తిని ఏమాత్రం విడవకుండా ముందుకు వెళ్లి, నవ్యాంధ్రప్రదేశ్‌ని నిర్మించాలంటే, ఈ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఉండాలని, ఆ పక్షాలకు న్యాయం చేయగలిగినప్పుడే, నూతనంగా నవ్యాంధ్రప్రదేశ్‌ని నిర్మించుకోగలమని చెప్పగలను. బడ్జెట్‌లో చాలా అంశాలు ఉన్నాయి. ఇది కనపడీ, కనపడనట్టుగా ఉన్నా కూడా, అంకిత భావం మాత్రం ఎక్కడో కనబడుతోంది. ప్రభుత్వం వారు సమయం అడుగుతున్నారు కాబట్టి, ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయి కాబట్టి, వాటి మీద యుద్ధం చేస్తామని కాకుండా, ప్రజలిచ్చినటువంటి తీర్పును గౌరవిస్తూ, ప్రభుత్వం ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, నాకిచ్చిన సమయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

MR.CHAIRMAN: We will meet at 04.30 PM in the Evening.

SRI C.RAMACHANDRAIAH: Sir, I may be excused to attend the Evening Session at 04.30. నాకు కొంచెం అర్జంటు వర్క్ ఉంది. నేను 04.30కు రాలేను. అందువల్ల, I need your permission.

MR.CHAIRMAN: Then who is the Speaker..

శ్రీ సి.రామచంద్రయ్యః ఇంక అలాంటి అవకాశం ఉండదు. నేను రానప్పుడు నేను ఎలా మాట్లాడగలుగుతాను సార్?

మిస్టర్ ఛైర్మన్: ఇంకా మాట్లాడవలసిన వాళ్లు ఇద్దరున్నారు. వారు మాట్లాడాక ఫైనాన్స్ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు.

శ్రీ సి.రామచంద్రయ్య: అక్కడ (అసెంబ్లీలో) అపోజిషన్ లీడర్ లేకుండానే రిప్లై ఇస్తున్నారు సార్. అందువల్ల ఇక్కడ కూడా అపోజిషన్ లీడర్ ఉండాల్సిన అవసరం మాకైతే కనిపించడంలేదు.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again at 04.30 PM today.

(Then the House adjourned at 2.01 p.m. to meet again at 4.30 p.m.)

***

సా.4.30, 4.40

**(AFTER LUNCH BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 4-30 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

***

## 2014-15 బడ్జెట్‌పై సాధారణ చర్చ – ఆర్థికశాఖామంత్రి ప్రత్యుత్తరం.

MR. CHAIRMAN: Now, Sri Kalidindi Ravikiran Varma will continue on General Discussion on the Budget.

శ్రీ కలిదిండి రవి కిరణ్ వర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, తూర్పు–పశ్చిమ గోదావరి) ః అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా, రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత సంక్షోభంలో ఉండి కూడా లోటు బడ్జెట్ ఉన్న ఈ తరుణంలో మొట్టమొదటిసారిగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు ముఖ్యమంత్రి గారిని, ఆర్థిక శాఖ మంత్రి గారిని కౌన్సిల్ తరఫున మనందరమూ కంగ్రాట్యులేట్ చేయాలి.

ఈసారి బడ్జెట్‌లో విద్యకు రూ.15,680 కోట్లు కేటాయించడం జరిగింది. దేశం కాని, రాష్ట్రం కాని అభివృద్ధి చెందాలంటే అక్షరాస్యత చాలా ముఖ్యం. ముఖ్యంగా, ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో అక్షరాస్యత శాతం 99 శాతం ఉన్న దేశాలే అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. రాష్ట్రంలో అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి ఈ బడ్జెట్ చాలా బాగా ఉపయోగపడుతుంది. మన రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 67 ఉంటే, దానిలో మేల్ 75.6 శాతం, ఫీమేల్ 59.7 శాతంగా ఉంది. ఆడపిల్లలకు ప్రత్యేకంగా ప్రైమరీ స్థాయి నుంచే స్కూల్స్‌ను పెట్టగలిగితే వారిలో అక్షరాస్యత శాతాన్ని పెంచవచ్చు. అంతేకాకుండా, ఈ పోటీ ప్రపంచంలో ఇంగ్లీషు భాషకు ప్రాధాన్యత ఉంది కాబట్టి ప్రైమరీ స్థాయిలో ప్రభుత్వ రంగంలో ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పుడు పంచాయతీకి నాలుగైదు ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. ప్రయివేటు సెక్టార్‌లో ఉన్న స్కూల్స్‌తో పోటీపడడానికి అనుగుణంగా పంచాయతీ స్థాయిలో ఉన్న ప్రైమరీ స్కూల్స్‌లో కనీసం ఒక దానినైనా ఇంగ్లీషు మీడియం స్కూల్‌గా మనం వెంటనే convert చేయగలిగితే ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే వారి సంఖ్యను పెంచవచ్చు. అంతేకాకుండా, స్కూల్ ఎడ్యుకేషన్‌లో రేషనలైజేషన్ అని చెప్పి ఒక్కొక్క స్కూల్‌లోనే రేషనలైజేషన్ పద్ధతి ప్రవేశ పెడితే స్ట్రెంగ్త్ తగ్గుతుంది కాబట్టి కనీసం గ్రామానికి ఒక ప్రైమరీ స్కూల్లో అయినా సరే క్లాస్ వైజ్‌గా కనీసం ఒక టీచర్ చొప్పున నియమించినా ఆ స్కూల్స్ బలోపేతం కావడానికి అవకాశం ఉంటుంది.

మన దేశంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌కు వచ్చేటప్పటికి నమోదు శాతం 18 మాత్రమే ఉంది. మన ప్రక్కనే ఉన్న చైనాలో మాత్రం 26 శాతం ఉంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కావచ్చు, టెక్నికల్ ఎడ్యుకేషన్ కావచ్చు, ఏ విద్యలోనైనా నాణ్యతను పెంచాలి. నైపుణ్యతను పెంచడానికి skilled development programmesను ఏర్పాటు చేయాలి. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా డిఈవో స్థాయిలో కాని, ఆర్‌జెడి స్థాయిలో కాని చిన్న, చిన్న సబ్ కమిటీలను వేసి డిగ్రీ కాలేజీలను, ఇంజనీరింగు కాలేజీలను కో–ఆర్డినేట్ చేసి TECHUIP ద్వారా మనం కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకువస్తే తప్పని సరిగా ప్రభుత్వ రంగంలోని డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు

బలోపేతం అవుతాయి. అంతేకాకుండా, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలలో ఇంటిగ్రేటెడ్ స్కిల్డ్ డెవలప్‌మెంట్ కొరకు NSEP అనే సెంట్రల్ గవర్నమెంట్ ప్రోగ్రాం ఉంది. ఆ ప్రోగ్రాంలో స్కిల్డ్ డెవలప్‌మెంట్ కొరకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ చాలా ఉంది. దానిని మనం తెచ్చుకోగలిగితే భారత దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద సమస్య అయిన నిరుద్యోగ సమస్యను తీర్చడానికి అవకాశం ఉంటుంది. మనకు ఎడ్యుకేషన్ ఒకటైతే, రేపు ఉద్యోగాల విషయానికి వచ్చే సరికి అక్కడ వేరే ప్లాట్‌ఫార్మ్ ఉంది. ఈ రెండింటిని మనం సమన్వయం చేయలేకపోవడంతో చాలా అవకాశాలను కోల్పోతున్నాం. వీటన్నింటి గురించి కూడా ముఖ్యమంత్రి గారు, ప్రధాన మంత్రి గారు కూడా చెప్పారు. నేషనల్ స్కిల్డ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద చాలా ఫండ్స్ ఉన్నాయి కాబట్టి సర్వీస్, టెక్నికల్, ఐటి, ఐటి ఎనేబుల్డ్ సెక్టార్లన్నింటిని మనం బలోపేతం చేసుకోవచ్చు. అంతే కాకుండా, IIITని, పెట్రోలియం ఇనిస్టిట్యూషన్‌ను తూర్పు గోదావరి జిల్లాలో ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపినందుకు ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖా మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర జనాభాకు తగిన విధంగా కనీసం రెండు మంచి యూనివర్శిటీలనైనా ఇవ్వవలసి ఉంది. Top 500 యూనివర్శిటీలలో మనకు రెండే యూనివర్శిటీలున్నాయి. వాటిని కూడా మనం బలోపేతం చేసుకోవాలి. Investment part వచ్చేటప్పటికి అంధ్రప్రదేశ్‌కు 975 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతం ఉందని గుర్తించడం జరిగింది. చాలా సంతోషం అది. ఎందుకంటే.. మనకున్న నిరుద్యోగ సమస్య తీరాలంటే ఇది చాలా తోడ్పడుతుంది. పొడవైన తీరప్రాంతం ఉందని గుర్తించి దానిని ఇండస్ట్రియల్ కారిడార్ చేశారు. దీనిద్వారా మనకున్న 13 జిల్లాలలో ఉన్న నాచురల్ రిసోర్సెస్ అయిన మినరల్స్, కోల్, బాక్సైట్, లైమ్‌స్టోన్, ఐరన్‌ఓర్ మొదలైనవన్నీ మనకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. చాలామంది మనకు పోర్టు ఎందుకు? ఎయిర్‌పోర్టు ఎందుకు అని అంటున్నారు. కాని, ఒక ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే, ఇన్‌స్టిట్యూషన్ రావాలంటే, ఇండస్ట్రీ, పోర్టు, ఎయిర్ పోర్టు ఈ మూడుంటికి లింకేజ్ ఉండాలి. ఈ మూడుంటికి లింకేజ్ ఉంటేనే బయట నుండి ఇనిస్టిట్యూషన్లు వచ్చి పెట్టుబడులు పెడతాయి. ఇన్వెస్ట్‌మెంట్లు ఉంటే ఆవకాశాలు వస్తాయి. Opportunities ఉంటేనే ఉద్యోగవకాశాలను కల్పించవచ్చు. ఉద్యోగవకాశాలుంటే Happiest Andhra Pradesh ను తయారు చేయవచ్చు. దీని కోసం ఒక దానికి ఒకటి లింకేజ్ ఉంది. ఏది ముందు అని అంటే అన్నింటిని కో-ఆర్డినేట్ చేసేటట్లుగా విజన్ ఉన్న ముఖ్యమంత్రి గారు కాబట్టి ఇవన్నీ బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. దీనిలోకి వచ్చేటప్పటికి నా సజెషన్ ఏమిటంటే.. 13 జిల్లాలకు సంబంధించి కోల్, బాక్సైట్, ఐరన్ ఓర్, లైమ్‌స్టోన్ వంటి number of productsకు సంబంధించి ఇక్కడే కనుక మనం పరిశ్రమలను పెట్టగలిగితే తద్వారా మనకు ఇండస్ట్రియల్ opportunities పెరుగుతాయి. దీనితోపాటు ఉద్యోగవకాశాలు కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది.

ఇరిగేషన్ విషయానికి వస్తే.. పోలవరం మనకు నిజంగా వరం. దీనికి 1941వ సంవత్సరంలోనే ఫౌండేషన్ స్టోనును వేసినా ఇప్పటి వరకు ఆ కల నెరవేదు. ఈ బడ్జెట్ ద్వారా ఆ కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషిస్తున్నాం. ప్రస్తుతం మనకు దాదాపు 2000 టిఎమ్‌సి నీళ్లు వృథా అవుతున్నాయి. ముఖ్యమంత్రి గారు 5 గ్రిడ్స్‌ను ఏర్పాటు చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. ఈ 5 గ్రిడ్లలో వాటర్ గ్రిడ్ చాలా crucial. వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసుకుంటే రాష్ట్రంలో కరవు జిల్లాలైన అనంతపురం, కడప, కర్నూలు వంటి వాటర్ లేని ప్రాంతాలకు ఉన్న నీటి సమస్యను తీర్చవచ్చు.

తరువాత, ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం విషయానికి వస్తే.. ఇది చాలా మంచి పథకం. ఎందుకంటే.. గ్రామీణ ప్రాంతాలలో నివసించే వాళ్లకు సరైన త్రాగు నీటి సౌకర్యం లేక అనేక రోగాలు వస్తున్నాయి. సరైన నీటి సౌకర్యాలు లేక పోవడంతో అక్కడ నివసించే ప్రజలకు డయేరియా, హెపటైటిస్, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, డెంగ్యూ మొదలైన రోగాలు వస్తున్నాయి. ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం వల్ల ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయడానికి మంచి అవకాశం ఉంటుంది. ఇది మంచి ప్రాజెక్టు కాబట్టి దీనిని నేను వ్యక్తిగతంగా స్వాగతిస్తున్నాను.

అంతే కాకుండా, అన్నా క్యాంటిన్లను సిటీలలో పెడతామని చెప్పారు. సరైన పౌష్టికాహారం లభించక గర్భిణీ స్త్రీలు అండర్ వెయిట్ ఉండడం వల్ల శిశు మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంది. దాదాపు 10 సంవత్సరాల క్రితం కేరళలో కూడా శిశు మరణాల రేటు ఎక్కువగానే ఉండేది. ఒకప్పుడు కేరళలో శిశు మరణాల రేటు 1000 కి 28-30 ఉంటే, అది ఇప్పుడు 12 కు తగ్గింది. కేరళ మనకు మంచి మోడల్. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేసరికి infant mortality రేటు 1000 కి 41గా ఉంది. దానిని మనం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే.. మనకున్న పాపులేషన్‌ను మనం అడ్వాన్టేజీగా తీసుకోవాలంటే mortalityని తగ్గించగలిగితే తప్పనిసరిగా మనం రేపు చైనాతో పోటీ పడగలం. దానికి ఈ అన్నా క్యాంటిన్లు ఇన్-డైరెక్ట్‌గా ఉపయోగపడుతాయని విశ్వసిస్తున్నాను. అదే కాకుండా, వాతావరణ పరిస్థితుల గురించి గౌరవ సభ్యులు కొంతమంది మాట్లాడారు. మనకున్న రిసోర్సెస్‌ను దుర్వినియోగం చేస్తే భవిష్యత్తు తరాల వాళ్లకు వాటర్ దొరకడం చాలా కష్టమవుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వెస్టరన్ కంట్రీస్, యూరోపియన్ దేశాలలో 'సేవ్ డ్రాప్ వాటర్' అని చెప్పి ఉద్యమాలు నడుస్తున్నాయి. అలాగే, ఇక్కడ కూడా సోషల్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలను పెట్టాలని కౌన్సిల్ తరఫున రెక్వెస్ట్ చేస్తున్నాను. మనం ఇక్కడ నుండి ఇనిషియేట్ చేసి వాటర్‌ను సేవ్ చేయగలిగితే భవిష్యత్తు తరాలకు మనం మేలు చేసిన వాళ్లమవుతాము.

అలాగే, చెట్లు నాటే కార్యక్రమాన్ని కూడా పెట్టారు. ఇది చాలా మంచి కార్యక్రమం. ఎందుకంటే .. క్లైమేట్ కండిషన్స్‌ను కంట్రోల్ చేయాలంటే మనం ఇటువంటి నీరు-మీరు-చెట్టు ప్రోగ్రాంలను పెట్టడం చాలా మంచిది. ఒక విజన్‌తో వచ్చే 40, 50 సంవత్సరాలలో మనం రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతను పెంచకుండా తగ్గించకలిగితే మానవాళికి చాలా మేలు జరుగుతుంది.

ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన ప్రాంతంలో ఉన్న చాలా పరిశ్రమలకు సంబంధించి కార్పోరేట్ ఆఫీసులు హైదరాబాద్‌లో ఉండడం వల్ల వాళ్లు ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులన్నీ ఇక్కడనే చెల్లిస్తున్నారు. రాష్ట్ర విభజన వల్ల వారు చెల్లించే పన్నులు మన రాష్ట్రానికి రాకుండా పోతున్నాయి కాబట్టి మన ప్రాంతంలో ఉన్న పరిశ్రమలకు సంబంధించిన కార్పోరేషన్ ఆఫీసులను 13 జిల్లాలలోని ఏ ప్రాంతానికైనా షిప్ట్ చేస్తే వాళ్లు చెల్లించే పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. పరిశ్రమలను అక్కడ ఏర్పాటు చేయడానికి 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తామని చెప్పడం చాలా సంతోషం కలిగిస్తుంది. ఇటువంటి మంచి ప్రోగ్రాములను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖ మంత్రి గారికి మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ యనమల రామకృష్ణుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, బడ్జెట్‌పై గౌరవ సభ్యులు దాదాపు 25 మంది వరకు మాట్లాడడం జరిగింది. సర్వశ్రీ బి.చంగల్ రాయుడు గారు, చంద్రశేఖర రావు గారు, ఆదిరెడ్డి అప్పారావు గారు, విటపు బాలసుబ్రహ్మణ్యం గారు, గాదె శ్రీనివాసులు నాయుడు గారు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి గారు, రుద్రరాజు పద్మరాజు గారు, నన్నపనేని రాజకుమారి గారు, వాకాటి నారాయణ రెడ్డి గారు, అంగర రామమోహన్ రావు గారు, కంతేటి సత్యనారాయణ రాజు గారు, పీరుకట్ల విశ్వప్రసాద్ గారు, పి. శమంతకమణి గారు, ఐలాపురం వెంకయ్య గారు, బచల పుల్లయ్య గారు, కె.ఎస్. లక్ష్మణరావు గారు, డి.వి. సూర్యనారాయణ రాజు గారు, ఆర్. రెడ్డప్ప రెడ్డి గారు, కెవివివి సత్యనారాయణ రాజు గారు, సుధాకర బాబు గారు, అంగూరి శివకుమారి గారు, డాక్టర్ గేయానంద్ గారు, వై. శ్రీనివాసులు రెడ్డి గారు, జూపూడి ప్రభాకరరావు గారు, రవి కిర ణ్ వర్మ గారు మాట్లాడారు. అందరికీ నమస్కారములు. నేను ముందుగా సభకు సారీ చెప్పాలి. ఎందుకంటే.. ఇక్కడ బడ్జెట్‌పై డిస్కషన్ జరిగేటప్పుడు ఒకసారి కూడా ఇక్కడ లేను. శాసన సభలో రిప్లై ఇవ్వడం కోసం, మిగతా ప్రశ్నలకు జవాబులు చెప్పడం కోసం అక్కడనే ఉన్నందున నేను ఇక్కడకు రాలేకపోయాను. రాలేకపోయినందుకు మరొక విధంగా భావించవద్దు. సభ్యులు ఏదైతే మాట్లాడారో, ఏదైతే సలహాలు ఇచ్చారో వాటన్నింటిని మా డిపార్ట్‌మెంట్ వాళ్లు నోట్ చేసుకొని నాకు బ్రీఫింగ్ చేశారు. సభ్యులు సూచించినటువంటి మంచి సూచలన్నింటిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. ఒకరోజులో చేయలేకపోయినా కూడా సందర్భం వచ్చినప్పుడు సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిశీలించి పాజిటివ్‌గా ఉన్న వాటిని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

రెండవది, శాసన పరిషత్తుకు సంబంధించినంతవరకు చూస్తే.. ఛైర్మన్ గారు అందరికంటే సీనియర్.

రాష్ట్ర విభజన సమయంలో మన రాష్ట్రానికి అనేక నష్టాలు, ఇబ్బందులు వచ్చాయి. ఈ నష్టాలను, ఇబ్బందులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం అందరి సహకారం కోరుతోంది. ఏపి రీ-ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లో కొన్ని వెసులుబాట్లు కల్పించారు. దాని వల్ల కొన్ని కాంప్లికేషన్స్ వచ్చాయి. ఆ కాంప్లికేషన్లను అడ్రస్ చేయడానికి ప్రభుత్వం కొన్ని ప్రయత్నాలు చేసింది. దానిలో ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లో ఉన్నటువంటి 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ ఇందుకు సంబంధించి ఆర్డినెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. అలాగే కొన్ని ఇష్యూలున్నాయి. వాటిని కూడా టేకప్ చేస్తున్నాం. దానిలో భాగంగానే కౌన్సిల్‌కు సంబంధించినంతవరకు, రాజ్యాంగం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 175 శాసన సభా నియోజకవర్గాలున్నాయి కాబట్టి 58 ఎం.ఎల్.సీ సీట్లు రావాలి. ఈ 58 సీట్లు మనకు రాలేదు. 50 సీట్లు మాత్రమే ఐడెంటిఫై చేయడం జరిగంది. రీసెంట్‌గా ఎన్నికలు జరపాలంటే కొంత కాంప్లికేషన్ ఉందని భారత ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక లెటర్ వ్రాసింది. ఎందుకంటే ఒక కేటగిరిలో 17 సీట్లనే అలాట్ చేశారు. దానిలో ఇప్పుడు ఎన్నికలు కనుక జరిగితే ఆ 17 exceed అవుతాయి. ఆ 17 సీట్లు exceed అవడం వల్ల, షెడ్యూల్ ప్రకారం మామూలుగా ఎన్నికలు జరిపితే ఇంకా ఎక్కువ అవుతున్నాయి కాబట్టి కాంప్లికేషన్ అవుతుందనే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల సంఘానికి ఇక్కడ నుండి లెటర్

వ్రాయడం జరిగింది. ఇందులో రెండు కాంప్లికేషన్లు ఉన్నాయి. ఒకటి, ఈ 17 సీట్లకు సంబంధించి. రెండవది, రాజ్యాంగం ప్రకారంగా 175 సీట్లలో మనకు రావలసిన సీట్లు రావాలి. అది కూడా రాష్ట్ర విభజన జరిగినప్పుడు సరైనటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ విధంగా జరిగింది. దీనికి సంబంధించి కూడా కేంద్ర ప్రభుత్వంతో టేకప్ చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి దీని గురించి కూడా ముఖ్యమంత్రి గారికి కూడా బ్రీఫ్ చేయడం జరిగింది. రెండవది, ఏ మూడు త గ్గించుకుంటారని ఎన్నికల సంఘం క్లారిఫికేషన్ అడగడం జరిగింది. మూడింటిని తగ్గించుకోవాలంటే ఇబ్బందికరమైన పరిస్థితులు కనబడుతున్నాయి. స్థానిక సంస్థలకు సంబంధించి ఇప్పుడు దాదాపు 11 వరకు ఖాళీలున్నాయి. (subject to correction) వీటికి కూడా ఎన్నికలు జరపాలి. హౌస్ కూడా fullfledged గా ఉండాలి. అదే విధంగా, రాజ్యాంగం ప్రకారం మనకు రావాల్సిన సీట్లు మనకు రావాలి. So that, we can accommodate more Members in our Council. దాని గురించి కూడా టేకప్ చేస్తాము.

సా.4.50

శ్రీ బి. చంగల్‌రాయుడు : 23 జిల్లాలలో 294 అసెంబ్లీ సెగ్మెంట్స్‌కు 90 కౌన్సిల్ స్థానాలు ఉన్నాయి. కానీ, 294 స్థానాలకు 1/3 తీసుకుంటే వాస్తవంగా 97 రావలసిన చోట 90 సీట్లకు కుదించబడింది. ఆ రోజు నా ప్రసంగంలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించాను. ఆంధ్రప్రదేశ్‌కు 57.68 రావాలి కానీ, ఇప్పుడు 50 మాత్రమే వస్తున్నాయి ఇక్కడ అన్యాయం జరిగింది అని చెప్పాను. తెలంగాణాకు మినిమమ్ 40 పెట్టాలి కాబట్టి, ఆంగ్లో ఇండియన్‌ను కూడా లెక్కవేసి 120గా తీసుకుని 40 సీట్లు చేశారు. విచిత్రమేమంటే రీ-ఆర్గనైజేషన్ బిల్లులో గవర్నర్ నామినేటెడ్ స్థానాలు కూడా తెలంగాణాలోనే ఎక్కువ ఇచ్చేశారు. కాబట్టి, మొదట్లోనే అక్కడ లోపం జరిగి ఉండాలి. ఇప్పుడు,దానిని రెక్టిఫై చేసి ఈ సభలో ఒక తీర్మానం చేస్తే, దానిని కేంద్ర ప్రభుత్వం వారు రెక్టిఫై చేస్తామని చెప్పినట్లు నాకున్న సమాచారం. దీనిపై మంత్రిగారు లోతుగా చూడాలని కోరుతున్నాము. మనకు 58 సంఖ్యాబలం తప్పకుండా ఉండాలి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఏదేమైనప్పటికీ మనకు రాజ్యాంగం ప్రకారం రావలసిన సీట్లు రాలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు 58 సీట్లు రావలసిన చోట 50 మాత్రమే ఉన్నాయి. ఒక థియరీ ప్రకారం కంబైన్డ్ స్టేట్ అయితే 90 సీట్లు దాటకూడదు. విడిపోతే మొత్తం సీట్లలో 1/3 రావాలి. 1/3 లోపు వచ్చినా ఫరవాలేదు అనుకుంటే – we have to forego the seats. ఫోర్‌గో కావలసిన అవసరం కూడా లేదనేది ప్రభుత్వ ఆలోచన. అందుచేత గౌరవసభ్యులు చెప్పినట్లు దీనిపైన వివరంగా ఎగ్జామిన్ చేస్తాము. ఈ సభ సెప్టెంబరు, 6వ తేదీ వరకు జరుగుతుంది కాబట్టి మా నాయకులతో కూడా మాట్లాడి అవసరమనుకుంటే రిజల్యూషన్‌ను కూడా పాస్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. అందులో అనుమానమేమీ లేదు. రెండవ విషయమేమంటే, ఒక్క కౌన్సిల్ పైనే కాకుండా, విభజన ప్రభావం ఇతర రంగాలపైన కూడా ఉన్నది. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఈ విభజనలో కొన్ని అనామలీస్ ఉన్నాయి. ఆ అనామలీస్‌ను సర్దవలసిన అవసర మున్నది. అందుకు ఏమిచేయాలనేదానిపై కూడా, అవసరమైతే మాండేట్‌ను కూడా తీసుకోవడం జరుగుతుంది. ఈ చట్టంలో పరిపాలనపరమైన ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులను కూడా చూస్తే, విభజన జరిగిన తరువాత ఫిస్కల్ పారామీటర్స్ దెబ్బతిన్నాయి. రాష్ట్రం కలిసిఉన్నప్పుడు FRBM Act ఉండేది. దానిప్రకారం ఫిస్కల్ మేనేజ్‌మెంట్ ప్రాపర్‌గా చేశారు.

అప్పుడు నేను ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు దీనిని మొదలుపెట్టడం జరిగింది. మీడియం ఫిస్కల్ టర్మ్ పాలసీ కింద కొన్ని టార్గెట్స్ పెట్టాము. 2000వ సంవత్సరంలో నేను ఆర్థికశాఖామంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ విషయమై చాలా సమస్యలు ఎదుర్కొన్నాము. వాటిని సెట్‌రైట్ చేయడానికి చాలాకాలం పట్టింది. 2003వ సంవత్సరానికల్లా ఫిస్కల్ పారామీటర్స్ అన్నీ కంట్రోల్‌లోకి వచ్చాయి. మనమే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా అలాగే ఉన్నాయి. Medium Term Fiscal Policy అనేదానిని అప్పుడు తయారు చేశాము. అందులో R.D., F.D., Debt ఎంత ఉండాలి అనేదానిపై ఈ పారామీటర్స్ ప్రకారం రావడం జరిగింది. తరువాత వచ్చిన ప్రభుత్వం ఏ విధంగా చేసినప్పటికీ విభజన జరిగిన నేపథ్యంలో ఈ రోజు ఆర్థికంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. ఆర్.డి. తీసుకుంటే, ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్టులో ప్రిస్క్రైబ్ చేసినదానికంటే దాదాపు ఎక్కువగా ఉన్నది. ఫిస్కల్ డెఫిసిట్ తీసుకున్నా ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్టులో కంటే ఎక్కువగా ఉన్నది. అదే విధంగా Debt percentage to GSDP తీసుకుంటే దాదాపు 19+ ఉన్నది. ఆ శాతంలో ఉండడం వల్ల గ్యారంటీలు కొంతవరకు అదుపులో ఉన్నాయి. Fiscal health బాగాలేకపోతే indications బాగాలేకపోతే భవిష్యత్తులో అప్పులు తెచ్చుకోవడానికి గానీ, ఇంకేదైనా నెగోషియేట్ చేయడానికి గానీ వీలుపడదు. ఆర్‌బిఐ, కేంద్రప్రభుత్వం కూడా ఒప్పుకోరు. ముందు ఈ బైఫర్‌కేషన్ యాక్టు వల్ల వచ్చిన ముఖ్య సమస్యలు చూసుకుంటూ ఫిస్కల్ పారామీటర్లను క్రాస్ చేస్తున్నాము. దానివల్ల ఇబ్బంది వస్తున్నది. 3 శాతం లోపు ఉన్న రెవెన్యూ డెఫిసిట్ 4+ ఉన్నది. ఫిస్కల్ డెఫిసిట్ 7ప్లస్ ఉన్నది. వీటన్నింటినీ సెట్‌రైట్ చేయవలసిన అవసరం ఉన్నదన్న ఉద్దేశ్యంతో అనామిలీస్‌ను సెట్‌రైట్ చేసుకోకపోతే భవిష్యత్తులో ఫిస్కల్ హెల్త్ కూడా బాగుండదు. అప్పుడు మనం ఇబ్బందులు పడే ప్రమాదం ఉన్నది. FRBM Act రెండు రాష్ట్రాలకు సంబంధించినది. విభజన తరువాత దానిమీద వర్క్అవుట్ చేసి మీడియమ్ టర్మ్ ఫిస్కల్ పాలసీని తయారుచేయమని చెప్పాము. దానిని తయారు చేసిన తరువాత ప్రతి క్వార్టర్‌కి సభలో సమర్పించవలసిన బాధ్యత గురించి కూడా ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్టులో ఉంటుంది. ఈ యాక్టు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రత్యేకంగా ఉండాలి. మొన్న ముఖ్యమంత్రిగారు కేంద్ర ఆర్థికమంత్రిగారి దగ్గరకు వెళ్లినప్పుడు FRBM Actను అమెండ్ చేసుకోవడానికి వీలుగా, మా ఫిస్కల్ పారామీటర్లను రీ ఫిక్స్ చేసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా కోరాము. రాష్ట్రం విడిపోయింది కాబట్టి ఏ విధంగానైనా ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్టును చేయవలసిన అవసరం ఉంది. అందుకు మా శాఖ Medium term fiscal policyని తయారు చేసినప్పుడు ఈ సభకు కూడా సమాచారం ఇవ్వడం జరుగుతుంది. అడ్మినిస్ట్రేషన్ విషయంలో కూడా ఎమ్‌సెట్ ఎంట్రెన్స్ విషయంలో కూడా conflicts వచ్చాయి. ట్యూషన్ ఫీజులదగ్గర conflicts వచ్చాయి. దానిని కూడా ultimateగా resolve చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. విభజన కారణంగా పరిపాలనా పరంగా కూడా చాలా సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలను పరిష్కరించుకునే విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఈ సభ యొక్క సహకారం కూడా కావాలని కోరుతున్నాను. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన అంశం ఇది. ఆంధ్రప్రదేశ్‌లో నిరాటంకంగా సంక్షేమ అభివృద్ధి జరగాలంటే మనకు తగినన్ని నిధులు లేకపోతే ఏమీ చేయలేరు. అందువల్ల పరిపాలనా పరంగా, ఆర్థికపరంగా యాక్టులో వచ్చిన సమస్యలను పరిష్కరించుకునే సందర్భంలో ప్రభుత్వ ప్రయత్నానికి ఈ సభలోని గౌరవ సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. లీగల్‌గా కొన్ని సమస్యలున్నాయి. వాటిని కూడా పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. సభ్యులందరికీ గౌరవప్రదంగా నేను మనవిచేసేదేమంటే – ఇది సంవత్సరానికి సరిపడా బడ్జెట్ కాదు. రాబోయే పదిమాసాలకు సంబంధించిన బడ్జెట్ ఇది. అక్టోబరు నుండి ఇది అమలులోకి వస్తుంది. రూ.85వేలకోట్లు నాన్‌ప్లాన్ అయినా, రూ.26వేలకోట్ల పైచిలుకు ప్లాన్

అయినా, ఇది పదినెలలకు మాత్రమేనని గ్రహించాలి. ప్లాన్ వరకూ అయితే బడ్జెట్ తక్కువే పెట్టడం జరిగింది. కాకపోతే, మనకున్న రెవెన్యూస్‌ని ఏ విధంగా ఎఫెక్టివ్‌గా ఉపయోగించుకోగలమనే ఉద్దేశ్యంతో ప్లాన్‌ని అనవసరంగా ప్లాన్ కూడా బూస్టప్ చేయకుండా, పదిమాసాలకు ఎంత ఖర్చుచేయగలమనే ఎస్టిమేషన్‌తో ఇవ్వడమైంది. అలకేషన్ విషయంలో కూడా ఒక్కో శాఖకు తక్కువ, మరో శాఖకు ఎక్కువ రావచ్చు. By and large all Departments all schemes కి తగినవిధంగా ఈ బడ్జెట్‌లో చూపించడం జరిగింది. కొన్ని స్కీమ్సుకి తగినవిధంగా బడ్జెట్ కేటాయించలేదనే విమర్శ కూడా వస్తున్నది. సంబంధిత శాఖ డిమాండ్ చూస్తే ఆ విధంగా ఉంటున్నది. ఇరిగేషన్‌కు తక్కువ కేటాయించారని అంటున్నారు. బడ్జెట్ సమీక్ష చేసినప్పుడు ఇరిగేషన్ ప్లాన్‌కు తక్కువ పెట్టడానికి గల కారణం నేను ఆ శాఖ మంత్రిగారికి కూడా వివరించాను. గత మూడు సంవత్సరాలలో యావరేజి ఎక్స్‌పెండిచర్‌ను తీసుకుని ఈ సంవత్సరం ప్లాన్ పెట్టడం జరిగింది. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అలకేషన్ ఎక్కువ పెడుతున్నారు గానీ, ఖర్చు తక్కువ అవుతున్నది. ఆ ఖర్చు కూడా ఎఫెక్టివ్‌గా ఉండడంలేదు. ఖర్చుకు తగ్గట్టుగా ఏకరేజ్ కూడా రావడం లేదు. అయితే, బడ్జెట్‌లోఅందరికీ తెలిసిన విషయమేమంటే ఒక స్కీముకి టోకెన్ గ్రాంట్ పెడతాము. ఒక స్కీముకి కనీసం రూ.2000కోట్లు ఖర్చవుతుంది అనుకుంటే రూ.50కోట్లు మాత్రమే కేటాయించారు అని ఇంతకుముందు ఒక గౌరవసభ్యులెవరో కామెంట్ చేశారు. ఇది టోకెన్ గ్రాంట్ అధ్యక్షా. రెవెన్యూ గురించి మేము అదనంగా ప్రయత్నం చేస్తున్నాము. ఒకవైపు టాక్సు వేయలేము. ఎందుచేతనంటే మన రాష్ట్రంలో టాక్సు శాతం ఎక్కువగా ఉన్నది. కొత్త టాక్సు వేసి ప్రజలను ఇబ్బందిపెట్టే సందర్భం రాకూడదనే ఉద్దేశ్యంతో టాక్సు ఫ్రీ బడ్జెట్ పెట్టాము. ఏ స్కీముని కూడా మేము వదలలేదు. ఉదాహరణకు రుణమాఫీకొరకు రూ.5000కోట్లు పెట్టారని గౌరవసభ్యులకు అనుమానం రావచ్చు. కరక్టే, ఎందుకు పెట్టామంటే ఈ విషయంలో పార్టీ కమిట్‌మెంట్, గవర్నమెంట్ కమిట్‌మెంట్ ఉన్నది. మ్యానిఫెస్టోలో ఉన్నది. We can't go back on our commitment. పోనీ, పెట్టకుండా ఉండచ్చు కదా అని మా దగ్గర ఆర్గ్యుమెంట్ కూడా జరిగింది. పెట్టకుండా ఉండలేము. ఎందుకంటే ఇది ఛాలెంజ్ చేసి పెట్టిన స్కీము కాబట్టి ప్రభుత్వం తరఫున రూ.5000కోట్లు పెట్టాము. రేపు ఎంతైనా ఖర్చుపెట్టేందుకు అవకాశం ఉండేవిధంగా దీనిని పెట్టడం జరిగింది.

సా. 5.00

అయితే, రుణమాఫీకి సంబంధించినంతవరకూ ప్రభుత్వం ఒకవైపు రూ. 5 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. రెండవవైపు వీలైనంతవరకూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఒప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. కానీ, నిన్న, మొన్నా తెలిసిన సమాచారం ప్రకారం వారు నాలుగు జిల్లాలకే రుణాలను రీషెడ్యూల్ చేస్తామని చెబుతున్నారు. అది కూడా 120 మండలాలకే చేస్తామని చెబుతున్నారు. ఏదిఏమైనా, రిజర్వు బ్యాంకుతో పర్స్యూ చేస్తాము. వారు సహకరించకపోయినా, ఆ భారాన్ని మోయడానికి కూడా మేము సిద్ధపడ్డాము.

మరో విషయం, కొన్ని కార్పోరేషన్ల రెవెన్యూను తీసుకుని సెక్యూరిటైజేషన్ చేస్తే లోన్లు వస్తాయి. ఆలోన్లు ఒక స్పెషల్ పర్పస్ కోసం మనం ఖర్చు చేయడానికి ఉపయోగపడతాయి. ఉదాహరణకు, సుమారు రూ. 45 వేల కోట్లు వరకూ రుణమాఫీ కోసం ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. అందుచేత, ఈ మూడు, నాలుగు ఛానల్స్‌లో ఏ ఛానల్ క్లిక్ అయినా కొంత రిలీఫ్ వస్తుంది. ఏది ఏమైనప్పటికీ, రైతులకు, డ్వాక్రా గ్రూపులకు, బలహీన వర్గాలకు, చేనేత వర్గాలకు

ఏవైతే హామీలు ఇచ్చామో ఆ హామీలను తు.చ. తప్పకుండా నెరవేరుస్తామని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో కూడా కొంతమంది విమర్శించడం జరుగుతోంది. ఈ సభలో కొందరికి కొన్ని అనుమానాలుండవచ్చు. వారికున్న అన్ని సందేహాలను నేను స్పష్టీకరించదలిచాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో వచ్చిన సమస్యల గురించి సభ్యులందరికీ తెలుసు. ఇక్కడ లోకల్, నాన్ లోకల్ విషయంలో గొడవ వస్తే, సుప్రీంకోర్టు కూడా స్పష్టతను ఇవ్వడం జరిగింది. ఆర్టికల్ 371 'డి' ప్రకారం జోనల్ రెగ్యులేషన్‌లో 7 సంవత్సరాలలో 4 సంవత్సరాలు ఒకేచోట ఉంటే వారు లోకల్‌గా పరిగణించబడతారు. కానీ, ఇక్కడ అధికారంలో ఉన్న ప్రభుత్వం దానికి అంగీకరించడం లేదు. మధ్యవర్తిత్వంగా సలహా సంఘంలో ఉన్న గవర్నర్‌గారితో కూడా మేము మాట్లాడడం జరిగింది. ఏదిఏమైనా, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విద్యార్థులు నష్టపోకుండా ఇక్కడున్న ప్రభుత్వంతో కూడా నెగోషియేట్ చేస్తాము. ఈ విషయంలో ఇంకా కేంద్రప్రభుత్వంతో కూడా మాట్లాడతాము. వారు కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో కనుక ఉన్నట్లయితే అల్టిమేట్‌గా మన రాష్ట్ర విద్యార్థులకు మన బడ్జెట్‌నుంచి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేస్తామని నేను ఖచ్చితంగా తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. దానిలో ఎటువంటి అనుమానం లేదు. ఆంధ్రప్రాంత విద్యార్థులు ఎక్కడ చదువుకున్నా కూడా వారు నష్టపోకుండా ఉండేందుకు తగిన అన్ని చర్యలు తీసుకుని వారికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ మొత్తాన్ని చెల్లించడం జరుగుతుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈనాడు రాష్ట్ర విభజన సందర్భంగా మన రాష్ట్రానికి జరిగిన అన్యాయం చూస్తే మనకు వచ్చిన పన్ను వాటా చాలా తక్కువగా ఉంది. మన రాష్ట్ర జనాభా 58 శాతానికి పైగా ఉంది. పన్ను వాటా చూస్తే రెండు రకాలుగా ఉంది. కమర్షియల్ ట్యాక్స్‌లో ఇక్కడ ఎక్కువ శాతం పోతుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పద్ధతి ప్రకారం చూస్తే, ఇక్కడ వారికి ఎక్కువ శాతం మనకు తక్కువ శాతం ట్యాక్స్ వస్తుంది. జూలై నెలలో ఎవరి పన్నులు వారే వసూలు చేసుకోవడం జరిగింది. దాంట్లో కూడా కొంత నష్టం జరిగింది. ఏదిఏమైనా రాష్ట్ర విభజన వల్ల ట్యాక్స్ షేరింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందనేది చాలా స్పష్టంగా ఉంది. దానిని ఏ విధంగా భర్తీ చేసుకోవాలనేది కూడా ఆలోచిస్తున్నాము.

మరొక విషయం, ఆస్తుల మరియు అప్పుల విభజన. రాష్ట్ర భౌగోళిక ప్రాంతం ఆధారంగా ఆస్తుల విభజన చేయాలని చట్టంలో చెప్పారు. ఆ విధంగా చేసినట్లయితే మనకు ప్రాబ్లమ్ వస్తుంది. ఎందుకంటే, ఎక్కువ కార్పోరేషన్ కార్యాలయాలు, అన్ని శాఖలకు చెందిన ప్రధాన కార్యాలయాలన్నీ హైదరాబాదులోనే ఉన్నాయి. వాటిని ఏ విధంగా విభజించాలనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఒకవేళ వాటిలో సగం ఇస్తారా, మనం ఉండేది పది సంవత్సరాలే కదా! సగమే తీసుకుంటే ఏమి చేస్తాము, ఆ తర్వాత ఏ విధంగా చేస్తారు, వాటి విలువ కట్టి జనాభా ప్రాతిపదికగా ఇస్తారా అనేవి ఇంకా ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి. అందుచేత, ఆస్తుల విభజనలో మనకు అన్యాయం జరిగిందనేది మేము ఐడెంటిఫై చేయడం జరిగింది. అప్పులకు సంబంధించి ఈనాడు దాదాపు ఉమ్మడి రాష్ట్రంలో రూ. 1.73 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయి. అప్పులు మాత్రం జనాభా ప్రాతిపదికన విభజించమని చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం రూ. 1.73 లక్షల కోట్ల అప్పులలో 58 శాతం, తెలంగాణ రాష్ట్రానికి 42 శాతం అప్పులు వస్తాయి. ఆంధ్రప్రదేశ్

రాష్ట్రానికి అప్పులు ఎక్కువగా, ఆస్తులు తక్కువగా, ట్యాక్స్ షేర్ కూడా తక్కువగా వస్తున్నాయి. ఇటువంటి కష్టనష్టాలు, సమస్యలన్నీ ఈ ప్రభుత్వం ముందున్నాయి. ఈ కష్టాలు తీర్చుకోవడం ఒకవైపు, రెవెన్యూ తక్కువగా ఉండడం మరొకవైపు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంకొకవైపు ఉండడం వల్ల ఈ బడ్జెట్ వీటన్నింటినీ బ్యాలెన్స్ చేసే బడ్జెట్ తప్ప మరొక బడ్జెట్ కాదని కూడా ఈ సందర్భంగా సభకు నేను మనవిచేస్తున్నాను. ఏదిఏమైనా, పది నెలల బడ్జెట్ కాబట్టి వీలైనంతవరకూ ఉన్న రెవెన్యూ మొత్తాన్ని కూడా సర్దుబాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఏదైనా చెల్లింపులు ఉంటే వాటిని కూడా చేయడం జరుగుతుంది.

మన రాష్ట్రానికి కొన్ని సహజ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. దాదాపు 1000 కిలోమీటర్ల మేర కోస్తాతీర ప్రాంతం మరియు పోర్టులున్నాయి. పోర్టులతోపాటు ఎయిర్‌పోర్టులను కూడా ప్రపోజ్ చేస్తున్నాము. అదేవిధంగా, మైన్స్, గ్యాస్ వంటి సహజ వనరులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ కూడా మనం ఉపయోగించుకుని పెట్టుబడులను తీసుకురాగలిగితే మనకు వచ్చే ఆదాయం ఎక్కువగా పెరగడానికి అవకాశముంది. ఉదాహరణకు, విశాఖపట్నంలో ఒక ఎల్.ఎన్.జి. మరియు కాకినాడలో ఒక ఎల్.ఎన్.జి. కోసం శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ రెండూ కలిపి దాదాపు రూ. 8 వేల కోట్లు వరకూ ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది. అంతేగాక, అవి రెండూ అమలులోకి వచ్చిన తర్వాత దాదాపు రూ. 3 వేల కోట్లు వరకూ వ్యాట్ రూపంలో రావడానికి అవకాశముంది. అందుచేత, అటువంటి పరిశ్రమలను అభివృద్ధి చేసుకుంటే మన రాష్ట్రానికి పెట్టుబడులు కూడా వస్తాయి. దానితో పాటు ట్యాక్సులు కూడా వస్తాయి. అందుచేత, ఎవరిమీద అదనపు ట్యాక్సులు కూడా వేయనవసరం లేదు.

వ్యవసాయరంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. కేవలం రుణమాఫీ మాత్రమే కాదు. వ్యవసాయం అనేది లాభసాటిగా ఉండాలి. లాభసాటిగా లేకపోతే ఒకవైపు వ్యవసాయ కార్మికులు ఇబ్బంది పడుతూ గ్రామాలు వదలివేసి వలసపోతున్నారు. రైతులు కూడా వ్యవసాయం వదలివేసి కూలీలుగా మారి వీరు కూడా వలసపోతున్నారు. భారతదేశం వ్యవసాయదేశం, మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. అదేవిధంగా, మనమంతా గ్రామీణ ఆర్థికవ్యవస్థ మీద ఆధారపడి ఉన్న పరిస్థితి ఉంది. గ్రామీణ ఆర్థికవ్యవస్థ బాగుంటేనే తలసరి ఆదాయం పెరగడానికి అవకాశముంటుంది. ప్రజల కష్టాలు తీరి పేదరికం పోవడానికి అవకాశముంటుంది. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 73 శాతం ప్రజలు నివసిస్తూ ఉన్నారు. రైతులు కూడా నేడు పేదవారిగా మారిపోయే పరిస్థితి నేడు మనకు కనపడుతోంది. అందుచేతనే, వ్యవసాయ రంగానికి నేడు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కష్టమైనప్పటికీ కూడా రుణమాఫీ చేయాలనే ఒక నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఆనాడు మా నాయకుడు పాదయాత్ర చేసే సమయంలో మేము రుణమాఫీ గురించి కాలిక్యులేట్ చేయడం జరిగింది. కాలిక్యులేట్ చేసిన తర్వాతనే ఆనాడు ప్రకటించడం జరిగింది. నేడు కొత్తగా చేసింది కాదు. ఎందుకంటే, పాదయాత్ర సమయంలో రైతులను కలిసినా, డ్వాక్రా సంఘాలను కలిసినా ఆయనకు కొన్ని వినతిపత్రాలు వచ్చేవి. ఆ వినతిపత్రాలను మాపార్టీ కార్యాలయానికి పంపిస్తే, మేము వాటిని సాధ్యాసాధ్యాలను వర్కవుట్ చేసిన తర్వాత మేము అనౌన్స్‌మెంట్ చేసేవాళ్లం. పాదయాత్రలో అక్కడుండే రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు కాలిక్యులేట్ చేసిన తర్వాతే ప్రకటించాము. కాలిక్యులేటెడ్ రిస్క్ ఉందని తెలిసి కూడా మేము రుణమాఫీపై ప్రకటన చేయడం జరిగింది. అందుచేతనే, నేడు ప్రజలంతా, ముఖ్యంగా రైతాంగం మాకు అధికారం ఇచ్చారు. వారు

ఇచ్చినటువంటి అధికారంతో వారికి ఉపయోగపడే పనులను చేయవలసిన అవసరముంది. రుణమాఫీ పథకం కోసం రూ. 45 వేలకోట్లు అయినా, ఇంకా ఎక్కువగా అయినా, సూత్రప్రాయంగా క్యాబినెట్ భేటీ ద్వారా రాష్ట్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికోసం అన్ని వివరాలతో, చాలా స్పష్టంగా జి.ఓ.నెం. 174 ను కూడా ప్రభుత్వం జారీచేయడం జరిగింది. అయినప్పటికీ, కొందరికి ఏదో ఒక అనుమానం ఉంది. ఈ పథకం కోసం రూ. 87 వేలకోట్లు లేక రూ. 1 లక్ష కోట్లు ఖర్చవుతుంది, ఆ మొత్తంలో ప్రభుత్వం ప్రస్తుతం ఎంత రిలీజ్ చేస్తుందనే అనుమానం కూడా ఉంది. దానిని కూడా క్లారిఫై చేయవలసిన అవసరముంది. వ్యవసాయానికి సంబంధించినంతవరకూ లోన్ మొత్తం రూ. 87 వేల కోట్లు. దానిలో ఎస్.టి. ఉంది, ఎల్.టి. ఉంది మరియు ఎం.టి. కూడా ఉంది. మేము చాలా స్పెసిఫిక్‌గా ఎస్.టి.కి సంబంధించినంతవరకూ రుణమాఫీ చేయడం జరుగుతుందని చెప్పాము. అందుచేత, ఎల్.టి. మరియు ఎం.టి. కూడా చూస్తే సుమారు రూ. 20 వేల కోట్ల వరకూ పోతుంది. మిగిలిన మొత్తం రూ. 60 వేలకోట్లు ఉంటుంది. ఆ రూ. 60 వేల కోట్లలో మేము పెట్టిన పాలసీ ప్రకారం రుణమాఫీ రూ. 1.5 లక్షలు ఒక కుటుంబానికి అంటే, పైనున్న మొత్తంలో రూ. 1.5 లక్షలు కంటే ఎక్కువ మొత్తం అప్పుగా తీసుకున్నవారు కూడా ఉంటారు కాబట్టి వారికి రుణమాఫీ పథకం వర్తించదని మేము జారీచేసిన జి.ఓ.లో స్పష్టంగా చెప్పడం జరిగింది. అందుచేత, మేము రీజనబుల్‌గానే లెక్కవేయడం జరిగింది. నిజానికి రూ. 40 వేల కోట్లు నుంచి రూ. 50 వేల కోట్లు అంటే రాష్ట్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి మోయలేని భారం. అయినప్పటికీ, ఒక నిర్ణయం తీసుకుని దానిని అమలుచేయాలనే పట్టుదలతో ఉన్నాము. అందుకనే, అనేక ఆప్షన్లను కూడా వెదుకుతున్నాము. చాలావరకూ సక్సెస్ అయ్యే పరిస్థితే ఉంది. అందుచేత, రూ. 87 వేలకోట్లు మొత్తం పంట రుణాలు కాదు. వాటిలో సుమారు రూ. 60 వేలకోట్లు వరకూ పంటరుణాలు ఉంటాయి. ఆ మొత్తంలో మేము ఇచ్చిన గైడ్‌లైన్ల ప్రకారం రూ. 45 వేల కోట్ల వరకూ రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రైతాంగానికి మరియు ప్రజలకు కూడా ఈ సందర్భంగా ఈ సభ ద్వారా నేను మరొకసారి తెలియజేస్తున్నాను.

రెండవ క్లారిఫికేషన్ కోసం ఆ జి.ఓ.లో ఒక పేరాగ్రాఫ్‌లో చెప్పడం జరిగింది. ఆ పేరాగ్రాఫ్‌లో డిసెంబర్ నెల నుంచి మార్చి నెల వరకూ తీసుకున్న లోన్లకు ఈ పథకం వర్తించదట అనే విషయంలో ఆ మూడు నెలల గురించి స్పష్టంగా చెప్పవలసిన అవసరముంది. ఎందుకంటే, చాలా క్యాటగారికల్‌గా మేము ప్రకటించడం జరిగింది.

సా. 5.10

2008వ సంవత్సరంలో యూపిఏ-II ప్రభుత్వం అనౌన్స్ చేసినప్పుడు కూడా దేశమంతా కలిపి రూ. 60వేలకోట్లు మాత్రమే చేశారు. ఇక్కడ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.40–45వేల కోట్లు మాఫీ చేస్తున్నామనే విషయాన్ని చెప్పుకోవల్సిన అవసరమని కూడా ఈ సందర్భంగా చెబుతున్నాను. రెండవదేమనగా డిసెంబరు నుంచి మార్చివరకు ఉన్న ఆ మూడు నెలలు సమయంలో ఎవరైతే మేము ఇచ్చినటువంటి పిలుపుకి, మీరు లోను కట్టండి, మేము మాఫీ చేస్తామని చెప్పిన దానికి రెస్పాండ్ అయ్యారో ఈ స్కీమ్ వర్తిస్తుందనేది ఒక క్లారిఫికేషన్.

(ఈ సందర్భంలో అధికారపక్షం వారు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అందుచేత లోన్ వేవర్స్ ఎవరికీ అనుమానం అక్కరలేదు. కాకపోతే ఎప్పటిలోగా చేస్తారు, ఎప్పుడు మొదలు పెడతారు అంటే వీలైనంత త్వరలోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మరొక్కసారి ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా చాలా స్కీమ్స్ ఉన్నాయి. ఈ స్కీమ్స్ అన్నీ కూడా చెయ్యాలి. మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతో మేము ఇప్పటికే ప్రమాణస్వీకారం చేసిన రోజున ఐదు స్కీమ్స్ తీసుకొని ఎన్‌టిఆర్.సుజల పథకం చేపట్టాం.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : వ్యవసాయానికి, రుణమాఫీలకు సంబంధించి గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారు వివరణ ఇచ్చారు, సంతోషం. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయునప్పుడు గానీ, వారి ప్రసంగంపై మన సభలో జరిగిన చర్చలో గానీ సభ్యులు ఎక్కువుగా రిఫర్ చేసింది కౌలు దార్లుకు ఇచ్చిన లోన్‌ను, కౌలుదార్లును ఎలా గుర్తిస్తారు, వారికి రుణ మాఫీ ఎలా వర్తింపు చేస్తారు అని ఎక్కువుగా చర్చ జరిగింది. నేను గౌరవ ఆర్థిక మంత్రిగారిని ఆ విషయంపై వివరణ ఇవ్వాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా , రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ విషయంలో రూ.1.50 లక్షలకు పరిమితం చేసింది. భార్యా, భర్త ఇరువురు చెరో రూ.1.00 లక్ష రుణాలు పొందినట్లైతే, దానికి సంబంధించి మీరు చెప్పినట్లుగా అనుకున్న సమయానికి రుణం తిరిగి చెల్లించినట్లైతే వారికి వడ్డీలేని రుణం ఇవ్వచ్చు. కానీ ఈ రోజున వారు చెల్లించాల్సిన రుణాలు ఆలశ్యం అయిన కారణంగా 12 శాతం ప్రకారం రూ.12,000 చొప్పున అంటే మెత్తం రూ.24000 బకాయి ఏర్పడింది. కానీ మీరేమంటున్నారు. మీరు కట్టండి మేము తిరిగి మీకు ఇస్తాం అంటున్నారు. మీ పరిమితి రూ.1.50 లక్షల వరకే ఉంది. వడ్డీ కట్టడం ఆలస్యం అయితే రూ.24000 రూపాయలు అధనంగా ఇంకా చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీ రూ.24000 కూడా మీరు కడతారా లేకపోతే రూ.1.50 లక్షలకే పరిమితమవుతారా అదేది సందేహం. చాలా మంది రైతాంగం నాదగ్గర వచ్చి ఇదే విషయమై చర్చించారు.. This is very pertinent question. నిజంగా వారు వారి బంగారమో, మరేదో తాకట్టు పెట్టో అమ్మేసి చెల్లిస్తే మనకు ఇచ్చేది రూ.1.50 లక్షలు మాత్రమే కానీ చెల్లించిన వడ్డీ మాఫీ జరుగదు అనే సందేహం వారిలో ఉంది కాబట్టి, ఆ విషయంలో గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారు ఈ విషయంలో స్పష్టం చేయాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : చాలా మంది సభ్యులకు వస్తున్న సందేహం ఏమిటింటే, ఎప్పటిలోపు చెల్లిసారు అని. సభ్యులు సతీష్ రెడ్డి గారు ఒక అడుగు ముందుకు వేసి రెండు, మూడు నెలల్లో చెల్లిస్తామని చెపుతున్నారు. ఆ ముచ్చట కూడా చెపితే మేమందరం ఇంకేమి అడగకుండా ఇక్కడే కూర్చుంటాం.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, సతీష్ రెడ్డి ఒక సభ్యుడు, మేము ప్రభుత్వంలో ఉన్నాం. It is not an assurance by the Government. అందుచేత మేము చెప్పినవి అన్నీ కూడా వీలైనంత త్వరలో చేస్తామని కూడా చెబుతున్నాం. దీనిపై కమిట్‌మెంట్ ఉంది. ఉంది కాబట్టి ఆప్రకారం చేస్తున్నాం అని చెబుతున్నాం. You have to believe the Government. ఎందుకంటే, ఒక్క రోజులో జరిగేటువంటి సంఘటన కాదిది. ఎందుచేతనంటే చాలా కాంప్లికేషన్స్ ఉన్నాయి. ఎంత సిన్సియర్ ఎఫర్ట్స్ చేస్తున్నామంటే అంత సిన్సియర్ ఎఫర్ట్ చేస్తున్నాం. ఆఖరకు కార్పోరేషన్ డబ్బులు కూడా పెట్టి మేము రైతాంగాన్ని ఆదుకోవాలి అనే ప్రయత్నం చేస్తున్నాం.

అందుచేతనే ఈ ప్రయత్నంలో భాగంగా మనందరం భాగస్వామ్యులు కావాలి నేను మొట్టమొదట చెప్పాను. మనకుండేటువంటి కష్ట సుఖాలు తీర్చుకోవాలి, మరొక వైపు ఆదాయాలు లేవు. కాబట్టి మీరందరు సహకరించాలి. రెండవదేమిటంటే కౌలుదారులు సమస్యలు. కౌలుదార్లనుద్దేశించి రెండు విషయాలు చెప్పాము. ఎక్స్‌క్లూజివ్‌గా కౌలు దారే ఆ భూమి మీద రుణం తీసుకున్నట్లైతే అతనికే మాఫీ వర్తిస్తుంది. అలా కాకుండా ఆ భూమిపై రైతు, మరియు కౌలు దారుడు ఇరువురు రుణం పొంది ఉన్నట్లైతే అప్పడు కూడా మాఫీ కేవలం కౌలు దారునికే వర్తిస్తుంది కానీ భూ యజమానికి మాఫీ వర్తించదు. కౌలు దార్లందరూ స్పష్టంగా సర్టిఫికేట్స్ తీసుకోమని చెప్పాము. సర్టిఫికేట్స్‌ను కౌలు దారు ప్రొడ్యూస్ చేస్తే, అదే విధంగా భూ యజమాని కూడా డాక్యుమెంట్ ప్రొడ్యూస్ చేస్తే ఆ సమయంలో కౌలుదారుకే ప్రాధాన్యత ఇవ్వమన్నాం. ఎందుచేతనంటే వ్యవసాయం చేసింది కౌలు దారుడే కాబట్టి. ఆ విషయంపై కూడా క్లారిటీ ఉంది. రెండదేమంటే రూ.1.50 లక్షలకు సంబంధించింది, ఈ నెలకు, సంవత్సరాలనికి కూడా మేము ఒక డెడ్ లైన్ ఉంచాం. లోన్ వేవర్ అనేటువంటిది యధార్థంగా చెలింపు చేసినటువంటి వారికి, డిఫాల్టర్‌కూ వర్తిస్తుంది. మేము ఎనౌన్స్‌మెంట్ చెసిన తరువాత, అంటే మేము పాదయాత్ర చేపట్టినప్పుడు కూడా మీరు కట్టవలసిన అవసరం లేదు అని ప్రకటించాం, అదే విధంగా మేము ప్రభుత్వం లోకి వచ్చిన తరువాత కూడా ప్రకటించాం. ఆ రోజు నుండి చెలించిన వారందరికీ కూడా రుణ మాఫీ వర్తిస్తుంది అని చెప్పాము. జన్యూన్ రీ పేమెంట్ చేసినటువంటి వారికి కూడా వర్తించే కార్యక్రమం చేపట్టాం. రూ.1.50వేల కోట్లు అనేది చెప్పారు, మేమ పరిశీలన చేస్తాం. వీలైనంత వరకు వడ్డీ కూడా చెల్లించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. డ్వాక్రా గ్రూప్స్‌లో కూడా ఇదే సమస్య వచ్చింది. వారు రిప్రజంట్ చేశారు, మేము పే చేశాము, మాకు ఆ సొమ్ము రావాలి అంటే ఆ మొత్తాల్ని మేము లెక్కించగా దాదాపు రూ. 1500 కోట్లు వరకు వచ్చింది. అది కూడా మేము కడతామని అష్యూరెన్స్ ఇచ్చాం. రైతాంగంపై కూడా మీరు సూచించిన విధంగా సమస్యను మేము వీలైనంత వరకు కట్టడానికే ప్రయత్నం చేస్తాం. We do not escape from the scheme.

SRI R. PADMA RAJU: Sir, that has to be propagated properly. Whatever the Hon'ble Finance Minister has stated is excellent Sir. Really, I am appreciating the assurance made by him. The only thing is, it must be properly propagated, because the farmers are in apprehension. The farmers should also know that if the Government pays the money today or tomorrow, then the interest part will also be comes to an end. వడ్డీకి సంబంధించి ప్రజలకు స్పష్టమైన హామీ ఇస్తే మీకు కూడా కొంత ఉపశమనం దొరుతుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : తప్పకుండా ఇంతవరకు గౌరవ సభ్యులు చెప్పినటువంటి సూచనలు పాటిస్తాం. Maximum as far as possible, we want to clarify the apprehensions of the farmers. There is no iota of doubt on it. గౌరవ సభ్యులు చెప్పింది తప్పకుండా దృష్టిలో ఉంచుకుంటాం. రెండవదీ ఇప్పటికే పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు చేశాం, కాబట్టి యూనివర్శిటీల్లో ఎక్కువ మంది అధ్యాపకులు ఉంటారు కాబట్టి వారి పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 చేయమని కోరారు. ఆవిషయమై వారికి ఇంకా మా తరఫునుండి ఎటువంటి హామీ ఇవ్వలేదు, కానీ దాన్ని పరిశీలిస్తున్నాం. యూనివర్శిటీ అడాప్టెడ్ కాలేజెస్‌లో పనిచేసేటివంటి వారి విషయమై ఒక నిర్ణయం తీసుకున్నాం, మిగిలిన వారికి కూడా వర్తింపు చేయాలనేది ఆలోచనను పరిశీలిస్తున్నాం, దాని తరువాత ఒక నిర్ణయం తీసుకుంటాం. ఉద్యోగస్తులకు సంబధించి వయో పరిమితి ప్రాస్పెక్టివ్‌గా ఉంటాయి.

పీఆర్‌సీకి సంబంధించినంత వరకు పాతవి చెల్లించాలంటే అన్నీ రెట్రాస్పెక్టివ్‌గా ఉంటాయి. ఎయిడెడ్ టీచర్స్ కూడా రిప్రజెంట్ చేశారు. అవన్నీ పరిశీలించి 99శాతం ఏవిధంగా అయితే మిగతా ప్రభుత్వోద్యోగులకు అమలు జరిపామో వారితోపాటు ఆరోజు నుండి అమలు జరిపే ప్రయత్నం చేస్తాం.

(ఈ సందర్భంలో అధికారపక్షం వారు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

యూనివర్శిటీస్‌కు సంబంధించి అటానమస్ బాడీ కాబట్టి ఒక నిర్ణయం తీసుకోలేదు. పిఆర్‌సీ సంబంధించి కమిటి ఇప్పటికే రిపోర్ట్ సబ్మిట్ చేశారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆ అప్లికేషన్స్ పరిశీలించి వీలైనంత వరకు పాజిటివ్ డెసిషన్ తీసుకుంటాం. ఇప్పటికే ప్రీవియస్ గవర్నమెంట్‌లో 27 శాతం ఇంటీరియం రిలీఫ్ అందిస్తున్నాం. చాలా వరకు డౌట్ ఉండే విషయాలపై కాన్‌సన్‌ట్రేషన్ చేశాం. సభ్యులకు ఇంకా ఏమైనా సందేహాలుంటే వాటికి క్లారిఫికేషన్స్ ఇస్తాం. Otherwise, it is deemed to have been approved by the House.

సా. 5.20

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : పదవీ విరమణకు సంబంధించి గతంలో ఎన్.టి.రామారావుగారు తగ్గించినప్పుడు కానీ, కేంద్ర ప్రభుత్వం పెంచినప్పుడు కానీ దాని ప్రభావం కేవలం ఎన్.జి.ఓల మీద, ఎయిడెడ్ స్కూళ్ళ మీదే కాకుండా పబ్లిక్ సెక్టార్‌లో పనిచేస్తున్నటువంటి పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్‌కు వర్తింపచేయడం జరిగింది. ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పిన పరిస్థితి ఏమిటంటే దానిని స్కూల్స్‌కు, యూనివర్సిటీస్‌కు ఆలోచిస్తున్నామని చెప్పారు. అది సంతోషదాయకమే. దానిని స్వాగతిస్తున్నాము. అదే విధంగా లోకల్ బాడీస్‌లో, పబ్లిక్ సెక్టార్‌లో పనిచేస్తున్నవారికి మొదటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీవిరమణ వయసు నిబంధనలే ఉంటాయి. దాని దృష్ట్యా 58 సంవత్సరాలున్న వాళ్ళందరికీ కూడా 60 సంవత్సరాలు పెంచినట్లయితే యూనిఫాంగా ఉంటుంది. ఆ విషయంపై కొద్దిగా క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎం.వి.యస్ శర్మ : ఆర్థికమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుతున్నాము. ద్రవ్యలోటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా వస్తాయని భావిస్తున్న రు.14,500 కోట్లు ఉన్నాయని అన్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టేసింది కాబట్టి అందులో ఎంతొస్తుందనే సంఖ్య క్లియర్‌గా ఉండాలి కదా అటువంటప్పుడు ఎక్స్పెక్టెడ్ అన్నారు. అంటే అది అనుమానమా లేక తప్పనిసరిగా వచ్చేదా అనే దానినిబట్టి మన ఫిస్కల్ డెఫిసిట్ ఎంతనేది స్పష్టమైన అంచనాకు వచ్చే విధంగా క్లారిఫికేషన్ అవసరం. అలాగే బడ్జెట్‌లో రెండు, మూడు అంశాలు సైలెంటుగా ఉన్నాయి. ఆర్.టి.సికి సహాయం ఇందులో ప్రస్తావించకపోయేసరికి ఉద్యోగుల్లో కూడా కొంత ఆందోళన ఉన్నది. ఆ విషయాల గురించి కొంచెం వివరంగా చెప్పగలరు. ఏ.పి.పి.యస్.సి, దాని ద్వారా నియామకాల విషయం కూడా సైలెంట్‌గానే ఉంది. సాధారణంగా నిరుద్యోగులకు ఎన్ని ప్రైవేటు ఉద్యోగాలు వచ్చినా ఏ.పి.పి.యస్.సి గ్రూప్ 1, గ్రూప్ 2, కాలేజీ లెక్చరర్లులాంటి పోస్టుల మీదనే ఆధారపడతారు. కాబట్టి దానిమీద కూడా కొంచెం వివరంగా చెప్పగలరు.

ఇకపోతే ఎయిర్‌పోర్టుకు సంబంధించి విశాఖపట్నం ఎయిర్‌పోర్టు ప్రస్తావన లేదు. అంటే దానిని అభివృద్ధి పరచాల్సిన అవసరం లేదా? ఎందుకు మినహాయింపునిచ్చారు? ఎందుకంటే అంతర్జాతీయ విమానాశ్రయం అదొక్కటే ఉంది. ఇప్పుడు పరిశ్రమలు కూడా అక్కడికే వస్తున్నాయి కాబట్టి దానిగురించి తెలియచేయండి.

అలాగే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ దగ్గరికి వచ్చినప్పుడు స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనుల కేటాయింపు అనేది చాలా రోజులనుంచి ఉన్న డిమాండు. తెలుగుదేశం పార్టీ కూడా దానిని సమర్థించినటువంటి డిమాండు. ఆర్థికపరమైన అంశంగా కన్నా కూడా పాలసీపరమైన అంశంగా దాని గురించి ప్రకటించి ఉంటే బాగుండేది. అలాగే రాయలసీమ ప్రాంతంలో స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన ఆందోళన కూడా ఉన్నది. పారిశ్రామికీకరణకు సంబంధించి ప్రస్తావించినప్పుడు విశాఖపట్నం, రాయలసీమ రెండింటికీ సంబంధించి కూడా చెప్పాలని కోరుతున్నాము. అలాగే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలకు భద్రత కల్పించే విషయం మీద ప్రభుత్వ వైఖరి ఏమిటో కూడా చెప్పాలని కోరుతున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రెవెన్యూ డెఫిసిట్ గురించి శర్మగారు అడిగారు. రఫ్‌గా రు.16 వేల కోట్ల వరకు అంచనా వేసి బడ్జెట్‌లో రు.12 వేల కోట్ల వరకు చూపించాము. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెవెన్యూలోటు ఎంతుంటే అంతా కూడా కేంద్రప్రభుత్వం భరిస్తుందని ఉంది. ఇదేమీ మన అభ్యర్థన కాదు. ఈ సంవత్సరం రెవెన్యూ లోటు ఎంతుంటే అంతా పే చేస్తామని పార్లమెంట్‌లో పాస్ చేసిన ఏ.పి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో ఉన్నందున ఒక అంచనా వేసి బడ్జెట్‌లో రు.12 వేల కోట్ల వరకు పెట్టాము. అందుచేత నూటికి నూరు శాతం వారు ఎంతిస్తారనే గ్యారెంటీ లేదు. అలా లేదు కాబట్టే we are expecting అనే వాక్యాన్ని అందులో వాడడం జరిగింది. అందుచేత ఇప్పటివరకూ కూడా దానికి సంబంధించిన రెవెన్యూ గ్యాపు కూడా టోకెన్ గ్రాంట్‌గా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పెట్టారు. పోలవరానికి, దీనికి కలిపి రు.10080 వేల కోట్లు పెట్టారు. కానీ ఇది సరిపోదు. పోలవరమే దాదాపు రు.16 వేల కోట్ల వరకు అవుతుంది. దీనికి దాదాపు రు.15 వేల కోట్ల రూపాయల వరకు పెట్టాము. అందుచేత టోకన్‌గా పెట్టారా? రెండింటికి కలిపి పెట్టారా అనేది కాకుండా మొత్తంమీద పెట్టడం జరిగింది. అయితే చాలా చిన్న అమౌంట్ పెట్టారు. అందుచేత we are pursuing the matter with the Government of India to release more amount. వాళ్ళకొక పద్ధతి ఉంటే, మనకొక పద్ధతి ఉంటుంది. కాకపోతే వాళ్ళ క్లారిఫికేషన్ వేరే ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ కూడా it is nothing but binding on the Govt of India to release this revenue gap. ఎంతిస్తారో చెప్పలేము కానీ ఇవ్వాల్సినటువంటి అవసరముంది. దానిని చట్టములోనే పెట్టారు.

ఇకఆర్.టి.సి విషయానికి వస్తే, ఇటీవల ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ వచ్చి నాకు రెప్రజెంట్ చేశారు. స్టూడెంట్ పాసులకు, మిగిలిన వాటికి కాంపన్సేషన్ ఇవ్వాలి. ఆర్.టి.సివాళ్ళు తమ సొసైటీలో ఉండే డబ్బునంతా వాడేసినందువల్ల ఉద్యోగస్థులంతా ఇబ్బంది పడుతున్నారు. కనీసం కొంత అయినా కాంపన్సేట్ చేయాలని అన్నారు. నిజంగానే ఆర్.టి.సికి సమస్యలున్నాయంటున్నారు. అంతకంటే ఎక్కువగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా సమస్యలున్నాయి. ఇది చాలా ముఖ్యమైనది కనుక మేము దాని గురించే పరిశీలిస్తున్నాము.

ఇక ఏ.పి.పి.యస్.సి గురించి మొన్న అసెంబ్లీలో కూడా చెప్పాను. ఇప్పుడు కార్పొరేషన్స్, పబ్లిక్ అండర్‌టేకింగ్స్ వీటన్నిటినీ చూస్తే ఈ డివిజన్ వల్ల చాలా సమస్యలొచ్చాయి. కార్పొరేషన్స్ అన్నీ కూడా వేలాడుతున్నాయి. అయితే ఏది ఎవరికి వెళుతుంది? ఏ సీటు ఎవరికి అనేది తెలియదు. ఇప్పుడు మండలిలో ఈ సీట్లు కూడా మనవి కావు. అరువు సీట్లలో కూర్చున్నాము. రెండు సంవత్సరాల తరువాత వెళ్ళిపోతామా? సంవత్సరం తరువాత వెళ్ళిపోతామా? ఎప్పుడు వెళ్ళిపోతామో తెలియదు. అలాగే కార్పొరేషన్స్ పరిస్థితి కూడా ఉంది. అయితే చివరికి ఏ.పి.పి.యస్.సి ఆంధ్రప్రదేశ్‌కే చెందుతుంది అనే ఒక క్లాజు కూడా ఉంది. ఒకవేళ ఆ విధంగా మనకే వచ్చినప్పుడు దానికి సెక్రటరీని, ఇతర అధికారులందరి నియామకాలు చేసి గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను పరిశీలించి, కొత్తగా ఏమైనా అనుమతులివ్వాలంటే వాటిని కూడా పరిశీలించి, పరీక్షలు నిర్వహించి పద్ధతి ప్రకారం నియామకాలు చేపట్టడానికి మాకేమీ అభ్యంతరం కూడా లేదు.

వైజాగ్ ఎయిర్‌పోర్టుకిసంబంధించి అది నేవల్ బేస్ మీద ఆధారపడి ఉంది. నేవల్ బేస్ ఉన్న ఎయిర్‌పోర్టు విస్తరణ చేయాలంటే నేవల్ వారు అనుమతినివ్వడంలేదు. ఆమాత్రం విస్తరణకే గతంలో చాలానే కష్టపడ్డాము. అప్పుడు నేను ఆర్థికశాఖామంత్రిగా ఉండేవాడ్ని. ముఖ్యమంత్రిగారు వెళ్ళి వాజ్‌పేయిగారి దగ్గర కూర్చుంటే వాళ్ళు అక్కడ సెక్యూరిటీ ప్రాబ్లం కాబట్టి సమస్య వస్తుందంటే మొత్తానికి ఏదో విధంగా కష్టపడి కొంతవరకూ విస్తరించాం. అందుకే బడ్జెట్‌లో వైజాగ్, కాకినాడ మధ్యలో నక్కపల్లి ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. వయబులిటీ ఉంటే తప్పకుండా అక్కడ చేస్తాము. బడ్జెట్‌లో విజయవాడ, కాకినాడ మధ్యలో అని ప్రింటులో తప్పు పడింది. ఇకపోతే నేవల్ బేస్ ఉంది కాబట్టి వైజాగ్ ఎయిర్‌పోర్టు విస్తరించడానికి అవకాశంలేదు కాబట్టి అందుకే కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించాం. వీలైనంతవరకూ దానిని తెచ్చుకోవడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. స్టీల్‌ప్లాంట్ ఎక్స్‌క్లూజివ్‌గా కేంద్రప్రభుత్వ ప్రాజెక్టు. గతంలో కూడా ప్రైవేటైజేషన్ చేస్తామంటే మేమే టేకప్ చేశాము. అప్పుడు శర్మగారు కూడా చాలా కష్టపడ్డారు. అది అలా ప్రైవేటైజ్ చేయకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తోంది. అదే విధంగా అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల గురించి చెప్పారు. ఈ కాంట్రాక్టు ఉద్యోగులను వీలైనంతవరకూ క్రమబద్ధీకరిస్తామని మా మేనిఫెస్టోలో కూడా చెప్పడం జరిగింది. దానిమీద ఎగ్జామ్ చేస్తున్నాము. దీనిమీద కేబినెట్ సబ్‌కమిటీ కూడా ఒకటి వేశారు. ఆ కేబినెట్ సబ్‌కమిటీ మెంబర్ల నియామకాలు త్వరలోనే చేపట్టాలి. కాంట్రాక్టు ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు? ఏ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నారు? ఎప్పటినుంచి పనిచేస్తున్నారు? వీరివల్ల ఎంతవరకు మనకు ఉపయోగముందనే విషయాన్ని పరిశీలించి సాధ్యమైనంతవరకు ఎక్కువమందిని క్రమబద్ధీకరించడానికి ప్రయత్నం చేస్తాము.

అవుట్‌సోర్సింగ్ విషయానికి వచ్చేటప్పటికి ఎవరికివాళ్ళు చాలా ఇర్రెగ్యులర్‌గా అప్పాయింట్ చేశారు. కలెక్టరేట్‌లో ఒక ఏజెన్సీ, హెచ్.ఓ.డి దగ్గర ఒక ఏజెన్సీ పెట్టి, వీరి ద్వారా విపరీతంగా నియామకాలు చేశారు. దానికి ఆర్థికపరమైన కమిట్‌మెంట్ ఎంతుంది? ఇందులో అర్హులైన అభ్యర్థులు ఎంతమంది ఉన్నారు? నిజంగా అవసరమైనచోట నియామకాలు జరిగితే వారెంతమంది ఉన్నారు? ఈ అంశాలన్నింటినీ కూలంకషంగా పరిశీలించిన తరువాత ఒక నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః సార్ నేను అడిగింది ఒక్కటే. గౌరవ ముఖ్యమంత్రిగారు ఐదు సంతకాలలో ఒక సంతకం పదవీ విరమణ వయసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచుతూ సంతకం పెట్టారు. ఇది చాలా ఆహ్వానించదగినటువంటి పరిణామం. కానీ గతంలో కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ పదవీ విరమణ వయోపరిమితి పెంచినప్పుడు కానీ తగ్గించినప్పుడు కానీ ఒక్క పర్టిక్యులర్ ఉద్యోగులకు అనే కాకుండా ఆటోమేటిగ్గా 58 సంవత్సరాలున్న అందరికీ పెంపుదల, తగ్గింపు వర్తించే విధంగా జీ.ఓలు రావడమనేది జరిగేది. కానీ ఇప్పుడు దీనిని కేవలం ఎయిడెడ్ స్కూల్స్ వరకే ఉంచారు. మిగిలినవారు ఎంతమందో దీనికోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్స్ ఉన్నాయి. వీటికి సంబంధించిన అనేకమంది దీనిమీద ఆశగా ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. దీనిమీద క్లారిఫికేషన్ ఇవ్వాలి.

సా. 5.30

రెండవది, ఆర్.టి.సి. ఉద్యోగులు వారి పిల్లల పెళ్లిళ్లు, చదువుల కోసం లోన్లకు దరఖాస్తు చేసుకుంటే, వారు ఇవ్వకపోగా సంబంధిత చందాను వారి నుంచి కట్ చేస్తూనే వస్తున్నారు. ఈ నేపథ్యంలో వారు రాబోయే 11వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో పోవడానికి వారు సమ్మె నోటీసును కూడా ఇచ్చియున్నారు. ఈ విషయాన్ని గౌరవ రవాణాశాఖా మంత్రిగారి దృష్టికి కూడా అనేకసార్లు తీసుకురావడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఈ నేపథ్యంలో, ఆర్.టి.సి. సంస్థ అనేది అత్యంత ప్రతిష్టాత్మక రవాణా సంస్థ. ఆ సంస్థను ప్రభుత్వంలో కొనసాగడానికి, ప్రభుత్వంలో విలీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం కోసం ఆలోచించి రాబోయే 11వ తేదీ నుంచి ఆర్.టి.సి. ఉద్యోగులు తలపెట్టిన సమ్మెకు వెంటనే పరిష్కారం చేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ అంశాన్ని సంబంధిత రవాణాశాఖామంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కూడా చూడడం జరుగుతోంది. ఈ అంశానికి సంబంధించిన మెమోరాండమ్‌ను ఆ సంస్థ మేనేజింగ్ డైరక్టరుగారు వచ్చి నాకు ఇవ్వడం జరిగింది. దానిని ఎగ్జామిన్ చేయమని చెప్పాము. We are examining it in detail. Meanwhile, I will ask the Minister concerned to take up the issue with ఆర్.టి.సి. ఉద్యోగులు మరియు మేనేజింగ్ డైరక్టరుతో సంబంధిత మంత్రితో across the table కూర్చుని వీలైనంతవరకూ సానుకూలంగా సెటిల్ చేయాలని చెప్పడం జరిగింది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: (మైకు లేకుండా) 60 సంవత్సరాల గురించి కూడా చెప్పండి సర్.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఆ విషయం గురించి కూడా అనేక ఆర్గనైజేషన్లు నాకు మెమోరాండమ్‌లు ఇవ్వడం జరిగింది. మేము తీసుకున్న నిర్ణయం గురించి చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. నిర్ణయం తీసుకోని విషయాలు ఇంకా పరిశీలనలోనే ఉన్నాయి కాబట్టి, అవి పరిశీలించడం పూర్తయిన తరువాత, దానిపై ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత whether positive or negative, I will come back to the House.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, కామ్రేడ్ చంద్రశేఖరరావుగారు అడిగినదానికి సూటిగా రాలేకపోయినా, టి.టి.డి.లో పనిచేస్తోన్న ఉద్యోగులకు నాన్ టీచింగ్ స్టాఫ్ క్రింద 60 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ వర్తిస్తూ ఒక జి.ఓ. వచ్చింది. కానీ, టీచింగ్ స్టాఫ్‌కు రాలేదు. అదే విధంగా, ఎయిడెడ్ విద్యా సంస్థలకు, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తోన్న ప్రభుత్వ ఉద్యోగులకూ రాలేదు, ఎందుకంటే, అవి ట్రస్టీలు కాబట్టి. అదే విధంగా కోఆపరేటివ్ సెక్టార్‌లో పనిచేస్తోన్న ఉద్యోగులకు కూడా రాలేదు. ఇవన్నీ with retrospective effect గా తీసుకుని వస్తే బాగుంటుంది. భోజనం పెట్టడం అంటే, ఉత్తి అన్నమే కాక దానిలో కూరలు కూడా వేస్తేనే దానిని భోజనం అని అంటారు. దీనిపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి with retrospective effect గా జి.ఓ.ను జారీచేయాలని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవది, గత మూడు సంవత్సరాలలో ఇరిగేషన్ విషయంలో తక్కువ మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగిందని గత సంవత్సరం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో మాకు చాలా feedback ఇవ్వడం జరిగింది. బడ్జెట్‌ను ఎక్కువగా కేటాయించడం జరిగిందని, దానిని తగ్గించి కేటాయించాలని కూడా మేము సిఫారసు చేశాము. కానీ, మీరు ఇచ్చిన రూ. 8 వేలకోట్ల మొత్తంలో, రూ. 4 వేలకోట్లు వడ్డీలకు సరిపోతుందని మీరు చెప్పారు. ఇప్పటికే పనులు చేపట్టిన వాటికి బిల్లులు మనవద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఆ రూ. 4 వేలకోట్లు పెండింగ్ బిల్లులకే సరిపోతాయి. కాబట్టి ఆ మొత్తాన్ని పెంచవలసిన పరిస్థితి ఉంది.

హౌసింగ్ విషయంలో, ఉదయం ఒక ప్రశ్నకు జవాబు వచ్చింది. మార్చి,26 వ తేదీ నుంచి మే, 24 వ తేదీ వరకూ రెండు నెలల్లో dues రూ. 200 కోట్లు. అదే విధంగా మే నెలాఖరు నుంచి జూన్ 2 వ తేదీ వరకూ రూ. 100 కోట్లు వచ్చాయి. Average dues నెలకు రూ. 100 కోట్లు వస్తోంది. పాత బకాయిలను తీర్చడానికే రూ. 1200 కోట్లు కావలసి వస్తుంది. రూ. 808 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గుడిసెలేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని బడ్జెట్ పుస్తకంలో లేదా మేనిఫెస్టోలో గానీ వచ్చింది. ఆ మొత్తాన్ని enhance చేయకపోతే ఆంధ్రప్రదేశ్‌లో గుడిసెలు మరింత పెరగడానికి అవకాశముంది.

రామాయణంలో మరియు మహాభారతంలో కూడా పట్టాభిషేకానికి ముందు పాదయాత్రలు చేస్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని ఉంది. నేను ఇక్కడ మాట్లాడితే ప్రతిపక్షం వైపు ఉండి మాట్లాడినట్టు అనిపిస్తుంది కానీ, మాపార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా నేను అదే చెప్పాను. మనం చేయగలిగిందే చెబుదాం, చెప్పగలిగిందే చేద్దాం. బడ్జెట్ రూపకల్పన చేసేటపుడు “మా రాష్ట్ర పరిస్థితి ఈ విధంగా ఉంది, అందువల్ల మేము ఇవ్వలేని పరిస్థితి ఉంది” అని చెప్పగలిగితే బాగుండేది. పాదయాత్రలో మొత్తం కమిట్‌మెంట్లు రూ. 2.85 కోట్లు ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మినరల్ సోర్సెస్‌ను మీరు తక్కువగా చూపించారు. సుమారు రూ. 15 వేల కోట్ల వరకూ మినరల్ సోర్సెస్ రూపంలో తీసుకురావడానికి మనకు అవకాశముంది. అదే విధంగా, పన్నులు ఇక్కడ వసూలుచేస్తున్నారు. ఒక చిన్న ఉదాహరణ, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలపెమెంట్ కార్పోరేషన్. దానిలో, 5.5 శాతం సెస్, 5 శాతం వ్యాట్ రూపంలో వసూలు చేస్తున్నారు. కాబట్టి, మినరల్ సెస్‌ను ఎక్కువ చేయడానికి మైన్స్‌లోనుంచి ఓర్ బయటకు వచ్చే విధంగా చర్యలు

తీసుకోవడానికి సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వగలిగితే మనం పెట్టినటువంటి రూ. 9 వేల కోట్లు నుంచి రూ. 15 వేల కోట్ల వరకూ ఈ పదినెలల్లో తీసుకురావడానికి పెచ్చు అవకాశం ఉందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, తమరిద్వారా రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగారిని అడగదలచుకున్నది ఏమిటంటే, గత ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. కోసం ఒక సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దానిలో జనాభా దామాషా ప్రకారం వారికి నిధులను కేటాయించాలని ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 2014-15 వ సంవత్సరం, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లానుకు సంబంధించి, జనాభా దామాషా ప్రకారం వారికి నిధులను కేటాయించలేదని నాకు అనుమానంగా ఉంది. దయచేసి, గౌరవ ఆర్థికశాఖామంత్రిగారు నా అనుమానాన్ని నివృత్తి చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఈ రాష్ట్రంలో 84,45,000 మంది ఎస్.సి.లు ఉన్నారు. అంటే, రాష్ట్రప్రజల్లో సుమారు 17.1 శాతం మంది ఉన్నారు. అదే విధంగా, ఎస్.టి.లు ఈ రాష్ట్రంలో 26,31,000 మంది ఉన్నారు. అంటే, సుమారు 5.33 శాతం మంది ఉన్నారు. కానీ, వారి కేటాయింపులు చూస్తే, ఎస్.సి.లకు రూ. 2,657 కోట్లు, ఎస్.టి.లకు రూ. 1,150 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం ఏ విధంగా వారి జనాభా దామాషా ప్రకారం సరిపోతుంది?

రెండవది, market intervention గురించి అనేక సందర్భాలలో ప్రభుత్వం ప్రస్తావించడం జరిగింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ఖచ్చితంగా అదుపు చేస్తామని ప్రభుత్వం ఒక వాగ్దానం చేయడం జరిగింది. దానిని బడ్జెట్‌లో స్పృశించడం జరిగింది గానీ, దానికి సంబంధించిన నిధులను కేటాయించిన దాఖలాలు ఎక్కడా లేవు. దయచేసి దాని గురించి కూడా గౌరవ మంత్రిగారు చెప్పాలి.

మూడవ విషయానికి వచ్చినట్లయితే, ఈ రాష్ట్రంలో ఇప్పటికే 65.35 లక్షల ఇళ్లను నిర్మించడం జరిగింది. సుమారు 4.93 లక్షల గృహాలు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. సుమారు 6.98 లక్షల గృహాలు ఇంకా ప్రారంభించవలసిన అవసరముంది. దీనికి సంబంధించి రూ. 808 కోట్లు కేటాయించడం జరిగింది. నేడు సిమెంటు ధరలను చూసినట్లయితే, 2014, మే నెలలో సిమెంటు ధర రూ. 200 లు మాత్రమే ఉంది. మే నెల తర్వాత కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిమెంటు బస్తా ధర రూ. 330 లకు పెరిగిపోయింది. సిమెంటు ధర ఇంతగా పెరిగిపోయినపుడు, మీరు ఎస్.సి., ఎస్.టి.లకు రూ. 1.50 లక్షకే చక్కని ఇల్లును నిర్మిస్తామని వాగ్దానం చేసిన మీరు ఇది ఎంతవరకూ సాధ్యమవుతుంది, సిమెంటు ధరను అదుపు చేయడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఆ ధరను అదుపుచేయకపోతే మీరు కేటాయించిన నిధులు సరిపోవని తమరిద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

నాల్గవ అంశం, ఈ రాష్ట్రంలో సుమారు 1.25 కోట్ల కుటుంబాలున్నాయి. 'అమ్మహస్తం' పథకం ద్వారా గత ప్రభుత్వాలు రూ. 185 లకే సుమారు 9 నిత్యావసర వస్తువులు ఆ కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. ఈ 9 నిత్యావసర వస్తువులు ఇస్తారా, లేదా వాటిలో కొన్నింటిని మీరు తగ్గిస్తారా? ఎందుకంటే, మీరు కేటాయించిన బడ్జెట్ చూసినట్లయితే, రూ. 2,318 కోట్లు మాత్రమే ఉంది. 1.25 కోట్ల కుటుంబాలకు ఆ మొత్తం సరిపోతుందనేది నాకు అనుమానంగా ఉంది. దానిని కూడా గౌరవ మంత్రిగారు నివృత్తి చేయాలి.

మరొక అంశం, నిరుద్యోగ యువత మరియు నిరుద్యోగ భృతి గురించి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

సి.డి.పి. నిధులనేవి గత ప్రభుత్వం గత నాలుగైదు సంవత్సాలనుంచి కూడా ఇవ్వడం జరిగింది. ఎందువల్లనో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వాటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. దాని గురించి మీరు ఏమిచేయబోతున్నారు. గత సంవత్సరం 3వ మరియు 4వ క్వార్టర్లకు సంబంధించిన నిధులు కూడా రిలీజ్ చేయని పరిస్థితి ఉంది. ఆ విషయాన్ని గురించి కూడా ఎటువంటి చర్యలు తీసుకుంటారో తమరిద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

సా. 5.40

శ్రీ యనమల రామకృష్ణుడుః అందుకే అధ్యక్షా, నా మొదటి ప్రసంగంలోనే చెప్పాను. సభ్యులందరూ కూడా కోపరేట్ చేయాలి. ప్రస్తుతం అడిషనల్‌గా నిధులు అడిగితే మాత్రం ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాము. గౌరవ సభ్యులు కూడా చెప్పారు. పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా మనకున్న దాంట్లోనే మనం అడ్జస్ట్‌మెంట్ చేయాలి. రాజు గారు చాలా బాగా చెప్పారు. ఏసీడీపీ, ఎస్‌డిఎఫ్ ఇవ్వాలని చెప్పారు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో పెట్టలేదు. ఎందుకంటే, ఇప్పుడుండే ఆర్థిక పరిస్థితి అందుకు పర్మిట్ చేయడం లేదు. అందుచేత, ఈ పది నెలలు కొద్దిగా ఓపిక పట్టండి. వచ్చే సంవత్సరం కొత్త బడ్జెట్‌లో తప్పకుండా మీకందరికీ ఏసీడీపీ, ఎస్‌డీఎఫ్ కూడా ఇస్తామనేది నా క్లారిఫికేషన్.

రెండవదేమంటే 75 శాతం పూర్తయిన స్కీములన్నింటికీ కూడా ఇమ్మీడియట్‌గా బిల్స్ అన్నీ పే చేయమని చెప్పాము. దాంట్లో పెండింగులో ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా ఎగ్జామిన్ చేస్తాము. 25 శాతం ఎన్నయ్యాయి, 50 శాతం ఎన్నయ్యాయి, అదేవిధంగా 75 శాతం పూర్తయిన స్కీములన్నింటికీ కూడా త్వరలోనే బిల్స్ అన్నీ క్లియర్ చేస్తాము.

అలాగే, హౌసింగ్ స్కీం గురించి పెద్దలు చెప్పారు. హౌసింగ్ స్కీంలో మీ ప్రభుత్వమున్నప్పుడే, అంటే గత ప్రభుత్వం ఉన్నప్పుడే చాలా అవకతవకలు జరిగాయని చాలా స్పష్టంగా చెప్పారు. సంబంధిత మంత్రి గారు కూడా ఈ విషయాన్ని హౌస్‌లోనే ఒప్పుకున్నారు. నేనప్పుడు అసెంబ్లీలో సభ్యుడిగా లేను గానీ.. ఆ రోజున బొత్స సత్యనారాయణ గారు హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆయన చాలా స్పష్టంగా ఒప్పుకున్నారు. హౌసింగ్‌లో చాలా అవకతవకలు జరగడమే కాకుండా, చాలా మందిని సస్పెండ్ కూడా చేసినట్లుగా పేపర్లలో వచ్చింది. I don’t know how far it is true. అందుచేత చాలా మంది మీద యాక్షన్ కూడా తీసుకున్నారు. గవర్నమెంట్ పాలసీ గానీ, మా పార్టీ పాలసీ గాని ఒక్కటే. ఇతర కులాల వారికి లక్ష రూపాయల చొప్పున ఒక ఇల్లు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకైతే లక్షన్నర రూపాయలివ్వాలనేది మా పాలసీగా ఉంది. That is our Policy. We have incorporated in our manifesto and that is being implemented. పాత బకాయిలు, పాత వర్క్స్‌కు సంబంధించినంత వరకు కూడా డీటేల్డుగా ఎంక్వైరీ చేస్తున్నాము. ఎంక్వైరీ అనంతరం జెన్యూన్ కేసులేవైనా ఉంటే ఆ జెన్యూన్ కేసులన్నింటికీ పేమెంట్ చేస్తాము. హౌసింగ్‌కు సంబంధించినంత వరకు క్లారిటీ ఇది.

అలాగే, టిటిడి ఎంప్లాయీస్ గురించి చెప్పారు. ఇట్లాగే చాలా మంది ఈ పదవీ విరమణ వయోపరిమితి గురించి మాకు మెమోరాండమ్‌లు ఇచ్చారు. అవన్నీ కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. ఒకవేళ మా పరిధిలో ఏమన్నా స్కోపుంటే చేయగలిగితే చేస్తాము.

అదేవిధంగా ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకు నేను మొదట్లోనే చెప్పాను. బడ్జెట్లో ఎనిమిది వేల కోట్లు కేటాయించామా, ఆరు వేల కోట్లు కేటాయించామా, ఐదు వేల కోట్లు కేటాయించామా అన్నది కాదు. డిపార్టుమెంటు వారికి కూడా నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మీ ఎక్స్‌పెండిచర్‌ని బట్టే మేం డబ్బులిస్తాము. ఒకవేళ ఎనిమిది వేల కోట్లు రేపు ఖర్చు పెట్టారనుకోండి, ఇంకో ఎనిమిది వేల కోట్లు మేమిస్తామని చెప్పాము. వాళ్లకి ఖర్చు పెట్టేటటువంటి కెపాసిటీ ఉందా, లేదా అనేది పెర్‌ఫెక్ట్‌గా ఖర్చుపెడుతున్నారా, లేకపోతే అవకతవకలు ఏమన్నా జరుగుతున్నాయా అనేది చూసుకునేలా దృష్టి కూడా సారించడం జరిగింది. వాళ్లతో మాట్లాడిన తరువాతే ఎనిమిది వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టాము.

ఇది కాకుండా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.16,000 కోట్లు మనకు కేంద్రం నుండి రావాలి. అది కూడా ఇరిగేషన్ క్రిందకే వస్తుంది. వెయ్యి కోట్లు ఇవ్వొచ్చు, ఐదు వేల కోట్లు ఇవ్వొచ్చు. అది కూడా దీంట్లో యాడ్ అవుతుంది కాబట్టి, that is going to be total irrigation Budget for 10 months. దాని తరువాత గౌరవ సభ్యులు ఏదైతే చెప్పారో, ఎక్కడైనా అవకతవకలు లేనటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు మేము ఈ సంవత్సరం కూడా ప్రయారిటీ క్రింద తీసుకుంటున్నాము. Near to completion ఏవైతే ప్రాజెక్టులున్నాయో, ఈ ఎనిమిది వేల కోట్లలో వడ్డీలకు పోను రిలీజ్ చేస్తాము. అందుకనే టోకెన్ గ్రాంట్ అన్నాము. పెట్టగలిగినంత మేరకు మా దగ్గరున్న వంద రూపాయల్ని, వివిధ డిపార్టుమెంట్లకు ఎలొకేట్ చేశాము. ఇంకో వంద రూపాయలు రెవిన్యూ మొబిలైజేషన్‌కు ట్రై చేస్తున్నాము. రేపు ఒకవేళ అవి కూడా వస్తే వీళ్లకే ఇస్తాము. అంతేగానీ, నేను జేబులో పెట్టుకుని పారిపోను. ఏ డిపార్టుమెంటు బాగా ఖర్చుపెట్టగలిగితే, కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఖర్చు పెట్టగలిగితే వారికివ్వడం జరుగుతుంది.

ఉదాహరణకు రాజు గారికి, మిగతా సభ్యులకు మనవి చేస్తున్నాను. మనకు సిఎస్‌టి క్రింద రూ.7000 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రావాలి. This is our legitimate right. ఎందుచేతనంటే, ఆ రోజున వ్యాట్ ఇంట్రడ్యూస్ చేసినప్పుడు, సిఎస్‌టి క్రింద కాంపెన్సేషన్ ఇస్తామన్నారు. 2010 వరకు కాంపెన్సేషన్ ఇచ్చారు. తరువాత ఇవ్వలేదు. అందుచేత ఈ రూ.7000 కోట్లు కేంద్రం నుండి బకాయిలు రావాల్సి ఉంది. అందుచేత, వేరియస్ ఛానెల్స్ ద్వారా మనకు రావాల్సినవన్నీ రాబట్టుకుంటున్నాము. ఆ మొత్తం వచ్చిన తరువాత, ఇవన్నీ ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుంది. అవి ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం కాబట్టే, అక్కడక్కడా ఇవన్నీ అలొకేషన్స్ చేయడం జరిగింది. That is the reason why, Irrigation is our top most priority. ఆ ప్రయారిటీలో కూడా కంప్లీషన్‌కు దగ్గర్లో ఉన్న ప్రాజెక్టులేమున్నాయి, ఇమ్మీడియట్‌గా మనకు ఎగ్జిక్యూషన్‌లోకి వచ్చేవి, సాగులోకి వచ్చే ప్రాజెక్టులేవైతే ఉన్నాయో వాటికి ప్రయారిటీ ఇచ్చి ఖర్చుపెట్టమన్నాము.

తరువాత సభ్యులు మినరల్స్ గురించి చెప్పారు. కరెక్టే. మనకు కావాల్సినంత మినరల్ వెల్త్ ఉంది. శ్రీకాకుళం దగ్గర నుండి నెల్లూరు వరకు చూసినా, రాయలసీమలో చూసినా కావాల్సినంత రెవిన్యూ జనరేట్ అయ్యే మినరల్స్ ఉన్నాయి. చాలా కాస్ట్లీ మినరల్స్ ఉన్నాయి. వీటికి రాయల్టీ

వస్తుందే తప్ప, మరేం రావడం లేదు. కాబట్టి, రాయల్టీ పెంచమని చెప్పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు గతంలో మేం అధికారంలో ఉన్నప్పుడే రాశాం. అందుచేత, ఒకవేళ మనం ఈ మినరల్స్ అన్నీ ఎక్స్‌ప్లోర్ చేసుకోగలిగితే బాగుంటుంది. వైజాగ్ జిల్లాలో కావాల్సినన్ని మినరల్స్ ట్రైబల్ ఏరియాలో ఉన్నాయి. అదేవిధంగా మేం స్కీంని కాంటెంప్లేట్ చేస్తున్నాము. అదేవిధంగా రకరకాల మినరల్స్ కోస్టల్ బెల్ట్‌లోనూ ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎక్స్‌ప్లోర్ చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాము. అవి ఎక్స్‌ప్లోర్ అయినట్లయితే మనకు అబాండెంట్‌గా రిసోర్సెస్ అందుబాటులోకి వస్తాయి. అవి వచ్చినప్పుడు మనకు ఖర్చు పెట్టడానికి ఏవిధమైనటువంటి ఇబ్బంది లేదు.

అలాగే సభ్యులు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యాక్టు కూడా నేను చూశాను. అందుచేత, ఎలొకేషన్ ఇంపార్టెంటు కాదు. ఖర్చు ఇంపార్టెంటు. అందుచేత ప్రయారిటీ సెక్టార్‌లో ఖర్చు ఏదైతే ఉందో, వాళ్లు చేయగలిగిన ఖర్చుకి, వాళ్లు చేయగలిగిన పర్సంటేజీకి సరిపడా ఖర్చు ఇవ్వడానికి మేం వెనకాడం. తప్పకుండా ఇస్తాము. బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం కొంతవరకు చేసుంటారు. ఎందుచేతనంటే, ఉన్నదాన్నే అడ్జస్ట్ చేయాలి కాబట్టి. యాక్టు ప్రకారంగా చేయాలి కాబట్టి, రేపు అడిషనల్ రెవిన్యూ వచ్చినప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కే ప్రయారిటీ ఇస్తాము. దాన్ని కూడా మేం నోట్ చేసుకోవడం జరిగింది.

ఇక మార్కెట్ ఇంటర్వెన్షన్ విషయానికి వస్తే అందుకనే నా బడ్జెట్ స్పీచ్‌లో అన్నీ రావు. అక్కడక్కడా మెన్షన్ చేస్తామంతే. మీకు రేపు డిమాండ్స్ వస్తాయి. ఆ సంబంధిత డిపార్టుమెంటు డిమాండ్స్‌లో పెట్టారో, లేదో అప్పుడు తెలుస్తుంది. కానీ, మేం ముందుగా అనుకుంది మాత్రం రూ.500 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం కేటాయించాలనుకున్నాము. బహుశా సంబంధిత డిపార్టుమెంటు డిమాండ్స్‌లో ఇది ఉండి ఉండొచ్చు. లేకపోయినప్పటికీ కూడా, మొన్న ఈ రేట్లన్నీ పెరిగినప్పుడు, రైతు బజార్లకు గానీ, మరొకదానికి గానీ మళ్లీ ఇమ్మీడియట్‌గా డబ్బులు రిలీజ్ చేశాం. అందుచేత, ఇన్‌స్టాంట్‌గా రిలీజ్ చేసేవన్నీ సప్లిమెంటరీ గ్రాంట్స్‌లో వస్తాయి. ప్రజలకు ఏవిధంగా ఇబ్బంది జరిగే కార్యక్రమం జరిగినా కూడా, దానికి కావాల్సినటువంటి నిధులు అప్పటికప్పుడు ఖర్చుపెట్టడానికి ప్రభుత్వానికి రైటుంది. తప్పకుండా ప్రభుత్వం ఖర్చుపెడుతుంది. ఇప్పటికే కొంతవరకు మేం ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా సిమెంటు ధరల గురించి రాజు గారు చెప్పారు. ఇప్పటికే ఆ అంశానికి సంబంధించి క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారు. దానికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. ఆల్‌రెడీ సిమెంటు కంపెనీల వారిని ఒకసారి పిలిచి మాట్లాడాను. నేను ఒక్కటే చెప్పాను. మీ ఎక్స్‌ప్లనేషన్ నాకు అక్కర్లేదు. మీరెలా తగ్గిస్తారో, నాకు ప్రపోజల్ ఇవ్వమని చెప్పాను. నేను వాళ్లతో ఏం మాట్లాడలేదు. మీరెట్లా తగ్గిస్తారో ప్రపోజలివ్వమన్నాము. అంతే. ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వొద్దన్నాము. వాళ్లు ఒక ప్రపోజల్ పంపించారు. మన గవర్నమెంట్ స్కీమ్స్‌కైతే రూ.30 తగ్గించడానికి, ప్రైవేటు వాళ్లకి రూ.20 తగ్గించడానికి ప్రపోజల్ మాత్రం ఇచ్చారు. అది మా క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చుని ఫైనలైజ్ చేయాలి. తెలంగాణాకు కూడా ఇంచుమించు వాళ్లు అదే ప్రపోజల్ ఇచ్చారు. యావరేజీన 75 రూపాయలు సిమెంటు ధర పెరిగింది. ఆ 75 రూపాయల్లో మీరు తగ్గించే ప్రయత్నం చేయమంటే, వాళ్లు రూ.30, 20 ప్రపోజల్ ఇచ్చారు. దాన్ని క్యాబినెట్ సబ్‌కమిటీ రేపో, ఎల్లుండో కూర్చుని ఫైనలైజ్ చేస్తుంది. ఆల్‌రెడీ వాళ్లు ప్రపోజలిచ్చారు కాబట్టి, ఇంకా మనం తగ్గించాలంటే, క్యాబినెట్ సబ్ కమిటీ వాళ్లు చెబుతున్న రీజన్స్ కూడా పరిశీలించాల్సి ఉంటుంది. ఆ తరువాతే దాని మీద నిర్ణయం తీసుకుంటాము.

ఆ తరువాత కూరగాయల బంచ్ గురించి ఇచ్చారు. అన్నా క్యాంటీన్లు అని కొత్తగా పెడుతున్నాము. ఓల్డ్ స్కీమ్స్ అన్నీ కూడా రెవ్యూ చేస్తున్నాము. అవి కూడా నిలుపుదల చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. అవి కూడా కంటిన్యూ చేస్తూనే, న్యూ స్కీమ్స్ పరిధిలోకి ఎన్ని వస్తాయి, కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత మేరకు నిధులు వస్తాయనేది చూసుకుని చేస్తాము. ఈ అన్నా క్యాంటీన్లనేవి బాగా సక్సెస్‌ఫుల్‌గా ఉండాలనే ఉద్దేశంతో.. రూ.5 కే భోజనం, రూ.1 కే బ్రేక్‌ఫాస్ట్ అనే స్కీం తమిళనాడులో ప్రస్తుతం నడుస్తోంది. నేను కూడా అక్కడికెళ్లి చూశాను. చాలా ఎఫెక్టివ్‌గా నడుస్తోంది. చాలా క్వాలిటీతో, హైజీనిక్‌గా నడుస్తున్నాయి. అదే పద్ధతిలో ఇక్కడ కూడా అన్నా క్యాంటీన్లు పెట్టాలనుకున్నాము. ఇక్కడ కూడా పెడుతున్నాము. ఓల్డ్ స్కీమ్స్ అన్నీ కూడా రెవ్యూ చేస్తున్నాము.

అదేవిధంగా నిరుద్యోగ యువతకు సంబంధించి రాజు గారు చెప్పారు. వారికి సంబంధించినంత వరకు ఏదైతే ఉద్యోగాలివ్వలేమో, వారికి ఉద్యోగాలివ్వడానికి ఈనాడు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాదాపు గవర్నమెంట్‌లో కొన్ని ఉద్యోగాలొస్తాయి, ప్రైవేటు రంగంలో కొన్ని ఉద్యోగాలొస్తాయి. ఉద్యోగాలు రానివాళ్లు ఎవరన్నా ఉంటే వారికి నిరుద్యోగ భృతి క్రింద రూ.1000 ఇవ్వడానికి కూడా కేటాయింపులు చేసినట్లు నా బడ్జెట్లో ప్రసంగంలో మెన్షన్ చేయడం జరిగింది. సంబంధిత డిపార్టుమెంట్ల వారి దగ్గర ఆ అమౌంట్ ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ఆ స్కీముని కూడా సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తాము. Because, it is one of the schemes, which was signed by the Hon'ble Chief Minister, during his swearing in Ceremony at Guntur. ఆ తరువాత ఏసీడీపీ, ఎస్‌డిఎఫ్‌కు సంబంధించి సభ్యులందరూ క్షమించాలి. ప్రస్తుతానికి పాకెట్ ఖాళీగా ఉంది. రేపు పాకెట్ ఫుల్ అయిన వెంటనే మీకందరికీ తప్పకుండా ఇస్తాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: నేను అడిగింది అది కాదు సార్. గతేడాది థర్డ్, ఫోర్త్ క్వార్టర్‌లో ఇవ్వాల్సిన నిధులు ఇవ్వలేదు కాబట్టి, కనీసం అదన్నా ఇస్తే బాగుంటుందనేది నా విజ్ఞప్తి. భవిష్యత్తులో డబ్బులు బాగా ఉన్నప్పుడు ఇచ్చేది ఇవ్వండి. ఇప్పుడు మాత్రం ఏదైతే పని చేశారో, దానికి సంబంధించిన నిధులు మాత్రం ఇవ్వండి. 2013-2014 కు సంబంధించి థర్డ్, ఫోర్త్ క్వార్టర్‌లో మీరు నిధులు ఇవ్వలేదు. It is not a big amount. It is only a few Crores of rupees.

SRI.YANAMALA RAMAKRISHNUDU: Okay, I will ask the Department to examine the issue.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, it is very important issue. 1956 తరువాత సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు చాలా వచ్చాయి. వీటితోబాటు ప్రొడక్షన్ ఆర్గనైజేషన్స్ కూడా వచ్చాయి, for example, DRDO and its sister organizations i.e. DMRL, DRDL, RCI etc. ఇవి చేసే రీసెర్చ్‌లో ప్రొడక్షన్ ఇవ్వడం కోసం.. like MIDHANI where I came from.

సా. 5.50

వాటితోపాటు production oriented organizations have been established i.e. DRDO, DRDL, DMRL, RCI, MIDHANI, BDL, BHEL, and ORDNANCE Factory వచ్చాయి. I am very proud that I have worked in MIDHANI Sir. స్వాతంత్ర్యం వచ్చినతరువాత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు వీటిని తీసుకువచ్చారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విడిపోయింది. పైన చెప్పిన వాటి సిస్టర్ ఆర్గనైజేషన్స్ కొన్ని ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. For

example BDL, MIDHANI, విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌తో పాట ు ఈ సంస్థలు కూడా వస్తే మనం ఎక్కువమందికి ఎంప్లాయిమెంట్ కల్పించవచ్చు. On the other side, it is a prestige to the Government of India as well as to the State. వీటిని మన రాష్ట్రానికి తీసుకురావడానికి కేంద్రప్రభుత్వం నుండి ఏమైనా negotiations జరిపారా? అటువంటి ప్రపోజల్స్ ఉన్నాయా అని గౌరవ ఆర్థికశాఖా మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ బచల పుల్లయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఎయిడెడ్ వ్యవస్థలో ఉన్న వారికి 58 నుండి 60 సంవత్సరాల పదవీవిరమణ పెంపు చేస్తామని అనడం సంతోషించదగ్గ విషయం. అయితే, జూన్, జులైలో కొంతమంది రిటైర్ అయ్యారు. అగస్టులో కొంతమంది, సెప్టెంబరులో కొంతమంది రిటైర్ అవుతారు. వీలైనంత త్వరగా జి.వో. బయటకు వస్తే వాళ్లకు మేలు జరుగుతుందని మంత్రిగారిని కోరుతున్నాను.

కడప జిల్లాలో బ్రాహ్మణి స్టీల్స్‌ను 2007వ సంవత్సరంలో సుమారు ఇరవైవేల కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగింది. దానికి 2 టిఎమ్‌సిల నీళ్లు కూడా కేటాయించారు. అలాగే 18వేల ఎకరాలు కూడా కేటాయించారు. కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా అది అక్కడే నిలచిపోయింది. ఇప్పటికే మిగతా పెద్ద పెద్ద స్కీములు, పరిశ్రమలు ఇతర జిల్లాలకు తరలిపోతున్నాయి. కడపజిల్లాకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు కూడా ఈ విధంగా అయిపోతున్నాయి. కాబట్టి, ఈ దశలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చొరవతీసుకుంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షా పదివేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు. దానిపై ఏదోఒక యాక్షన్ వెంటనే తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు : అధ్యక్షా, రాష్ట్రవిభజన నేపథ్యంలో 74 రోజుల ఈ ప్రభుత్వం ఇంత మంచి బడ్జెట్ ఇస్తుందని మేము అనుకోలేదు. అన్ని విషయాలను స్పృశిస్తూ, కొత్త కార్యక్రమాలను అభివృద్ధి చేస్తూ, మంచి బడ్జెట్‌ను ఇచ్చిన ముఖ్యమంత్రిగారికి, ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తూ, రెండు అంశాలపై వారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ ఉద్యోగులందరికీ 58 నుండి 60 సంవత్సరాల పదవీవిరమణ వయోపరిమితి పెంచారు. అయితే, విశాఖపట్టణం, విజయవాడకు సంబంధించిన కార్పొరేషన్ పరిధిలోని ఉపాధ్యాయులకు అది అమలు కాలేదు. మునిసిపాలిటీ టీచర్లందరికీ ఇది వస్తున్నది కానీ, విశాఖపట్టణం, విజయవాడ మునిసిపాలిటీ ఉపాధ్యాయులకు మాత్రం రావడం లేదు. ఇది మాకు తీరని బాధగా ఉన్నది. దయచేసి, ఈ రెండు కార్పొరేషన్లకు కూడా అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. విద్యావ్యవస్థలో ఉన్న అందరి జీతాలు 010 హెడ్‌కింద వస్తున్నాయి. ఒక్క ఎయిడెడ్ సంస్థలలో పనిచేస్తున్నవారికి, ప్రభుత్వం ఎయిడ్ ఇస్తున్నవారికి మూడు నెలలకు ఒకసారి జీతాలు రావడం ఇబ్బందికరంగా ఉన్నది. కాబట్టి వారి జీతాలు కూడా 010 హెడ్ కింద ఇచ్చినా ఫరవాలేదు, లేదా, బడ్జెట్‌లోనే ఏదైనా ప్లాన్ చేసి గ్రీన్ ఛానెల్ ద్వారా గానీ, వారందరికీ ఫస్ట్ తారీఖున జీతాలు ఇచ్చేవిధంగా బడ్జెట్‌లో కేటాయింపు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా, విద్యుత్తుకు సంబంధించి 24/7 విద్యుత్తునివ్వడం వంటి ఆలోచనలు చేయడం, ఈ 74 రోజులలో కూడా విద్యుత్తు కోత లేకుండా మంచి విద్యుత్తునిచ్చి ఒక నమ్మకాన్ని కలిగించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పాఠశాలలకు కరెంటు బిల్లులు కట్టడం ఆర్థికంగా భారంగా ఉన్నది. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు

వాడుతున్నారు కాబట్టి పాఠశాలలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను. ఒకవేళ అది సాధ్యపడకపోతే హౌస్‌హోల్డ్స్‌కి ఏ రేటు ఫిక్స్ చేశారో ఆ రేటుకు శ్లాబును మార్చడం కోసం కృషిచేయాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో దాదాపు 7 లక్ష లవరకూ ఉద్యోగులు, పెన్షనర్లు, టీచర్లు పనిచేస్తున్నారు. వారి సర్వీసు విషయాలలో అనేక ఇబ్బందులను పలుమార్లు సభ దృష్టికి తీసుకువచ్చాము. వాటిని నివారించడం కోసం ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీని గానీ, ఒక కమిటీని గానీ ఏర్పాటు చేసినట్లయితే, కొన్ని అంశాలను అక్కడే సెటిల్ చేసుకోవడానికి ఆస్కారమేర్పడుతుంది. ఆ రకమైన ప్రొవిజన్‌ను కల్పించవలసిందిగా సభద్వారా కోరుకుంటూ ఇంత మంచి బడ్జెట్‌ను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

SRI R. PADMA RAJU: Chairman Sir, It is very small issue. Hon'ble Minster is also very kind to listen. I will like to tell with regard to NTR Srujala Sravanthi scheme. It is a very pertinent question. Actually, I have forgotten to mention Sir. Kindly, give me an opportunity to mention one small point. I will furnish it in a minute. Even in the Budget, it was mentioned and definitely it is a very good scheme. I will highly appreciate it Sir.

MR. CHAIRMAN: Mr. Rudra Raju, I have not given mike to you.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (మైక్ లేదు) అధ్యక్షా, ఒక్క నిముషమే ఇవ్వండి. ఎక్కువ మాట్లాడను. ఇంతకుముందు చెబుదామనుకున్నది మర్చిపోయాను. ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం చాలా మంచిదే. I really appreciate it Sir. గ్రామాలలో పరిశుభ్రమైన నీరు తాగకుండా అనేక రోగాలు తెచ్చుకునే ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. అయితే, ఇందుకు సంబంధించి ఆ బాధ్యతను కార్పొరేట్‌వారికి అప్పగించారు. ఈ నేపథ్యంలో అది ఎంతవరకూ ముందుకు వెళ్లగలదు? ఈ బడ్జెట్‌లో 5వేల గ్రామాలకు శుద్ధమైన నీటిని రెండు రూపాయలకు 20లీటర్ల నీటిని అందించడమనేది అభినందనీయం. అది విజయవంతమవుతుందా అనే సందేహం నాకుంది. దీనిని సక్సెస్ చేయడానికి ప్రభుత్వం నుండి విద్యుత్తుకు సంబంధించి గానీ, ఇతర రాయితీలేమైనా ఇస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : 1956 తరువాత భారత ప్రభుత్వానికి సంబంధించిన మేజర్ కంపెనీలు, మేజర్ ప్రాజెక్టులు వచ్చాయి, వాటికి సంబంధించిన సమస్యలు కూడా చాలా ఉన్నాయని గౌరవసభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు గారు చెప్పారు. అవి కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్నాయి కాబట్టి నేను గౌరవసభ్యులతో కూడా సంప్రదించి వారి ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకుని concerned ministriesతో టేకప్ చేయడం జరుగుతుంది. వీలైనంతవరకు ఆ సమస్యలను పరిష్కరించడానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుంది. In the meanwhile, I will call the concerned person to know the problems in that project. బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి ఆ విషయం డిస్ప్యూట్‌లో ఉన్నది. దానిమీద కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. వీలైనంతవరకూ కడపలో స్టీల్‌ప్లాంట్‌ను పెట్టాలనే ఆలోచన ఉన్నది. బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి అలిగేషన్స్ ఉన్నాయి, వాటిని సార్టవుట్ చేస్తాము. నేను బై ఎలక్షన్స్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ల్యాండ్‌ను కూడా చూశాను. చాలా ఎక్కువ ల్యాండ్ ఉన్నది. వివరాలు నాకు పెద్దగా తెలియదు కానీ, I will comeback to the Members. శ్రీ గాదె శ్రీనివాసులునాయుడుగారు చెప్పినట్లు age limitationకు సంబంధించి జి.వో. గురించి అడిగారు. మేము వీలైనంతవరకూ ఎగ్జామిన్ చేస్తున్నాము. మా ప్రభుత్వంపై పడే బర్డెన్‌ను కూడా చూసుకోవాలి కదా! ప్రస్తుతం కష్టమైన

పరిస్థితులే. అయినప్పటికీ we are examining it in detail Sir. విజయవాడ, విశాఖపట్టణం మున్సిపల్ టీచర్ల జీతాల గురించి అడిగారు. Municipalities provincialization అయినప్పుడు నాకున్న సమాచారం ప్రకారం ఈ రెండుచోట్ల తీర్మానాలు చేయలేదు. విజయవాడ కార్పొరేషన్ చేయలేదు. విశాఖపట్టణం సంగతి ఇక్కడ మా మినిస్టరు గారు ఉన్నారు. వారికి తెలుసు. ఆ రోజే అన్ని మునిసిపాలిటీలతోపాటు తీర్మానం చేసి పంపించి ఉంటే ఇవి కూడా కంప్లీట్ అయి ప్రభుత్వం డబ్బులు పే చేసేది. ఇప్పుడు తీర్మానం పంపలేదు కాబట్టి, ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా కూర్చున్నారు. ఈ మధ్య నేను మంత్రిగారితో మాట్లాడితే నాకు తెలిసిన సమాచారం ఇది. ఆ కార్పొరేషన్లకు ఉన్న జనరల్ ఫండ్స్ 130, 140 శాతం వాడేసుకుని జీతాలు ఇవ్వడం మానేశారు. జీతాలు ఇవ్వడం మానేసినందుకు యాజిటేషన్ చేసి, ప్రభుత్వాన్ని ఇమ్మని అంటున్నారు. ప్రభుత్వం ఇవ్వడానికి అది provincialization అవలేదు. Problem is there. Definitely, I will deal with the Minister concerned. అదే విధంగా విశాఖపట్టణం కూడా similar position అనుకుంటాను. మినిస్టరు గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి, definitely we will try to sort out the problem. ఎయిడెడ్ సంస్థలకు 010 హెడ్ ద్వారా జీతాలగురించి సభ్యులు ప్రస్తావించారు. వాటిని కూడా పరిశీలిస్తాము. అక్టోబరు, 2వ తేదీనుండి గృహఅవసరాలకు, పరిశ్రమలకు 24గంటలు విద్యుత్తును ఇవ్వాలని నిర్ణయించుకోవడమైంది. ఇది కాకుండా అదనంగా కేంద్రప్రభుత్వం నుండి విద్యుత్తును తెచ్చుకోవాలి. సెంట్రల్ పవర్ గ్రిడ్ నుండి, సదరన్ పవర్ గ్రిడ్‌నుండి మనకు ఇవ్వాలని అడిగాము. కాబట్టి, మనకు అదనంగా విద్యుత్తు వస్తుంది. ఎనర్జీ డిపార్ట్‌మెంట్ వారు కూడా సోలార్ పవర్ గురించి పార్క్స్ తయారు చేస్తున్నారు.

సా. 6.00

వచ్చే సంవత్సరంలోగా మనం మిగులు విద్యుత్‌ను కలిగివుండే వీలుంటుంది. ఈ సంవత్సరం కూడా రాష్ట్రవిభజన జరిగిన తర్వాత మనం మిగులు విద్యుత్‌ను కలిగి ఉన్నాము. మళ్లీ దానికి ఏదో లిటిగేషన్ పెట్టి చట్టాన్ని అటూ ఇటూ wrong interpretation చేసి మన విద్యుత్‌ను కూడా తెలంగాణ ప్రభుత్వం తీసుకోవడంతో ఈ సంవత్సరం మాత్రం తాత్కాలికంగా డెఫిసిట్‌లో పడ్డాము. కానీ, ఈ విషయంలో కేంద్రభుత్వంతో కూడా మాట్లాడడం జరిగింది. విద్యుత్ సరఫరా 24X7 ఇచ్చే మూడు రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడా ఒకటి. వచ్చే సంవత్సరం నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మన రాష్ట్రం ఉంటుంది. దానివల్ల పరిశ్రమలకు చాలా ప్రయోజనకారిగా ఉంటుంది. గృహావసరాలకు కూడా విద్యుత్ సరఫరాలో సమస్య ఉండదనేది తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం విషయంలో సభ్యులు శ్రీ పద్మరాజు గారికి ఎటువంటి సందేహం అవసరంలేదు. సి.ఎస్.ఆర్. అనేటటువంటిది, It is an obligation on the part of companies, వారు ఖర్చుపెట్టి చేయాలి. వారు బాగా నిర్వహణ చేయకపోతే, వారిని తొలగించి నిర్వహణను మరొకరికి అప్పగిస్తాము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర విభజన బిల్లులో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పనులను కేంద్రప్రభుత్వం చేపట్టవలసి ఉంది. ఆ పనులకు సంబంధించిన చెల్లింపులను కూడా కేంద్రప్రభుత్వం చేయవలసి ఉంది. ఇప్పటికే మన రాష్ట్రప్రభుత్వం సుమారు రూ. 5 వేలకోట్లు ఆ ప్రాజెక్టుకోసం ఖర్చుచేసినట్లు మనందరి దృష్టికి వచ్చింది. ఆ డబ్బును రీఇంబర్స్‌మెంట్ చేయడానికి కేంద్రప్రభుత్వం ద్వారా ఏదైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా అనేది తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రూ. 5 వేలకోట్లు ఆ ప్రాజెక్టు పనులకోసం ఖర్చు చేసినట్లుగా రికార్డుల్లో కూడా ఉంది. అంతకుముందు ఇరిగేషన్ శాఖా మంత్రిగా నేను ఉన్న సమయంలో కేంద్ర నీటి వనరుల శాఖా మంత్రిగారిని కలిసినప్పుడు ఇప్పటికే ఆ ప్రాజెక్టుకోసం రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసిన మొత్తాన్ని రీఇంబర్స్‌మెంట్ చేయాలని వారిని కోరితే, చాలా స్పెసిఫిక్‌గా వారు రీఇంబర్స్‌మెంట్ చేయడానికి వీలులేదు, కానీ, further expenditure ని A.I.B.P. ద్వారా మేమే భరిస్తామని వారు చెప్పారు. అందుచేత, ఇప్పటికే ఖర్చుచేసిన మొత్తాన్ని రీఇంబర్స్‌మెంటు చేయడానికి వారు తిరస్కరించారు. వారు చేయలేమని చెప్పినా, still we are pursuing the matter with the government of India.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet tomorrow at 10.00 am.

(Then the House adjourned at 6.03 p.m. to meet again on 28.08.2014 at 10.00 a.m.)